f t ◎ /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | గురువారం • 23-2-2023 • సంపుటి:7 • సంచిక:24 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

పుష్య మాసం, శనివారం, తిథి: అష్టమి, సా.7.23 నుంచి రేపు సా.7.45 వరకు, నక్షత్రం: చిత్తా, సా. 6.14 నుంచి రేపు సా. 7.11 వరకు, వర్జ్యం: ఉ. 2.33-4.13 వరకు, దుర్ముహూర్తం: మ.12.02-12.47 వరకు, రాహుకాలం: ఉ.9.39-మ.11.02 వరకు

## భారత్‌లో ఐటీ సర్వే.. బీబీసీకి అండగా బ్రిటన్

2



## వికిపీడియా ఎఫెక్ట్

'అదానీ' మార్కెట్ క్యాప్‌లో రూ.51 వేల కోట్లు ఆవిరి

2



# గుజరాత్ నుంచి తెలంగాణకు పెట్టుబడులు

- రాష్ట్రంలో అతిపెద్ద పారిశ్రామిక సమూహంగా చందనవెల్లి
- రూ. 5000 కోట్ల పెట్టుబడి
- కాళేశ్వరం తరహాలోనే పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** ఐదేళ్ల క్రితం రంగారెడ్డి జిల్లా చందనవెల్లిలో ఒక్క పరిశ్రమ కూడా లేదని.. ఇప్పుడు చాలా పెద్దపెద్ద కంపెనీలు వచ్చాయని మంత్రి కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. అతిపెద్ద పారిశ్రామిక సమూహంగా చందనవెల్లి మారుతోందని స్పష్టం చేశారు. వెల్‌స్పన్ టెక్స్‌టైల్స్ యూనిట్‌ను బుధవారం నాడు కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. ఐదేళ్ల కిందట చందనవెల్లి, సీతారాంపూర్‌లో ఎక్కడ వెతికినా ఒక్క పరిశ్రమ లేని పరిస్థితి ఉండేదని, అలాంటి చందనవెల్లిలో వెల్‌స్పన్ యాంకర్‌గా వచ్చిన తర్వాత మైక్రోసాఫ్ట్, అమెజాన్, కిటెక్స్ తదితర చాలా కంపెనీలు వచ్చాయన్నారు. తెలంగాణలోనే అతిపెద్ద పారిశ్రామిక సమూహం ఇక్కడే ఏర్పాటుకాబోతుందని తెలిపారు.బాలకృష్ణ గొయెంక 1985లో ఒక సంస్థను స్థాపించి.. ఈ రోజు గుజరాత్లో 25వేల మందికి ఉపాధికి కల్పిస్తున్నారని ప్రశంసించారు. గుజరాత్‌తో పాటు అమెరికాలోను పెట్టుబడులు పెట్టారన్నారు. ఆయన తొలిసారిగా గుజరాత్ నుంచి బయటకు వచ్చి తెలంగాణలో వెల్‌స్పన్ సిటీని ఏర్పాటు చేశారంటూ ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ ప్రారంభించిన పరిశ్రమ యూనిట్‌ను గుజరాత్‌లోని కచ్‌లో ఏర్పాటు చేసేందుకు కంపెనీ ప్రణాళిక రూపొందించుకుందని, ఆయనను కలిసి తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరినట్లు తెలిపారు. ఈ ..మిగతా 2లో

# పోలీస్ స్టేషన్లలో సీసీటీవీలు తప్పనిసరి

ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశాలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** పోలీసు స్టేషన్లు, దర్యాప్తు సంస్థల కార్యాలయాల్లో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను నెల రోజుల్లోగా పాటించాలని సూచించింది. న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మార్చి 29 వరకు తమ సమ్మతి అఫిడవిట్లను దాఖలు చేయాలని ప్రభుత్వాలను కోరింది. అయితే పాటించని పక్షంలో సంబంధిత అధికారులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. ఆదేశాలు పాటించకపోతే కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ముఖ్య కార్యదర్శులు, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల హోం కార్యదర్శులపై ..మిగతా 2లో

## బీజేపీ గెలుపు కోసమే టీఎంసీ ప్రయత్నం

దీదీ పార్టీపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు



**షిల్లాంగ్, ఫిబ్రవరి 22:** భారత్ జోడో యాత్ర ముగించిన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ.. దేశంలో వరుసగా జరగబోయే అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారించారు. తాజాగా ఈశాన్య రాష్ట్రం మేఘాలయాలో కాంగ్రెస్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో తృణమూల్ కాంగ్రెస్‌పైనా ఆయన సంచలన ఆరోపణలు చేశారు.షిల్లాంగ్‌లో ఇవాళ (బుధవారం) ప్రచార సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ.. బీజేపీతో పాటు తృణమూల్ కాంగ్రెస్‌పైనా సంచలన ఆరోపణలు చేశారు. టీఎంసీ చరిత్ర ఏంటో మీ అందరికీ తెలుసు. పశ్చిమ బెంగాల్లో హింస, కుంభకోణాలకు కారణమైంది. అలాగే వాళ్ల ..మిగతా 2లో

## 2024లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

వంద మంది మోదీ, షాలు వచ్చినా ఆపలేరు

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** 2024 ఎన్నికల్లో బీజేపీని గద్దె దించుతామని, కాంగ్రెస్ ప్రతిపక్ష కూటమికి నేతృత్వం వహిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. భావసారూప్యం ఉన్న పార్టీలతో చర్చ జరుగుతోందని ఆయన వెల్లడించారు. ప్రధాని మోదీ అనేక సార్లు దేశాన్ని ఎదుర్కొనే ఏకైక వ్యక్తిని నేను, ఇతర వ్యక్తులు ..మిగతా 2లో

# సారీ చెప్పి చేతులు దులుపుకుంటారా..?

కుక్కల దాడిలో బాలుడి మృతి ఘటన బాధాకరం

ప్రజలపై కనీస సానుభూతి చూపని రాక్షస ప్రభుత్వం ఇది: పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** హైదరాబాద్ నగరంలో వీధికుక్కల దాడిలో ప్రదీప్ అనే బాలుడు మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. విశ్వనగరంలో బాలుడిపై కుక్కలతో దాడి చేసే స్థాయికి పాలన వచ్చిందని మండిపడ్డారు. ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో హత్ సే హత్ జోడో యాత్రను కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి బుధవారం మాట్లాడుతూ.. నగర మేయర్, మంత్రిపై తీవ్రంగా మండిపడ్డారు. కుక్కల దాడిలో బాలుడు చనిపోతే ఆ కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ఇవ్వకుండా సారీ చెప్పి చేతులు దులుపుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలపై కనీస సానుభూతి చూపని రాక్షస ప్రభుత్వం ఇదని విమర్శించారు. హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కుక్కలకు ఆకలేయడంతో చిన్నారిపై దాడి చేశాయి అనడం.. కుక్కలు కరిచి మనుషులు చనిపోతే కుక్కలకు కుటుంబ నియంత్రణ చేస్తామంటూ మంత్రి కేటీఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజాప్రతినిధులు ఒకటి జరిగితే మరోలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రికి పేదల ప్రాణాలు అంటే లెక్క లేకుండా పోతుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలన కుక్కల పాలన అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆరు సంవత్సరాల పాపను కుక్కలు పీక్కు తిన్న ఘటనపై క్షమాపణ చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు. వరంగల్ జిల్లాను బీఆర్ఎస్ గూండాలు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. పార్టీ ఫిరాయించిన డజను మంది ఎమ్మెల్యేలను కదిలించేది లేదన్నారు. కాంట్రాక్టుల కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి దివాళాకోరు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు ..మిగతా 2లో

# బీఆర్ఎస్ నేతల అరాచకాలు పెరిగిపోతున్నాయి

దందాలకు కేరాఫ్‌గా తెలంగాణ

పోలీసుల నిర్లక్ష్యం వల్లే బీజేపీ నేతపై దాడి

నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** హత్యలు, అత్యాచారాలు, భూకబ్జాలు, డ్రగ్స్ దందాలకు తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. తాండూరులో పోలీసుల సమక్షంలోనే బీజేపీ నేత మురళీగౌడ్ నివాసంపై దాడులు జరిపి పసిపిల్లలని చూడకుండా కుటుంబ సభ్యులను చంపే యత్నం చేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ''పోలీసులు చేతగాని వాళ్లా? మాపై కూడా దాడులు జరిగాయని పోలీసులు చెప్పడం సిగ్గు చేటు. మీలాంటి వాళ్లకు డ్యూటీ ఎందుకు? తప్పుకుని ఇంట్లో కూర్చోండి'' అన్నారు. తక్షణమే డీజీపీ స్పందించి బాధ్యులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, వీరేందర్ గౌడ్ సహా పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఈరోజు సాయంత్రం తాండూరు విచ్చేసిన బండి సంజయ్ మురళీ గౌడ్ నివాసానికి వెళ్లారు. మురళీ గౌడ్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ ..మిగతా 2లో

## హోరాహోరీగా ఢిల్లీ మేయర్ ఎన్నిక

కొత్త మేయర్‌గా షెల్లీ ఒబెరాయ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశ రాజధాని ఢిల్లీలో హోరాహోరీగా జరిగిన మేయర్ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థి రేఖా గుప్తాపై 34 ఓట్ల తేడాతో ఆప్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ గెలుపొందారు. మొత్తం 266 ఓట్లు పోల్ కాగా.. షెల్లీ ఒబెరాయ్‌కు 150 ఓట్లు; రేఖా గుప్తాకు 116 ఓట్లు వచ్చాయి. దీంతో ఢిల్లీ మున్సిపల్ ..మిగతా 2లో

# హాస్టల్లో పురుగుల అన్నం పెడుతున్నారు

ప్రజల ప్రాణాలకు రక్షణ లేదు: బీజేపీ ఎంపీ అర్వింద్



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** రైతులు పండించిన పంటలకు ధరలు తగ్గినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్పీ పథకం అమలు చేయాలని, రైతులకు మద్దతుగా నిలవాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ అన్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని దేశాలు దిగుమతులు నిలిపివేయడం వల్లే పసుపు ధర పడిపోయిందని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే పసుపు పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు అర్వింద్. అన్ని పథకాలు యధావిధిగా కొనసాగిస్తూ కొత్త పథకాలు అమలు చేస్తామని, కాళేశ్వరం లిఫ్ట్ డిపిఆర్‌తో పాటు సరైన లెక్కలు ఇస్తే జాతీయ హోదా కల్పిస్తామన్నారు అర్వింద్. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కాలనీల్లో కుక్కలు, ఆసుపత్రుల్లో ఎలుకలు స్వైర విహారం చేస్తున్నాయని, హాస్టల్‌లో పురుగుల అన్నం పెడుతున్నారని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని అర్వింద్ మండిపడ్డారు.శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరాయని, ప్రమాదపు అంచులో ఉన్నాయని అర్వింద్ ధ్వజమెత్తారు. మైనారిటీ ప్రాంతాల్లో కూడా పర్యటిస్తానని, ప్రజా ..మిగతా 2లో

## హానికర ఇంజక్షన్ తీసుకుని పీజీ వైద్యురాలు ఆత్మహత్యాయత్నం

- 5 గంటలు గడిస్తే కానీ చెప్పలేమన్నారు
- పీజీ వైద్య విద్యార్థిని తండ్రి
- కాలేజీ యాజమాన్యం తీరుపై ఆగ్రహం
- ర్యాగింగ్, వేధింపులే కారణమా?

2



## ఏపీలో అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పోటీ చేస్తుంది

బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్



**అమరావతి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తుందని ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ స్పష్టం చేశారు. విజయవాడలో రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడిన ఆయన.. తెలంగాణ డెవలప్‌మెంట్ మోడల్ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని, తెలంగాణ డెవలప్మెంట్ మోడల్‌నే ఏపీలో అమలు ..మిగతా 2లో

### మంచిమాట

జీవితం అనే యుద్ధంలో గెలవడానికి ధైర్యాన్ని మించిన ఆయుధం లేదు.

శుభోదయం

# హిజ్రాలకు సారీ చెప్పిన షర్మిల

ఉద్దేశపూర్వకంగా మాట్లాడలేదని వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** వైఎస్ షర్మిల హిజ్రాలకు క్షమాపణలు చెప్పారు. ఉద్దేశపూర్వకంగా హిజ్రాల పట్ల తప్పుగా మాట్లాడలేదని స్పష్టం చేశారు. హిజ్రాల మనోభావాలు దెబ్బతింటే క్షమాపణలు కోరుతున్నా అంటూ బహిరంగంగా తెలిపారు. ఇక తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని.. రాష్ట్రపతి పాలన విధించాలని పేర్కొన్నారు.తన మాటలపై ట్రాన్స్‌జెండర్లు బాధపడితే.. ఈ రాజశేఖర్ రెడ్డి బిడ్డ క్షమాపణ కోరుతుందని పేర్కొన్నారు. వైఎస్ఆర్టీపీ అధికారంలోకి వచ్చాక హిజ్రాలను ఆదుకునే బాధ్యత తమది అని హామీనిచ్చారు. హిజ్రాల విషయంలో వారి మనోభావాలను కించపరిచినట్లు భావిస్తే... అందుకు క్షమాపణ చెప్తున్నట్లు తెలిపారు. వారికి బేషరతుగా క్షమాపణలు కోరారు. ఎమ్మెల్యే విషయంలో తానూ హిజ్రాల గురించి తప్పుగా మాట్లాడిందేమీ లేదని ఆమె అన్నారు.తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి. తెలంగాణలో రాష్ట్రపతి ..మిగతా 2లో

## 'వీధి కుక్కల దాడిలో చిన్నారి మృతి' కేసును సుమోటోగా స్వీకరించిన హైకోర్టు



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** మూడు రోజుల కిందట వీధి కుక్కల దాడిలో అంబర్‌పేటకు చెందిన నాలుగేళ్ల వయసున్న చిన్నారి మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ఈ ఉదంతం యావత్ ప్రజానీకాన్ని దిగ్భ్రాంతికి గురి చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా కూడా మారింది. మరోవైపు రాజకీయంగానూ ఈ ఘటనపై ప్రభుత్వ వ్యతిరేక విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో.. ఈ ఉదంతంపై తెలంగాణ హైకోర్టు ..మిగతా 2లో

## వైభవంగా కొనసాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

రెండో రోజు ధ్వజారోహణం

2



# గుజరాత్ నుంచి తెలంగాణకు పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి)

మేరకు ఆయన కచ్‌లో యూనిట్ స్థాపనను విరమించుకొని చందనవెల్లిలో ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికే రూ.2వేల కోట్లతో రెండు యూనిట్లు ప్రారంభమయ్యాయని, రాబోయే ఐదారేళ్లలో రూ.3వేల నుంచి రూ.5వేలకోట్ల పెట్టుబడులు తెలంగాణలో పెడుతామని బాలకృష్ణ గొయెంకా చెప్పారన్నారు కేటీఆర్, ఆయనకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతంలో మ్యానుప్యాక్చరింగ్ పరిశ్రమ రావొచ్చని కేటీఆర్.. రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల, వికారాబాద్, మహేశ్వరం జిల్లాలకు వెళ్లిన సందర్భంలో మాకు ఐటీ పరిశ్రమలు కావాలని అగుడుతున్నారన్నారు.మాకు ఐటీ పరిశ్రమ ఎందుకు రాదని? ఐటీ కొండాపూర్, గచ్చిబౌలిలోనే ఉండాలా? అని అంటున్నారని, 1000–1200 మంది ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఇచ్చేందుకు ఐటీ సెంటర్ ఏర్పాటు చేస్తామని బీకే గొయెంక ప్రకటించారని తెలిపారు. స్థానికంగా ఐటీ యాక్టివిటీ ప్రారంభమైతే చాలా మంది యువత హైదరాబాద్‌కు, బెంగళూరుకు వెళ్లాల్సిన పని లేకుండా స్థానికంగానే ఉద్యోగాలు చేసుకునే పరిస్థితి రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. ఎయిర్‌పోర్ట్ నుంచి చందనవెల్లి వరకు మెరుగైన రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. తెలంగాణలో అద్భుతంగా పత్తి ఉత్పత్తవుతుందని, ఎక్కడో విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన అవసరం లేదని గొయెంకా చెప్పారని, దాంతో స్థానిక రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారన్నారు. సౌత్ ఇండియా మిల్స్ అసోసియేషన్ సైతం తెలంగాణ ఉత్పత్తిని ప్రశంసించిందని కేటీఆర్ తెలిపారు. ఐకియాతో వెల్‌స్పన్‌కు ఒప్పందం ఉందని, ఇందులో స్థానిక మహిళలను భాగస్వాములను చేస్తే.. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్‌స్పన్ ప్రతినిధులు చెప్పడం సంతోషకరమన్నారు. స్థానిక స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసి మహిళలు, యువతకు శిక్షణ ఇవ్వాలని స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు.కాళేశ్వరం, మిషన్ భగీరథ తరహాలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని కేటీఆర్ తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టును ప్రభుత్వం నాలుగేళ్లలో పూర్తి చేసిందన్న కేటీఆర్.. దురదృష్టవశాత్తు కొన్ని కారణాలతో పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు పనులు ఆలస్యమయ్యాయని పేర్కొన్నారు. కరెంటు సమస్యలను ఎలా పరిష్కరించామో, పారిశ్రామిక సమూహాలు ఎలా ఏర్పాటు చేసి పిల్లలకు ఎలా ఉపాధి అవకాశాలు పెంచుకుంటున్నామో.. అలాగే పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సీఎం కేసీఆర్ నాయకత్వంలో పూర్తి చేసుకొని ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసుకుందామన్నారు. అంతకు ముందు వెల్‌స్పన్ గ్రూప్ చైర్మన్ బాలకృష్ణ గొయెంక మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు పెట్టి చందనవెల్లిని వెల్‌స్పన్ వ్యాలీగా మారుస్తామని చెప్పారు. చందనవెల్లి టూ సిలికాన్ వ్యాలీ అన్న కేటీఆర్.. సీఎం కేసీఆర్ అద్భుత దార్శనికతతో ముందుకెళ్తున్నారంటూ ప్రశంసించారు. కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హానికర ఇంజక్షన్ తీసుకుని..

# పీజీ వైద్యురాలు ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో హానికరమైన ఇంజెక్షన్ తీసుకుని ఆత్మహత్యకు యత్నించిన పీజీ వైద్యురాలు ప్రస్తుతం హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతోంది. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి నుంచి మెరుగైన చికిత్స కోసం ఆమెను హైదరాబాద్ నిమ్స్‌కు తీసుకొచ్చారు. ఐదు గంటలు గడిస్తే కానీ ఆమె పరిస్థితి చెప్పలేమని వైద్యులు చెబుతున్నారు. దీంతో వైద్య విద్యార్థిని కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్దకు చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తన బిడ్డ పరిస్థితి విషమంగా ఉందని ఆమె తండ్రి నరేంద్ర తెలిపారు. ఆసుపత్రి వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ కన్నీటి పర్యంతమయ్యారు. కాలేజీ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.''గతేడాది నవంబర్ నుంచి ఆమెను సీనియర్ విద్యార్థి వేధిస్తున్నాడు. ఇదే అంశంపై కేఎంసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. తన కుమార్తె తెల్ల వారుజామున ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే ఇప్పటి వరకు కాలేజీ యాజమాన్యం మాకు కనీసం ఫోన్ కూడా చేయలేదు. ర్యాగింగ్‌ను మా అమ్మాయి వ్యతిరేకించింది. తనకు మద్దతు పలకాలని తోటి విద్యార్థులను కోరింది. రెండు సంవత్సరాలు ఇక్కడే పనిచేయాలి కాబట్టి తమను కూడా వేధిస్తారని తోటి విద్యార్థులు వెనకడుగు వేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. మరో 5 గంటలు గడిస్తే కానీ స్పష్టత వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ర్యాంగింగ్‌కు పాల్పడిన విద్యార్థిపై, కాలేజీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి'' అని డిమాండ్ చేశారు. పీజీ వైద్యురాలి తండ్రి నరేంద్ర ఆర్పీఎఫ్ వరంగల్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్నారు. ఆయన కుటుంబం హైదరాబాద్‌లో నివాసముంటోంది. విద్యార్థిని 3 నెలల క్రితం కేఎంసీలో అనస్తీషియా విభాగంలో పీజీ మొదటి సంవత్సరంలో చేరారు. నిన్న రాత్రి చివరి సారిగా ఆమె తన సోదరుడితో మాట్లాడినట్టు కుటుంబసభ్యులు తెలిపారు.

# హాస్టల్లో పురుగుల అన్నం పెడుతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

సమస్యలు తెలుసుకుంటానని ఆయన అన్నారు. పసుపు బోర్డు, సుగంధ ద్రవ్యాల బోర్డుకు పెద్దగా తేడా లేదని, సుగంధ ద్రవ్యాల బోర్డు వేగంగా పనిచేస్తోందన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు వస్తే పొలం నుంచే నేరుగా సరకు విక్రయమని, మౌలిక సౌకర్యాల కోసం వడ్డీ లేని రుణాలను కేంద్రం ఇస్తోందన్నారు. ఐదేళ్లలో రైల్వే ప్రాజెక్టుల కోసం కేంద్రం రూ.4,418 కోట్లు ఇచ్చిందని, రైల్వేస్టేషన్లను అధునాతన సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నారన్నారు.

## హిజ్రాలకు సారీ చెప్పిన షర్మిల

(మొదటిపేజీ తరువాయి)

పాలన విధిం చాలి. బీఆర్ఎస్ నేతలు గుండాల వలే వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్షాలపై బీఆర్ఎస్ నేతలు దాడులకు దిగుతున్నారని తెలిపారు.సికింద్రాబాద్ అపోలో ఆసుప త్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్త పవన్ను పరామర్శించారు షర్మిల. వైద్యులతో మాట్లాడి పవన్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తీరుపై షర్మిల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రౌడీల రాజ్యం నడుస్తుందని.. పోలీసులు బీఆర్ఎస్ ఫ్రెండ్లీగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నిస్తే ప్రతిపక్షాలపై దాడులు చేస్తారా అంటూ ధ్వజమెత్తారు. ప్రతిపక్షాలు ప్రజల పక్షాన మాట్లాడితే ఈ తెలంగాణ ప్రభుత్వానికి నేరంగా కనిపిస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ గుండాల చేతిలో గాయపడ్డ పవన్ కోలుకోవడానికి సమయం పడుతుందని వైద్యులు చెప్పారని షర్మిల పేర్కొన్నారు. తన పాదయాత్ర సమయంలోనూ దాడులు చేశారని గుర్తు చేశారు. నర్సంపేట, మహబూబాబాద్లలో దాడి చేసి పాదయాత్రను ఆపారని షర్మిల చెప్పుకొచ్చారు. పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తల్లా మారారని శాంతిభద్రతల పర్యవేక్షణలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉమ్మడి సర్వే పనులను

# త్వరగా పూర్తిచేయండి



పోలవరం ప్రాజెక్టుపై ఏపీ, తెలంగాణకు కేంద్రం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోన్న పోలరవం ఇరిగేషన్ ప్రాజెక్టుపై కీలక ఆదేశాలు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుపై జనవరి 25న ఢిల్లీలో సమావేశం జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ సమావేశం ఇరు రాష్టాలు తీసుకున్న నిర్ణయంపై చర్య తీసుకోవాలని స్పష్టం చేసింది. పోలవరం బ్యాక్ వాటర్‌పై ఉమ్మడి సర్వే పనులను త్వరితగతిన పూర్తిచేయాలని తెలుగు రాష్ట్రాలను ఆదేశించింది. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమన్వయం చేసుకోవాలని సూచించింది కేంద్ర జలశక్తి శాఖ.

కాగా, పోలవరం ప్రాజెక్టును మార్చి 2024 కల్లా పూర్తి చేయాలన్నది లక్ష్యంగా పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు ప్రకటించిన విషయం విదితమే.. దీని కోసం జూన్ 2024 కల్లా డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్ పూర్తి చేయాలన ఆదేశాలు జారీ చేశారు. గతంలో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి కావడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న గడువులోగా పోలవడం పూర్తికవాడం కష్టమేనని కేంద్రం ప్రకటించిన విషయం విదితమే.. పోలవరం ప్రాజెక్ట్ను 2024 మార్చి నాటికి, ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్‌ను 2024 జూన్ నాటికి పూర్తి చేయడానికి షెడ్యూల్ చేయబడిందని.. కానీ, గోదావరిలో పెద్ద వరదల కారణంగా ప్రతిపాదిత షెడ్యూల్లో కొంత జాప్యం జరిగే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు.

# వికిపీడియా ఎఫెక్ట్..

**ముంబయి, ఫిబ్రవరి 22:** హిండెన్‌బర్గ్ నివేదికతో ప్రారంభమైన అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల పతనం ఇంకా కొనసాగుతూనే ఉంది. మధ్యలో అక్కడక్కడా కనిష్ఠాల వద్ద ఉపశమన ర్యాలీ వస్తున్నప్పటికీ.. ఎప్పటికప్పుడు వెలువడుతున్న కొత్త వార్తలు షేర్లను మరింత దిగజార్చుతున్నాయి. తాజాగా మంగళవారం వెలువడిన వికిపీడియా ఆరోపణలు ఈరోజు షేర్లను భారీగా కుంగదీశాయి. గత రెండు వారాల్లోనే ఈరోజు అతిపెద్ద నష్టాన్ని నమోదు చేశాయి.

**రూ.11 లక్షల కోట్లు ఆవిరి..**

వికిపీడియా ఆరోపణలకు ఈరోజు స్టాక్ మార్కెట్లలోని బలహీనత కూడా జతైంది. దీంతో 'అదానీ' కంపెనీ షేర్ల అమ్మకాలు మరింత ఊపందుకున్నాయి. ఈ ఒక్కరోజే గ్రూప్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.51,294 కోట్ల వరకు ఆవిరైనట్లు అంచనా. అదానీ ఎంటర్‌ప్రైజెస్ అత్యధికంగా 10.4 శాతం నష్టపోయింది. అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ పవర్, అదానీ విల్మర్, అదానీ గ్రీన్ 5 శాతం నష్టపోయి లోయర్ సర్క్యూట్‌ని తాకాయి. హిండెన్‌బర్గ్ నివేదిక విడుదలైన తర్వాత జనవరి 25 నుంచి షేర్ల పతనం ప్రారంభమైంది. ఇప్పటి వరకు అదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ దాదాపు రూ.11 లక్షల కోట్లకు పైగా కరిగిపోయింది. దాదాపు నెల వ్యవధిలో 60 శాతానికి పైగా విలువ ఆవిరైంది.

**సెబీ ఆరా..**

హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై మార్కెట్ నియంత్రణా సంస్థ సెబీ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించింది. తాజాగా అదానీ కంపెనీలు తీసుకున్న రుణాలు, జారీ చేసిన సెక్యూరిటీలపై రేటింగ్స్‌ను తెలియజేయాలని దేశీయ రేటింగ్ సంస్థలను సెబీ ఆదేశించింది. షేర్ల పతనం ప్రారంభమైన తర్వాత ఇన్వెస్టర్లు, నియంత్రణా సంస్థల్లో విశ్వాసం నింపడం కోసం అదానీ గ్రూప్ అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ఇప్పటికే కొన్ని రుణాలను ముందస్తుగా చెల్లించింది. ఈ నేపథ్యంలో రుణాలపై రేటింగ్‌ను తెలియజేయాలని సెబీ కోరింది. ఇది కూడా ఈరోజు షేర్ల కదలికలపై ప్రభావం చూపింది.

**కొత్త ప్రాజెక్టుల జోలికి వెళ్లబోం..**

మరోవైపు ముంద్రాలో ఏర్పాటు చేయాలనుకున్న భారీ ప్లాంట్ నిర్మాణ ప్రణాళికలను పునఃసమీక్షించనున్నట్లు అదానీ గ్రూప్ సీఎఫ్ఓ జుగేశిందర్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం గ్రూప్ కంపెనీలు ఎదుర్కొంటున్న ఒడుదొడుకుల నేపథ్యంలో కొత్త ప్రాజెక్టులనూ చేపట్టబోమని ప్రకటించారు. మరోవైపు అదానీ ఎంటర్ప్రైజెస్ ఎలాంటి కొత్త రోడ్డు ప్రాజెక్టులకు బిడ్లు దాఖలు చేయబోదని తెలిపారు. ఈ పరిణామం కూడా షేర్ల నష్టాల్లో భాగమైంది. ఇప్పటికే ప్రారంభించిన ప్రాజెక్టులు ఆటంకం లేకుండా కొనసాగుతున్నాయని జుగేశిందర్ తెలిపారు.

**ఎస్‌బీఐ ఎంఎఫ్‌కు రూ.1,000 కోట్లు**

అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ రూ.1,500 కోట్ల రుణాన్ని తిరిగి చెల్లించింది. రూ.1,000 కోట్లు ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్‌కు, రూ.500 కోట్లు ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్‌కు చెల్లించింది. దీంతో తమకు చెల్లించాల్సిన మొత్తాన్ని అదానీ గ్రూప్ చెల్లించేసిందని ఎస్‌బీఐ ఎంఎఫ్ ప్రకటించింది. ఇక తమకు అదానీ గ్రూప్ ఎలాంటి బకాయి లేదని తెలిపింది.

## భారత్‌లో ఐటీ సర్వే.. బీబీసీకి అండగా బ్రిటన్

లండన్: మీడియా సంస్థలకు స్వేచ్ఛ ముఖ్యమంటూ ప్రముఖ సంస్థ బీబీసీని యూకే ప్రభుత్వం గట్టిగా సమర్థించింది. భారత్‌లో ఆ సంస్థకు చెందిన ఢిల్లీ, ముంబయి కార్యాలయాల్లో జరిగిన ఐటీ సర్వే నేపథ్యంలో దానికి అండగా నిలిచింది.'మేం బీబీసీకి అండగా నిలబడతాం. దానికి నిధులు అందిస్తాం. బీబీసీ ప్రపంచ వ్యాప్తంగా అందిస్తున్న సేవలను ముఖ్యమైనవని మేం భావిస్తున్నాం. ఆ సంస్థకు ఆ మాత్రం సంపాదకీయ స్వేచ్ఛ ఉండాలని మేం కోరుకుంటున్నాం. ఆ మీడియా సంస్థ లేబర్, టోరీ పార్టీలను కూడా విమర్శిస్తుంది. ఇక్కడ స్వేచ్ఛే ముఖ్యం. భారత ప్రభుత్వంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మన స్నేహితులకు దాని ప్రాముఖ్యతను వివరించగలగాలి' అని టోరీ ఎంపీ డేవిడ్ రుట్లే అన్నారు. భారత్‌లో ఆ సంస్థపై జరిగిన సర్వేను ఉద్దేశించి అడిగిన ప్రశ్నకు ఈ విధంగా బదులిచ్చారు.2002లో గుజరాత్‌లో చోటుచేసుకున్న అల్లర్లకు సంబంధించి.. 'ఇండియా: ది మోదీ క్వశ్చన్' పేరుతో బీబీసీ డాక్యుమెంటరీని రూపొందించింది. ఇది తీవ్ర దుమారాన్ని రేపింది. అలాగే దీనిని నిరోధిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారం ఇప్పటికే సుప్రీంకోర్టుకు చేరుకుంది. ఇదే సమయంలో ముంబయి, ఢిల్లీ బీబీసీ కార్యాలయాల్లో ఆదాయపు పన్ను అధికారులు 59 గంటల పాటు సర్వే నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. దాంతో కొంతమంది బీబీసీ సిబ్బంది సర్వే జరుగుతున్నంత సేపు అక్కడే ఉండాల్సి రావడంపై ప్రతిపక్ష లేబర్ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. ఇంతకుముందు బీబీసీ డాక్యుమెంటరీపై భారత విదేశాంగ మంత్రి స్పందించారు. బీబీసీ డాక్యుమెంటరీ యాధృచ్ఛికంగా చేసింది కాదని.. రాజకీయ ప్రోద్బలంతోనే ఆ లఘుచిత్రం నిర్మించారన్నారు. రాజకీయాలు కొన్నిసార్లు విదేశాల నుంచి జరుగుతాయన్న ఆయన.. రాజకీయ క్షేత్రంలోకి వచ్చేందుకు ధైర్యంలేని కొందరు వ్యక్తులు మీడియా ముసుగులో ఇటువంటి రాజకీయాలు చేస్తారని ఆరోపించారు.

## బీజేపీ గెలుపు కోసమే టీఎంసీ ప్రయత్నం

(మొదటిపేజీ తరువాయి)

అనుసరిస్తున్న పద్ధతులను కూడా చూస్తున్నారు. గోవా అసెంబ్లీ ఎన్నికల కోసం భారీగా ధనం వెచ్చించింది ఆ పార్టీ. ఆ ఆలోచన బీజేపీకి కలిసొచ్చింది. ఇప్పుడు మేఘాలయాలోనూ అదే వైఖరి అవలంభిస్తోంది టీఎంసీ. మేఘాలయాలో బీజేపీని బలోపేతం చేయడానికి, అధికారంలోకి తేవడానికే టీఎంసీ తీవ్రంగా యత్నిస్తోంది అని ఆరోపించారాయన. అలాగే..బీజేపీది అణచివేత ధోరణి గల పార్టీగా అభివర్ణించిన రాహుల్ గాంధీ. ఆ పార్టీ తనకు ప్రతీది తెలుసని, ఎవరినీ గౌరవించదని చెప్పారు. అందుకే సమిష్టిగా బీజేపీ–ఆరెస్సెస్‌లపై పోరాడాలని ఆయన బహిరంగ సభకు హాజరైన ప్రజానీకానికి పిలుపు ఇచ్చారు. బీజేపీ నుంచి మేఘాలయ భాష, సంస్కృతి, చరిత్రకు హాని జరగకుండా కాంగ్రెస్ పార్టీ కాపాడుతుందని చెప్పారాయన. అలాగే మేఘాలయా ప్రభుత్వం పీకలలోతు అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారాయన. ఇదిలా ఉంటే ఫిబ్రవరి 27వ తేదీన మేఘాలయా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. కౌంటింగ్, ఫలితాలు మార్చి 2వ తేదీన వెల్లడికానున్నాయి.

## 2024లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

(మొదటిపేజీ తరువాయి)

నన్ను తాకలేరని అన్నారని, ప్రజాస్వామ్యవాది ఎవరూ ఇలా అనరని, మీరు ప్రజాస్వామ్యంలో ఉన్నారు, నియంత కాదని గుర్తుంచుకోవాలని సూచించారు. మీరు ప్రజలతో ఎన్నుకయ్యారు, వారే మీకు తగిన గుణపాఠం చెబుతారని నాగాలాండ్ లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన అన్నారు. 2024లో కేంద్రంలో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం వస్తుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలకు కాంగ్రెస్ నాయకత్వం వహిస్తుందని, ఇతర పార్టీలో మాట్లాడుతున్నామని, ఒక వేళ కాంగ్రెస్ అధికారంలోకి రాకపోతే ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఉండవని ఆయన అన్నారు. ప్రతీ పార్టీతో అభిప్రాయం పంచుకుంటున్నామని తెలిపారు. బీజేపీకి వచ్చే ఎన్నికల్లో మెజారిటీ రాదని, కాంగ్రెస్ తో పాటు మిత్రపక్షాలన్నీ కలిసి మెజారిటీ సాధిస్తాం అని అన్నారు. 100 మంది మోదీలు, అమిత్ షాలు వచ్చినా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన ఖర్గే స్పష్టం చేశారు.

## పోలీస్ స్టేషన్లలో సీసీటీవీలు తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకో వాల్సి వస్తుందని న్యాయమూ ర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సంజయ్ కరోల్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం పేర్కొం ది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తో సహా దర్యాప్తు సంస్థల కార్యాలయాలలో సీసీటీవి కెమెరాలు, రికార్డింగ్ పరికరాలను అమ ర్చాలని 2020లో న్యాయస్థానం నిర్దేశించింది. ఈ విషయంలో అమికస్ క్యూరీగా నియమితులైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే, 25 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఇంకా సమ్మతి నివేదికలను దాఖలు చేయలేదని న్యాయస్థానానికి తెలిపారు. తాజాగా దేశవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లలో సీసీటీవీలు ఏర్పాటు చేయాలని న్యాయస్థానం ఆదేశించడం గమనార్హం. వచ్చే నెలాఖరులోగా ఇక్కడి సీబీఐ ప్రధాన కార్యాలయంతో పాటు బ్రాంచ్ కార్యాలయాల్లోనూ సీసీటీవీలను ఏర్పాటు చేస్తామని, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, సీరియస్ ఫ్రాడ్స్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అన్ని కార్యాలయాలు ఇప్పటికే నిబంధనలను పాటించాయని కేంద్రం కోర్టుకు తెలిపింది. ఎన్ఐఏ కార్యాలయాల్లో స్థాపనల కోసం సీసీటీవీల సేకరణకు ఆమోదం లభించిందని, ఈ ఏడాది చివరి నాటికి కసరత్తు ముగుస్తుందని తెలిపింది. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్లో మిగిలిన కార్యాలయాల్లో సీసీటీవీల ఏర్పాటుకు మే వరకు సమయం కావాలని కోరింది. ఢిల్లీలోని పోలీస్ స్టేషన్ల విషయానికొస్తే, మరో 2,000 సీసీటీవీల అవసరం ఉందని, ప్రస్తుతం 1,941 సీసీటీవీలను అప్‌గ్రేడ్ చేయాల్సి ఉందని కేంద్రం తెలిపింది. డిసెంబర్ 2020లో జస్టిస్ ఆర్ఎఫ్ నారిమన్ నేతృత్వంలోని ధర్మాసనం, కస్టడీ టార్చర్కు సంబంధించిన కేసును విచారిస్తున్నప్పుడు, దర్యాప్తు సంస్థల కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు, రికార్డింగ్ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ప్రతి పోలీసు స్టేషన్లో, అన్ని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, ప్రధాన ద్వారం, లాకప్లు, కారిడార్లు, లాబీ, రిసెప్షన్తో పాటు లాక్–అప్ రూమ్ల వెలుపల కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది.

## ఆర్జిత సేవా టికెట్ల కోసం పోటెత్తిన భక్తులు

### టీటీడీ వెబ్‌సైట్ సర్వర్ డౌన్



**తిరుమల, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** ఆన్‌లైన్‌లో తిరుమల శ్రీవారి ఆర్జిత సేవాటికెట్ల జారీకి సంబంధించి బుధవారం సాంకేతిక సమస్యలు తలెత్తడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవల టికెట్లను ఈరోజు సాయంత్రం 4గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఈ టికెట్ల కోసం టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రవేశించిన భక్తులు.. టికెట్లు బుక్ చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా వెబ్‌సైట్ తరచూ హ్యాంగ్ అవడం, ఓపెన్ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదే సమయంలో మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన ఆర్జిత సేవా టికెట్ల ఆన్‌లైన్ లక్కీ డిప్ నమోదు ప్రక్రియను కూడా టీటీడీ ఈరోజే ప్రారంభించింది. దీంతో 3 నెలలకు సంబంధించి ఆర్జిత సేవా టికెట్లను బుక్ చేసుకునేందుకు భక్తులు భారీగా వెబ్‌సైట్లోకి ప్రవేశించడంతో సామర్థ్యం లేక సర్వర్ డౌన్ అయింది.

## హోరాహోరీగా ఢిల్లీ మేయర్ ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)

కార్పొరేషన్‌లో ఆప్ శ్రేణులు సంబరాల్లో మునిగితేలాయి. కట్టుది ట్టమైన భద్రత మధ్య నిర్వహించిన ఈ ఎన్ని కల్లో కొత్త మేయర్‌గా ఎన్నికైన షెల్లీ ఒబెరా య్‌కు ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, డిప్యూ టీ సీఎం మనీశ్ సిసోడియా అభినందనలు తెలిపారు. ''ప్రజలు గెలిచారు. ఢిల్లీ మున్సి పల్ ఎన్నికల్లో ఆప్‌ను గెలిపించిన కార్య కర్తలు, ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞ తలు. ఆప్ తొలి మేయర్ షెల్లీ ఒబెరాయ్‌కు హృదయపూర్వ అభినందనలు'' అని ట్వీట్ చేశారు.

**అసలేం జరిగింది..?**

గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో ఆప్ ఘన విజయం సాధించించిన విషయం తెలిసిందే. మొత్తం 250 వార్డుల్లో మెజార్టీ మార్క్(126)ను దాటి.. ఏకంగా 134 స్థానాలను కైవసం చేసుకుంది. మెజారిటీ ప్రకారం మేయర్ పదవి ఆప్‌కే దక్కే అవకాశాలు ఉంటాయి. కానీ, లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా నియమించిన 10 మంది నామినేటెడ్ కౌన్సిలర్లతో ప్రిసైడింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించడం వివాదానికి దారితీసింది. అయితే దీన్ని ఆప్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ క్రమంలోనే ఆప్, బీజేపీ మధ్య వాగ్వాదం జరిగి ఈ ఎన్నిక ప్రక్రియ మూడుసార్లు వాయిదా పడింది. దీంతో మేయర్ ఎన్నికను బీజేపీ అడ్డుకుంటోందని ఆరోపిస్తూ ఆప్ మేయర్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. మేయర్ ఎన్నికలో నామినేటెడ్ సభ్యులు ఓటు వేయరాదని తేల్చి చెప్పింది. అంతేగాక, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశానికి 24 గంటల్లో నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. దీంతో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం బుధవారం నిర్వహించేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతించడంతో తొలి సమావేశంలోనే మేయర్ ఎన్నిక నిర్వహించగా ఆప్ విజయం సాధించడంతో 15 ఏళ్ల తర్వాత తొలిసారి బీజేపీ నుంచి మేయర్ పీఠం చేజారినట్టయింది.

**ఎవరీ షెల్లీ ఒబెరాయ్?**

షెల్లీ ఒబెరాయ్ కాలేజీ ప్రొఫెసర్. ఢిల్లీ యూనివర్సిటీలో విజిటింగ్ ప్రొఫెసర్‌గానూ పనిచేస్తున్నారు. ఆమె వయస్సు 39 ఏళ్లు. ఇండియన్ కామర్స్ అసోసియేషన్‌లో శాశ్వత సభ్యురాలు కూడా. హిమాచల్‌ప్రదేశ్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ చేసిన ఆమె.. ఇగ్నో నుంచి స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్‌తో పీహెచ్‌డీ పూర్తి చేశారు. గతేడాది డిసెంబర్‌లో జరిగిన దిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో పటేల్ నగర్ (తూర్పు) వార్డు నుంచి బరిలో దిగి తొలిసారి కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఆమెను ఆప్ మేయర్ అభ్యర్థిగా బరిలో దించగా.. తాజాగా జరిగిన మేయర్ ఎన్నికల్లో షెల్లీ ఒబెరాయ్.. బీజేపీ అభ్యర్థి రేఖా గుప్తాపై విజయం సాధించారు.

## బీఆర్ఎస్ నేతల అరాచకాలు పెరిగిపోతున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

గూండాల దా డిని, పోలీసులు వ్యవహరించిన తీరును అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల ఆవేదనను చూసి చలించి పోయారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'రెండ్రో జుల క్రితం బీజేపీ నాయకులు, గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ మురళీగౌడ్ నివాసంపై టీఆర్ఎస్ గూండాలు విచక్ష ణా రహితంగా దాడి చేశారు. ఆ కుటుంబాన్ని చంపే య త్నం చేశారు. తెలంగాణ సమాజమంతా చూసింది. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం. బుద్ధి, జ్ఞానం ఉన్నోళ్లకు తెలుసు. స్వార్థ బుద్ధి ఉన్నవాళ్లకు ఇది తెలియదు. నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడినయ్యాక మా పార్టీ కార్యకర్తలకు, ఇతర పార్టీ నాయకులకు కూడా చెప్పిన. ఇండ్ల మీద దాడి చేయడం తప్పు. మావాళ్లు ఎవరైనా దాడి చేస్తే యాక్షన్ తీసుకుంటానని చెప్పిన.రాజకీయాలతో కుటుంబ సభ్యులకు సంబంధం లేదు. మీకు చేతనైతే నేతలతో కొట్లాడండి. కానీ బలుపెక్కి డ్రగ్స్ తీసుకుని, మందుతాగి వచ్చి దాడి చేశారు. వాళ్లను టెస్ట్ చేయాలి. మీరు బయట నుండి రాళ్లేస్తే ఇంట్లో చిన్న పిల్లలు, వృద్ధులుంటారు. తగల రాని చోట తగిలితే చనిపోతారని అనేక సందర్భాల్లో చెబుతున్న. అయినా అధికార పార్టీ నేతలకు బలుపెక్కింది. ఇంకా ఎన్నిరోజులు అధికారంలో ఉంటారు?మురళీ మీపై ఆరోపణలు చేశారు. మీరు శుద్ధపూసలైతే వివరణ ఇవ్వండి. ప్రజలు గమనిస్తారు. ప్రజాభిమానం ఎవరికి ఉంది? ఎవరు డ్రగ్స్ తీసుకుంటారు? అనేది ప్రజలు ఆలోచిస్తారు. అది చేతగాకుండా తాగిపించి, డ్రగ్స్ ఇచ్చి ఇట్లా (పిల్లలను చూపిస్తూ) పసి పిల్లలపై దాడులు చేస్తారా? వీళ్లకు ఏం సంబంధం? మురళీ నాన్న రిటైర్డ్ టీచర్.. ఆయనకు ఏం సంబంధం? దాడి చేసిన కుటుంబ సభ్యులకు ఈ వీడియో చూపించండి చిన్న పిల్లలపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశామని చెప్పండి చెప్పు తీసుకుని కొడతారు. ఇంట్ల తిండికూడా పెట్టరు. రాజకీయాలతో పిల్లలకు ఏం సంబంధం? ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోండి. కుటుంబ సభ్యులకు ఏమైనా అయితే పిల్లలను ఎవరు ఆదుకుంటారు? ఒక్కసారి ఆలోచించండి. ఇప్పటికైనా మీలో కొంచెమైనా మార్పు వస్తుందని అనుకుంటున్నా. మీలో నిజాయితీ ఉంటే, మానవత్వం ఉంటే.దాడి చేయమని ఉసిగొల్పినవాడిని గల్లా పట్టి అడగండి'' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

## వైభవంగా కొనసాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు



**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల రెండోరోజు బుధవరాం ధ్వజారోహణం శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారముగా యజ్ఞాచార్యులు ఆధ్వర్యంలో ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చక బృందం, పారాయాణికుల మధ్య కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది.వేద స్వరూపుడైన గరుత్మంతుని చిత్రపటాన్ని ధ్వజస్తంభానికి అలంకరించి సకల దేవకోటిని, ప్రాణకోటిని వేంచేయమని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఎన్.గీత, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, భక్తులు పాల్గొన్నారు. సాయంతం ఆలయంలో నిత్యారాధనలు, భేరిపూజ, దేవతాహ్వానం, హవనము లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

**ఉచిత వైద్య శిబిరం**

బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యులు వంశీకృష్ణ, హరీశ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ప్రారంభించారు. కొండపైన ఉన్న బస్టాండ్, కొండకింద ఉన్న కల్యాణ కట్ట వద్ద శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## 'వీధి కుక్కల దాడిలో చిన్నారి మృతి' కేసును సుమోటోగా స్వీకరించిన హైకోర్టు

(మొదటిపేజీ తరువాయి)

స్పందించింది. వీధి కుక్కల దాడిలో బాలుడు మృతి కేసును బుధవారం సుమోటోగా స్వీకరించింది. పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా విచారణకు స్వీకరిస్తున్నట్లు తెలిపింది. గురువారం ఈ ఉదంతంపై విచారణ చేపట్టనున్నట్లు పేర్కొంది. మరోవైపు ఘటనపై పోలీస్ విచారణ సైతం జరుగుతున్న సంగతి తెలిసిందే.

## రేపు జిల్లాలో ఖరారైన మంత్రి కేటీఆర్ పర్యటన

**- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**-మంత్రి కేటీఆర్ వెంట జిల్లాలో పర్యటించనున్న మంత్రులు సత్యవతి రాథోడ్ ఎర్రబెల్లి దయాకర్ రావు, జి జగదీశ్ రెడ్డి**

**-6 ప్రారంభోత్సవాలు, 2 శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గోనున్న మంత్రుల బృందం**

**-అంబేద్కర్ స్టేడియంలో బహిరంగ సభ నిర్వహణ**

**-జిల్లాలో మంత్ర కేటీఆర్ ఆధ్వర్యంలో మంత్రుల పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**



భూపాలపల్లి, ఫిబ్రవరి 22మనం ప్రతినిది: జిల్లాలో ఫిబ్రవరి 23న రాష్ట్ర ఐటీ పరిశ్రమల పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన ఖరారు అయిందని, దీనికోసం క్షేత్రస్థాయిలో చేసిన ఏర్పాటులు పూర్తవుతున్నాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు.జిల్లాలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో మంత్రుల పర్యటన నేపథ్యంలో చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం ఉదయం 9.45 నిమిషాలకు బేగంపేట విమానాశ్రమం నుంచి మంత్రులు కేటీఆర్ సత్యవతి రాథోడ్ ఎర్రబెల్లి దయాకర్ రావు జగదీశ్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి ఉదయం 10:30 గంటలకు ఘన్ పూర్ మండలంలో ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు.గన్ పూర్ మండలంలో నిర్మించిన నూతన తహసిల్దార్ కార్యాలయం, మహాత్మా జ్యోతిబాపూలే



బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభించి తర్వాత భూపాల్ పల్లి మండలం లోని మంజూరు నగర్ లో సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన 1000 ఇండ్లను మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారు.అనంతరం భూపాల్ పల్లి మండలంలో నిర్మించిన ఆర్ అండ్ బి అత్యధిక గృహం, 5 ఇంక్లెన్ రోడ్ వద్ద నిర్మించిన దివ్యాంగులకు ప్రత్యేక కమ్యూనిటీ సెంటర్, వేషాలపల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల మంత్రులు ప్రారంభిస్తారు. అనంతరం భూపాలపల్లి మండలంలో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవనం, మినీ స్టేడియం, స్ట్రీట్ వండర్ జోన్ పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసి భోజన విరామం తీసుకుంటారు.అనంతరం భూపాల్ పల్లిలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభలో మంత్రులు పాల్గొంటారు. బహిరంగ సభ అనంతరం భాస్కర గడ్డ లో ఏర్పాటుచేసిన హెలిపాడ్ నుంచి మంత్రులు బయలుదేరి బేగంపేటకు చేరుకుంటారు.రాష్ట్ర మంత్రులు పర్యటన నేపథ్యంలో క్షేత్రస్థాయి ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే తో కలిసి పర్యవేక్షించిన కలెక్టర్ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పగడ్బందీగా మంత్రుల కార్యక్రమం విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## వీడియో కాల్స్ లిఫ్ట్ చేయకండి.. హనీ ట్రాప్‌లో చిక్కకండి

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



మహబూబాబాద్, ఫిబ్రవరి 22 (మనం ప్రతినిధి): ఇటీవలి కాలంలో సైబర్ నేరాలలో భాగంగా జిల్లాలో హనీ ట్రాప్ కు సంబందించి సైబర్ నేరాలు బాగా జరుగుతున్నాయని స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా ఈ హనీ ట్రాప్ లో చిక్కుకుంటున్నారని తగు జాగ్రత్తలు పాటించి తెలియని కొత్త నెంబర్స్ నుండి వచ్చే వీడియో కాల్స్ ఎత్తొద్దని హనీ ట్రాప్ లో చిక్కొద్దని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కోరారు. బుధవారంనాడు ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మీకు తెలియని కొత్త నంబర్స్ నుండి వచ్చే మెసేజ్ లో 'నేను సింగల్ నాకు కొత్త ఫ్రెండ్స్ కావాలి... మీతో కలిసి మాట్లాడాలి... అంతా ఆన్లైన్ లోనే.... అంటు పరిచయం చేసుకొని కొన్ని గంటలోనే మీకు వీడియో కాల్స్ చేస్తారు. ఇలా వచ్చే వీడియో కాల్స్ ని (వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్,ఫేస్ బుక్) లిఫ్ట్ చేయకూడదని కోరారు. ఒకవేళ లిఫ్ట్ చేసినట్లైతే ఆ నేరస్థులు మీ ఫోటో తీయడం గాని వీడియో రికార్డింగ్ చేయడం గాని చేస్తారని, చాలా సందర్భాలలో రికార్డు చేసిన వీడియో (న్యూడ్/ పోర్న్ విడియోలు) ప్లే చేసి మేముల్ని కూడ వారిలాగే చేయాలని హద్దులు మీరేలా మాట్లాడి హనీ ట్రాప్ లోకి దించుతారన్నారు. రికార్డు చేసిన ఆ వీడియో మీకు పంపి సోషల్ మీడియా అకౌంట్ లో/ యూట్యూబ్ లో పంపిస్తామని బయపెట్టి మీ దగ్గర డబ్బులు వసూలు చేస్తారని ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి డబ్బులు పంపకూడదని అన్నారు. మీకు తెలియని వ్యక్తులను సోషల్ మీడియాలో ఎట్టి పరిస్థితుల్లో ఫ్రెండ్స్ చేసుకోకూడదని,వాట్సాప్ కాని ఫేస్బుక్ లేదా ఇన్ స్టాగ్రామ్ వంటి వాటిలో మీకు తెలియని నెంబర్ లేదా అక్కౌంట్ నుండి వీడియో కాల్ వస్తే లిఫ్ట్ చేయవద్దని అన్నారు. ఒకవేళ లిఫ్ట్ చేయాల్సి వస్తే మీ ఫోన్ కెమెరా పై మీరు కనపడకుండా అడ్డుగా వేలు పెట్టుకోవాలని తెలిసిన వారు అయితేనే మాట్లాడాలని,మాట్లాడేది అమ్మాయే కదా అని వాళ్ళు చెప్పినట్లు చేస్తే మిమ్ముల్ని హనీ ట్రాప్ లో పడేలా చేస్తారని అన్నారు.ప్రజలు హనీ ట్రాప్ గురైతే భయపడకుండా మీ సమీప పోలీసు స్టేషన్ లో కాని..1930 లేక డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. సైబర్ క్రైమ్. జీఓ. ఇన్ లో కాని కంప్లెయింట్ చేయాలని ఎస్పీ అన్నారు.ఇటువంటి నేరాలు మీకు జరిగి సైబర్ నేరస్తుల చేతిలో మోసపోయినట్లయితే వెంటనే గంట వ్యవధిలోనే ఎన్.సి.ఆర్.పి పోర్టల్ (డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. సైబర్ క్రైమ్. జీఓవీ. ఇన్) లో లేదా హెల్ప్ లైన్ నెం.1930 లేదా డయల్ 100 కి కాల్ చేసి మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించాలని. వారి యొక్క ఖాతా లావాదేవీలను నిలిపివేసి మన సొమ్ము మనకు అందించే అవకాశం ఉంటుందని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమానికే నా కృషి

**-నియోజకవర్గాల అభివృద్ధి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే**

**-దొంగే దొంగ అన్నట్లుగా వ్యవహరిస్తున్న నాయకులు**

**-నా పేరు వస్తుందనే అక్కసుతో అభివృద్ధిని దూరం చేస్తున్న మంత్రి**

**-నన్ను తిట్టినా సరే.. అభివృద్ధికి మాత్రం సహకరించండి**

**-దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు**



దుబ్బాక టౌన్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ పాటుపడుతానని, ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. బుధవారం రోజున దుబ్బాక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పుకునే నాయకులు అభివృద్ధికి ఏ మాత్రం సహకరించడం లేదన్నారు. దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి పేద ప్రజల సంక్షేమం కోసమే కృషి చేస్తున్నానని, కానీ కొంతమంది పొద్దున లేస్తే ఎమ్మెల్యేను తిట్టడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. ప్రొసీడింగ్ లేకుండానే కొబ్బరికాయలు కొట్టడం ఎంత వరకు సమంజసమని, పార్టీ కార్యక్రమాల పేరుతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారన్నారు. దుబ్బాక మండలం నార్లెనిగడ్డలో తెలంగాణతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి హరీష్‌రావు మహిళా సంఘానికి, కుల సంఘానికి కొబ్బరికాయ కొట్టడం ఎంత వరకు సబబు అన్నారు. ప్రొసీడింగ్ కాపీ ఇస్తే ఎక్కడ శిలాఫలకంలో ఎమ్మెల్యే పేరు పెట్టవలసి వస్తుందో అనే దురుద్దేశ్యంతో ప్రొసీడింగ్ ఇవ్వకున్నా దుబ్బాక నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కుల సంఘాలకు కొంతమంది ప్రజా ప్రతినిధులు కొబ్బరికాయలు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దొంగనే దొంగ అన్నట్టుగా ఇక్కడి ప్రజాప్రతినిధుల తీరు కనబడుతుందన్నారు. రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా కూడా ఆ ప్రభుత్వమే రాష్ట్రంలోని నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తుందని, ఆ విషయం కూడా తెలియకుండా కొంతమంది మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. దుబ్బాక నియోజకవర్గానికి ఎవరు వచ్చినా స్వాగతం పలుకుతున్నామని, మంత్రి హరీష్‌రావును ఎన్నడు కూడా అడ్డుకోలేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా వంద పడకల ఆసుపత్రిలో పనులు పూర్తయిన డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించాలని మంత్రిని కోరినా ఇంత వరకు సమయం కేటాయించడం లేదని, డయాలసిస్ సెంటర్ ఓపెన్ అయితే ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 బడ్జెట్‌లో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించాలని సూచించిందని, దుబ్బాక పట్టణానికి కూడా రూ.3.81 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం ప్రస్తుతం కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారని, కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల అక్కడ రద్దు చేసి దుబ్బాకలోని 30 పడకల ఆసుపత్రి భవన స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి స్థలం కేటాయించారన్నారు. రెండుసార్లు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు ప్రారంభించడానికి మంత్రిని రావాలని కోరినా ఇంత వరకు రావడం లేదని, కొంతమంది అభ్యర్థన మేరకే వాయిదా వేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు మొదలయ్యాయని, కానీ దుబ్బాకలో ఇంత వరకు మొదలు కాకపోవడం బాధగా ఉందన్నారు. హబ్సిపూర్ అంబేద్కర్ చౌరస్తా నుండి దుబ్బాక అంబేద్కర్ చౌరస్తా వరకు నాలుగు లైన్ల రోడ్డు ఇవ్వాలని ప్రభుత్వానికి మూడుసార్లు విన్నవించినా కూడా వారు కనికరించడం లేదని, 2017లోనే సోలిపేట రామలింగారెడ్డి రూ.5 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని, కానీ ఇంత వరకు ఆ దిశగా అడుగులు పడకపోవడం బాధాకరమన్నారు. ధర్మారం నుండి మిరుదొడ్డి వరకు, వడియారం నుండి చేగుంట వరకు, హబ్సిపూర్ నుండి దుబ్బాక వరకు నాలుగు వరుసల రోడ్డు కోసం గత అసెంబ్లీలోనే వినతిపత్రాలు ఇచ్చినా కూడా ఇంత వరకు మంజూరు చేయడం లేదన్నారు. సిద్దిపేట పట్టణానికి రెండు రింగురోడ్లు ఏర్పాటయ్యాయని, కానీ దుబ్బాకకు ఒక్క రింగురోడ్డు కూడా మంజూరు చేయకపోవడం బాధాకరంగా ఉందన్నారు. ఉప ఎన్నికల్లో దుబ్బాక ప్రజలు కారు గుర్తు వద్దన్నందుకే ఈ నియోజకవర్గంపై కక్ష్య సాధించడం సమంజసం కాదన్నారు. ప్రతిపక్ష నాయకుల నియోజకవర్గాలకు నిధులు మంజూరు చేయకపోవడం ఎంత వరకు సమంజసమని, గతంలో మంత్రి హరీష్‌రావు కూడా ప్రతిపక్షంలో ఉన్నారని, అప్పుడు అధికారంలోని ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదా అని ప్రశ్నించారు. దుబ్బాక, సిద్ధిపేట రెండు కళ్లని చెప్పుకునే మంత్రి దుబ్బాకపై సవతితల్లి ప్రేమ చూపించడం సరికాదన్నారు. ఎన్నికలు దృష్టిలో పెట్టుకునే రఘునందన్‌రావును బద్నాం చేయడమే లక్ష్యంగా కొంతమంది పనిగట్టుకొని విష ప్రచారం చేస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు పన్నినా దుబ్బాక ప్రజలు రఘునందన్ వెంటనే ఉన్నారన్నారు. ఎనిమిది సంవత్సరాలుగా కుల సంఘాలకు నిధులు ఇవ్వని నాయకులు ఇప్పుడు ఎందుకు నిధులు ఇస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనల్లో తన పేరు ఉంటుందని భావించి పనులు చేయకపోతే, అవసరమైతే ఆ కార్యక్రమానికి రాకుండా ఉంటానని, కానీ దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలన్నారు. నన్ను ఎన్ని తిట్టినా కూడా భరిస్తానని, దుబ్బాక ప్రజల ఆశీస్సులతో మళ్లీ గెలిచి వస్తానన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని, కొట్లాడి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, నాయకులు మచ్చ శ్రీనివాస్,పుట్ట వంశీ, సుంకు ప్రవీణ్, కిష్టంగారి రమేష్‌రెడ్డి, గాజుల భాస్కర్, బెజ్జంకి సప్తగిరి, దేవుని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

**- తెలంగాణ గిరిజనులందరూ బీఆర్ఎస్ వైపే**

**- గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**







హుజూర్‌నగర్,ఫిబ్రవరి22,మనంన్యూస్: గిరిజనుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని 70సంవత్సరాల కాలంలో జరగని గిరిజన సంక్షేమం అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వ హయంలో జరిగిందని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఫణిగిరి గట్టు వద్ద నూతనంగా నిర్మించిన గిరిజన భవనం మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. గిరిజన భవ నంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో ఎంపీ బడుగుల లింగయ్య, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితో కలిసి ఆమె పాల్గొని మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 40లక్షల జనాబ ఉన్న గిరిజనులకు 15కోట్ల 2లక్షల 32వేల రూపాయల బడ్జెట్‌ను కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వచ్చాక 500 జనాబ ఉన్న ప్రతి తండాను గ్రామపంచాయితీగా చేయడంతో పాటు ప్రతి మండలంలో గిరిజన పాఠశాలలు, కళాశాలలు, నియోజకవర్గ కేంద్రాని ఒక గిరిజన బంజార భవన్ ఏర్పాటు చేయడమే కాకుండా గిరిజనుల అభివృద్ధికై బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులందరూ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని మళ్ళి గిరిజన సొదరులందరూ బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌లు మాట్లాడుతూ.... హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి తండాకు అంతర్గత రహదారులు నిర్మించి మౌలిక వసతులు కల్పించడంతో పాటు గిరిజన బంజార భవన్, ట్రైబల్ పాఠశాల మంజూరు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో సంతు సేవాలాల్ ఉత్సవాల కన్వీనర్ భూక్య చంద్ర మౌళి, మఠంపల్లిఎంపీపీముడావత్‌పార్వతి కొండా నాయక్, జెడ్పీటీసీ బానోత్ జగన్‌నాయక్, హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, నగేష్ రాథోడ్, కృష్ణ నాయక్, వెంకటేశ్వర్లునాయక్,నవీన్‌నాయక్, తులసి రాంనాయక్, నాగరాజునాయక్, వీటినాయక్, సైదా నాయక్, పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**- స్వామివారిని దర్శించుకున్న మంత్రి సత్యవతి రాథోడ్**



మేళ్ళచెర్వు,ఫిబ్రవరి 22, మనంన్యూస్: మండల పరిధిలోని శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవా యంలో గత 5రోజులుగా నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిసాయి. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు, మంత్రపుష్పనిరాజనాలతో అభిషే కాలు జరిగాయి. ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులకు అత్యంత వైభవంగా వేధపండితుల ఆద్వర్యంలో పవళింపు సేవ కార్యక్రమం జరిగింది. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎద్దుల పందాలు, కబడ్డి పోటీల్లో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, ఉత్సవాల కన్వీనర్ వర వెంకట్‌రెడ్డి, సర్పంచ్ శంకర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**-24న శ్రీ పద్మావతీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం**





తిమ్మాపూర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్‌లోని శ్రీ ఆండాళ్ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 44వ అధ్యయన బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఈ నెల 28వ తేదీ వరకు కొనసాగనున్నాయి. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్దజీయరు స్వామిచే ప్రతిష్ఠించబడిన అఖిలాండకోటి బ్రహ్మాండనాయకులైన, శ్రీ ఆండాళ్ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజచిన్న జీయరు స్వామి వారి మంగళాశాసనములతో సముద్రాల పురుషోత్తమాచార్య స్వామి పర్యవేక్షణలో, గోవర్ధన వేంకటాచార్యులు, గోవర్ధన శ్రీకాంత్ ఆచార్యులు అర్చకుల ఆధ్వర్యములో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్ తెలిపారు.

**-ఆలయ నిర్మాణం... విగ్రహ ప్రతిష్టాపన...**

ఆండాళ్, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి విగ్రహాలను 1979లో పెద్దజీయర్ స్వామి స్వయంగా ప్రతిష్ఠించారు. ఇక్కడ స్వామి వారిని దర్శించుకుంటే తిరుమలలో దర్శనం చేసుకున్న అనుభూతి కలుగుతుంది. ప్రతి సంవత్సరం పండుగలు, ధను ర్మాసంలో ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ఫాల్గుణ మాసంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయి తీగా వస్తోంది. మానేరు తీరంలో సువిశాల విస్తీర్ణం లో కొండపై కొలువైన స్వామివారి ఆలయంలో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆధునిక అంగులతో, భక్తుల సౌకర్యార్థం సుందరంగా ముస్తాబైంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం, సాయంత్రం హోమం, పారాయణం, నిత్యపూర్ణా హుతి, బలిహరణ, ఆరగింపు, మంత్రపుష్పం, తీర్థప్రసాద గోష్ఠి తో పాటు ప్రతి రోజు సాయంత్రం జానపద, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం సేవాకాలం, ప్రాబోధకి, తీర్థప్రసాద గోష్ఠి, 8-30 గంటలకు గరుడ పటాధివాసము, అగ్నిమథనము, అగ్నిప్రతిష్ఠ, అధివాస హోమాలు, వేద ఉపనిషత్, శ్రీమద్రామాయణ, వేంకటాచల మహత్య్మ, సుదర్శన శతకాది పారాయణములు, నిత్యపూర్ణాహుతి, 12-05 గంటలకు ధ్వజారోహణము, గరుడబలి, ఆరగింపు, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద గోష్ఠి, సాయంత్రం 5-00 గంటలకు దేవతాహ్వానము, భేరీపూజ, హోమము, ఉపనిషత్ శ్రీమద్రామాయణ, వేంకటాచల మహాత్య సుదర్శన శతకాది స్తోత్ర పారాయణములు, నిత్యపూర్ణాహుతి, బలిహరణము, రాత్రి 7-00 గంటలకు ఎదుర్కో లు ఉత్సవము, నిత్యహోమము, వేంకటాచల మహాత్య సుదర్శన శతకాది స్తోత్ర పారాయణ ములు బలిహరణ, ఆరగింపు, మంత్రపుష్పం, తీర్థప్రసాద గోష్ఠిలు జరగుతాయని తెలిపారు.

**శ్రీ పద్మావతీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం**

24వ తేదీ శుక్రవారం ఉదయం 11-00 గంటల నుండి మంచి ముత్యాల తలంబ్రాలతో 'శ్రీ పద్మా వతీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు జగదీశ్వర్ తెలిపారు. . కావున భక్తులు బ్రహ్మోత్సవ కార్యక్రమములో విశేష సంఖ్యలో పాల్గొని, తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహమునకు పాత్రులు కావాలని మారం జగదీశ్వర్, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన నిర్వహణ కమిటీ సభ్యులు సూచించారు.

## పశు సంపద సంరక్షణకు ప్రత్యేక చర్యలు

**కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య**



లింగాల ఘనపురం, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : జిల్లాలో పశుసంపద సంరక్షణకు ప్రత్యేక చర్య చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ అన్నారు.మండలంలోని నెల్లుట్ల గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు త్రాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పశుసంపదకు పాడి పరిశ్రమ అభివద్ధికి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి కషి చేస్తుందని అన్నారు పశుసంపద ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఎండాకాలంలో మూగ జీవాలు రక్షణ కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నట్టల నివారణ మందు పంపిణీ వలన పశు సంపద అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈనెల 22 నుండి 28 వరకు జిల్లాలో (24) టీం లతో గొర్రెలు, మేకల కు నట్టల నివారణ మందు త్రాగించే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు జిల్లాలోని గొర్రె, మేకల కాపరులు పాడి పరిశ్రమ రైతులు గమనించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్ లక్ష్మిమనోహర్, డాక్టర్ నరసయ్య, అనిత, భగవాన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 20.7 కోట్లతో జనగామ పురపాలక సంఘం బడ్జెట్ ఆమోదం



జనగామ, ఫిబ్రవరి 22, మనం ప్రతినిధి : జనగామ పురపాలక సంఘం సమావేశ మందిరములో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించగా సమావేశానికి జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి హాజరయ్యారు. 2023-24 సంవత్సరం అంచనా ఆదాయం, ఆస్తి పన్ను 493.40, రెమ్యునరిటివ్ ఎంటర్ప్రైజెస్ రెంటల్ ఆదాయం 80.60, ప్రజారోగ్యం పారిశుద్ధ్యం విభాగం 26.50, పట్టణ ప్రణాళిక విభాగం 307.00, ఇంజనీరింగ్ విభాగం 151.80, గా మొత్తం, 20.7 కోట్లతో ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జె రజిత, వైస్ చైర్మన్, మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీపీపై అవిశ్వాస తీర్మాణం..



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 22,(మనం న్యూస్) : హుజూరాబాద్ ఎంపీపీ ఇరుమల్ల రాణిపై బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మాణాన్ని రూపొందించి బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ మండల పరిషత్ సమావేశానికి సమావేశాలు, అజెండాపై ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్వహించేవారని తెలిపారు. అంతేకాకుండా జరగబోయే అభివృద్ధిపై ఎజెండా అంశాలను ఎంపీటీసీ సభ్యులను తెలియపరచకుండా ఏకపక్ష నిర్ణయాలను తీసుకున్నారని ఆరోపించారు. ఎంపీపీ భర్త వైస్ చైర్ పర్సన్ సీట్లో కూర్చొని అన్ని విషయాల్లో కలుగజేసుకొని ఎంపీటీసీల నిధులు ఎవ్వరికి ఇవ్వకుండా ఎంపీపీ భర్తే కాంట్రాక్టర్లతో పనులు చేసుకుంటూ కమిషన్లు దండుకున్నారని తెలిపారు. అక్రమ విధానాల వల్ల డబ్బు దోచుకునే విధానాల వల్ల ఎంపీటీసీ సభ్యులందరూ ఇబ్బందులకు గురై ఎంపీపీపై అవిశ్వాస తీర్మాణం పెట్టినట్లు తెలిపారు.



## కెసిఆర్ ఆశయ సాధన కోసం యువత ముందడుగు వేయాలి

- విద్యార్థి నాయకులు రేపటి రాజకీయాల్లో కీలకం
- భారత్ రాష్ట్ర సమితి-విద్యార్థి విభాగం
- వంగ ప్రణీత్ రెడ్డి

జనగామ, ఫిబ్రవరి 22, మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర రథసారథి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశయ సాధన కోసం యువత తోపాటు విద్యార్థి విభాగాల నాయకులు ముందడుగు వేయాలని బీఆర్ఎస్వి జనగామ జిల్లా అధ్యక్షులు వంగ ప్రణీత్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని అరబిందో డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బిఅర్ఎస్వీ సోషల్ మిడియా జిల్లా ఇంచార్జ్ మబ్బు ఉదయ్ అధ్యక్షతన బిఆర్ఎస్వి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు వంగ ప్రణీత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నేటి విద్యార్థి నాయకులే రేపటి రాజకీయల్లో కీలకమని విద్యార్థులు,యువకులు రాజకీయాలలోకి ఆసక్తిగా ముందడుగు వేయాలని అన్నారు. విద్యార్థులు యువ నాయకుల సేవలు అవసరమని మీ సమస్యలకు మీరే నాయకత్వం వంహిచి సమస్యలపై విజయం సాధించాలని తెలియజేస్తూ కళాశాల నూతన కమిటీకి దిశ నిర్దేశం చేసి కమిటి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల అధ్యక్షులుగా కె సింధు ఉపాధ్యక్షులుగా ఎన్ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ అనూష, సంయుక్త కార్యదర్శిగా ఎల్ వైష్ణవి, కార్యదర్శులుగా జి నవీన్, ఫనిరాజ్, శతి, అంజలి, అఖిల, శ్రీవాణి, రవళిలకు కమిటీ బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు నల్ల కిరణ్, విజయ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి అద్వైతను ఆశీర్వదించిన ఎంపిపి



రాయపర్తి, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పంచాయ తీరాజ్ గ్రామీణాభివద్ధి, ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాలు మేరకు బుధవారం రాయపర్తి మండల కేంద్రంలో వరం గల్ డీలర్స్ యూనియన్ నాయకులు పరకాల నాగరాజు-మౌనిక కూతురు అద్వైత మొదటి పుట్టినరోజు వేడుకలో రాయపర్తి మండల ఎంపిపి జినుగు అనిమి రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాయప ర్తి మండల జడ్పీటీసి రంగు కుమార్ గౌడ్, రాయపర్తి మండల తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, రాయపర్తి మండల నాయబ్ తహసీల్దార్ సూర్య నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు, పిఏసిఎస్ డైరెక్టర్ ముత్తడి సాగర్ రెడ్డి, రాయపర్తి డీలర్ యూనియన్ అధ్యక్షులు నాగపురి సోమయ్య, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు సత్తూరి నాగరాజు, బీఆర్ఎస్ మండల యూ త్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అధికారం కోసం ప్రతి కార్యకర్త శక్తి వంచనతో కషి చేయాలి

- ప్రజా గోస బీజేపీ భరోసాలో జీవితా రాజశేఖర్



బచ్చన్నపేట, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : మండలంలోని పడమటి కేశవాపూర్ శక్తికేంద్రంలో కేంద్ర రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశానుసారం నిర్వహి స్తున్న ప్రజా గోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ కార్యక్రమంలో ముఖ్యఅ తిథిగా సినీ నటి జీవితరాజశేఖర్ పాల్గొన్నారు. మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి ఆధ్వర్యంలో జీవిత మాట్లాడుతూ బీజేపీ అధికా రంలోకి రావాలంటే ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు తెలపాలన్నారు. కేసీఆర్ కుటుంబ పాలన వల్ల రాష్ట్రం అప్పుల పాలయితం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, భాగ్యనగర్ ప్రభారి కెవిఎల్ఎన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ శీలం కోటి రాజు మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, బిజెవైఎం అధికార జిల్లా ప్రతినిధి నవీన్, దబగుంటపల్లి సర్పంచ్ ముక్కెర కరుణాకర్ రెడ్డి, బిజెవై ఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షు డు మల్లా రెడ్డి,బూత్ అధ్యక్షులు నవీన్, చందు, స్వామి, నాగరాజు, నవా బ్, యువకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పొరేటర్లను సన్మానించిన ఎమ్మెల్యే నన్నపునేని



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన సం దర్భంగా అజంజాహి మీల్స్ గ్రౌండ్లో నాలుగు రోజుల పా టు జరిగిన వేడుకలకు ముం దుండి ఏర్పాట్లు చేసి అహర్ని శలు కష్టపడి విజయవంతం చేసిన కార్పొరేటర్లు, ముఖ్య నాయకులను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన తూర్పు నియోజకవర్గం నాయకులు, ప్రజలు ఎంత పెద్ద కార్యక్రమం నిర్వహించిన విజయవంతం చేయడంలో ముందుంటారని గతంలో సైతం ఎన్నో ఎన్నికలకు ఎమ్మెల్యే పిలుపుమేరకు పనిచేశారని వాటన్నింటినీ గొప్పగా విజయాలు సాధించామని ఎమ్మెల్యే అన్నారు. నాలుగు రోజుల పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్బహించడానికి కషి చేసిన ప్రతి నాయకుడికి కతజ్ఞతలు తెలియజేసారు.

# బంజారాల అభివృద్ధి కోసం కృషి చేస్తాం

- సేవాలాల్ మహరాజ్ ఉత్సవాలను అధికారికంగా నిరవహించడం గర్వకారణం
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



వరంగల్, ఫిబ్రవరి 22, మనం ప్రతినిధి : తెలంగాణా ప్రభుత్వం ఆద్వర్యంలో బంజారా ఆరాద్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి ఉత్సవాలను తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల యాకుబ్పూర వరంగల్లో నిర్వహిస్తున్న సందర్భంగా ముఖ్యఅతి థిగా హాజరైన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బంజారా ఆరాధ్య దైవమైన సద్గురు సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డుతూ సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గం నేటి సమాజానికి స్ఫూర్తిదా యకమని, దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు సేవాలాల్ మహరాజ్ అని ఎమ్మెల్యే కొనియాడారు అహింస మార్గాన్ని ఎంచుకొని జీవహింస చేయకూడదని మంచిమార్గంలో నడవాలని సేవలాల్ మహరా జ్ బోధించారన్నారు. విద్యార్థులందరు సేవాలాల్ మహరాజ్ నేర్పిన బాటలో నడవాలని మంచిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ గురుకుల పాఠశాలకు ప్రత్యేక నిధులు కేటాయించామని మరిన్ని నిధులు కేటాయించి గొప్పగా అభివద్ధి చేసుకుందామన్నారు. బంజారాల అభివద్ధి కోసం నిరంతరం కషి చేసే సీఎం కేసీఆర్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలని అధికారికంగా నిర్వహించడం గర్వకారణం అన్నారు.

# అధికార పార్టీ అభ్యర్థిగా మంథని బరిలో చల్లా

- బీఆర్ఎస్ అధిష్టానం నుంచి లైన్ క్లియర్
- నియోజకవర్గాన్ని చుట్టేస్తున్న నారాయణ రెడ్డి
- ద్వితీయ శ్రేణి నాయకులతో సంప్రదింపులు
- దూకుడు పెంచి ప్రజలకు దగ్గరయ్యేందుకు ఎత్తుగడలు
- అడకత్తెరలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరిస్థితి



భూపాలపల్లి పిబ్రవరి మనం ప్రతినిది : భూపాల్ పల్లి-పెద్దపల్లి జిల్లా ల పరిధిలో ఉన్నటువంటి మంథని నియోజకవర్గం నుండి అధికార బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉండేందుకు చల్లా నారాయణరెడ్డి సిద్ధమ య్యారు. ఈమేరకు ఆయన గత మూడు రోజుల క్రితం శివరాత్రి సంద ర్భంగా కాళేశ్వరంలో చల్లా నారాయణ రెడ్డి తన మనసులో మాట బయట పెట్టారు.పార్టీ ఆదేశిస్తే మంథని నియోజకవర్గం నుంచి శాసనసభ ఎన్నికల్లో పోటీచేస్తానని చెప్పారు. ప్రస్తుతం చల్లా మాటలు నియోజకవర్గంలో తీవ్ర చర్చకు దారితీశాయి. నలభై ఏళ్ళుగా రాజకీయాలలో ఉండి సీనియర్ ఐన ఆయన ఊరికే ఇలాంటి మాటలు మాట్లాడరని,బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతోనే తన మనసులోని కోరకను బహిరంగ పర్చారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దాదాపు 30 ఏళ్ళకు పైగా కాంగ్రేస్ పార్టీలో పని చేసిన ఆయన మొదటగా కాటారం మండలం ధన్వాడ గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు,మాజీమంత్రి, ప్రస్తుత మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబులకు సన్నిహితంగా ఉంటూ అంచెలంచెలుగా ఎదుగుతూ కాటారం మార్కెట్ కమిటీ చైర్మెన్గా, సింగిల్ విండో అధ్యక్షుడుగా, మహదేవ్ పూర్ బ్లాక్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడుగా, ఒకసారి జడ్పీటీసీగా పనిచేసి సేవలు అందించారు. అంతేకాకుండా రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో ఆయన భార్య చల్ల సుజాతను రెండు దఫాలుగా ధన్వాడ సర్పంచ్, కాటారం ఎంపీపీగా గెలిపించుకున్నా రు. మంథని నియోజకవర్గంలో చల్ల నారాయణ రెడ్డికి భలమైన నేతగా ప్రజల్లో పేరుంది. దాంతో పాటు ఈ ప్రాంతంలో ఆర్థికంగా, సామాజికంగా భలమైన 'రెడ్డిగాండ్ల' కులానికి చెందినవారు.ఈ అంశం ఆయనకు ప్రతీ ఎన్నికల్లో కలిసి వచ్చే విషయం. సుదీర్ఘకాలం కాంగ్రేస్ పార్టీలో పనిచేసి న చల్ల నారాయణ రెడ్డి గత 2018 శాసనసభ ఎన్ని కలకు ముందు శ్రీధర్ బాబుతో ఏర్పడ్డ విబేధాల మూలంగా అప్పటి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన చేరిక తర్వాత జరిగిన ఎన్నికల్లో మంథనిలో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పుట్ట మధు ఓడిపోయారు.ఆతర్వాత పుట్ట మధు పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్గా ఎన్నిక కాగా మంథని నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ పదవిలో కూడా పుట్ట మధు కొనసాగుతున్నారు. ఆయనతో కూడా సన్నిహితంగా ఉన్న చల్లా స్వల్ప కాలంలోనే పార్టీ ముఖ్యులైన ముఖ్యమంత్రి, కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లకు దగ్గరయ్యారు. పార్టీ పెద్దలకు అతి సన్నిహితంగా మారారు. ఈ పరిస్థి తి పుట్ట మధు -చల్ల నారాయణ రెడ్డిల మధ్య దూరం పెంచిందని ఇరువు రు నేతల సన్నిహితులు చెబుతున్నారు. కొంతకాలం పాటు అంటీముట్ట నట్లుగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న ఇరువురు నేతలు ఇటీవల మరింత దూరమయ్యారని తెలుస్తోంది. ఈ దశలో ఒంటరైన చల్ల నారాయణ రెడ్డి చాకచక్యంగా పావులు కదిపారు. స్వతహాగా నిత్యం చురుకుగా, ఏ కార్యక్రమంలో ఐనా చొచ్చుకుపోయేలా వ్యవహరించే నారా యణరెడ్డి తరుచుగా హైదరాబాద్లో ముఖ్య నేతలతో సమావేశం కావడం, పిలువకున్నా వివిధ కార్యక్రమాల్లో పాల్గొని అధిష్టానం నేతల కన్నుల్లో పడ్డారు. ఈ ప్రాంత సమస్యలపై మంత్రులు, అధికారుల వద్ద వివరిస్తూ మంథని నియోజకవర్గంలో ప్రధాన నేతగా ఎదిగారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

- ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మిద్దె పాక ఎల్లయ్య



జనగామ, ఫిబ్రవరి 22, మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అంబే ద్కర్ యువజన సంఘం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్య పిలుపుని చ్చారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభ ప్రచార కరపత్రాలను సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివ శంకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ మార్చి 4వ తేదిన ఉదయం 9 గంటలకు హైదరాబాద్ కింగ్ కోఠిలో గల తెలంగాణ సారస్వ త పరిషత్లో మహాసభ జరుగుతుందని తెలిపారు. మహాసభకు ముఖ్య అతిథులుగా ఎంపీ (రాజ్యసభ) ఆర్ క్రిష్ణయ్య, మాజీ ఎంపీ మందా జగ న్నాథం, అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జేబీ రాజు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ప్రజా యుద్ధనౌక గద్దర్, రాజరతన్ అంబేద్కర్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కుల-మతాలకు అతీతంగా ప్రతి ఒక అంబేద్కరీయుడు మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రవి కుమార్, సుద్దాల కుమారస్వామి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు తూడి ఆనంద్, మాచర్ల ఆశీశ్, బొల్లపెల్లి శ్రీనివాస్, కత్తుల శివశంకర్ యాదవ్, తోట సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకుంటున్న సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్




వరంగల్, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటున్నామని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. బుధవారం హనుమకొండ రామ్నగర్ లోని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు రైతులు ఆత్మహ త్య చేసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల సహకారంతో ఆర్థికంగా ఎదగడానికి ప్రయత్నం చేయాలని పంటల సాగు విధానాన్ని మార్చుకోవాలని ఆధునిక వ్యవసాయం మీద దష్టి మళ్లించి సాంప్రదాయ వ్యవసాయం రసాయన రహిత వ్యవసాయం, సేంద్రియ వ్య వసాయ సాగు మీద దష్టి పెట్టాలని వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించుకుం టే వ్యవసాయం లాభదాయకం అవుతుందని అన్నారు. సంస్థ గత 20 సంవత్సరముల నుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు వడ్డీ లేని రుణాలను అందజేసి కుటుంబాలను ఆదు కుంటున్నట్లు వారి పిల్లల చదువులకు కూడా సహాయం చేస్తున్నట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్, పరకాల, నడికూడ మండలాలకు చెంది న 20 మందికి 25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యకర్తలు హెప్సిబా, జోష్న విజయలక్ష్మి, లావ ణ్య సిహెచ్ రవీందర్, అక్తర్, ఆత్మకూరు, పరకాల, నడికూడ మండలాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు

# బల్దియా 2023-2024 ముసాయిదా బడ్జెట్ అంచనాలను ఆమోదించిన కౌన్సిల్



జిడబ్ల్యూఎంసీ, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2023-2024 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బుధవారం పాలక వర్గం ఆమోదించింది. రూ.612 కోట్ల 29 లక్షల అంచనాలతో బడ్జెట్ రూపొందించారు. ఇందులో రూ.213 కోట్ల 63 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.394 కోట్ల 16 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిడబ్లుఎంసీ కమిషనర్ ప్రావీణ్య, డిప్యూటి మేయర్ రిజ్వాన శమిమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా



## బల్దియా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

- ఆవిష్కరించిన మేయర్, ఎమ్మెల్యే, కలెక్టర్, కమీషనర్

జిడబ్ల్యూఎంసీ, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : 2023 సంవత్సరానికి బల్దియా రూపొందించిన డైరీ, క్యాలెండర్ను బుధవారం ప్రధాన కార్యాల యంలోని కౌన్సిల్ హాల్లో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ (తూర్పు) శాసన సభ్యులు నన్నపునేని నరేందర్, హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, కమీషనర్ ప్రావీణ్య సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పశు వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

- జెడ్పీటిసి రంగు కుమార్ గౌడ్



రాయపర్తి, ఫిబ్రవరి 22, మనం. న్యూస్ : గ్రామ రైతులు అప్రమత్తం గా ఉండాలని జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ అన్నారు. మండలంలోని ఊకల్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమి టీ వర్ధన్నపేట, పశుసంవర్ధక శాఖ వారి ఆద్వర్యంలో బుదవారం పశువు లకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించినైనదనీ పశు వైద్యాధికారి సోమ శేఖర్ తెలిపారు. సంద ర్భంగా రంగు కుమార్ గౌడ్ జడ్పిటిసి మాట్లాడుతూ ఉచిత పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరా న్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో డీప్టీసి రంగు కుమార్ గౌడ్, రాయపర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామి రాయుడు, డైరెక్టర్లు కె.యాదగిరి రెడ్డి, ఎండి ఉస్మాన్, సూపర్వైజర్ బహదూర్ రాయ్, గ్రామ సర్పంచ్, ఎంపీటీసి, పెరికవీడు పశువైద్యాధికారి డా.సోమశేఖర్, కొండాపూర్ జేవీఓ లక్ష్మయ్య, విఎ శతి బాధ్య, గోపాల మిత్రులు రమేష్, రమేష్, రైతు సోదరులు పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పథకం పనులను వేగవంతం చేయాలి

- ఎంపిపి అనిమిరెడ్డి



రాయపర్తి, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి పథకంలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని రాయపర్తి మండల ప్రజా పరిషత్ అధ్యక్షు లు జిణుగు అనిమి రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీ ణాభివద్ధి, ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాలు మేరకు బుధవారం రాయపర్తి మండల ప్రజా పరిషద్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టత్మకంగా అమలుచేస్తున్న మన ఊరు మన బడి పథకం క్రింద మంజూరు అయిన వివిధ అభివద్ధి పనుల మీద రాయ పర్తి మండల ఎంపిపి జినుగు అనిమి రెడుమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల జడ్పీటీసి రంగు కుమార్ గౌడ్, స్పె షల్ ఆఫీసర్ నరేష్ నాయుడు, ఎంపీడీఓ కిషన్, ఎం.ఈఓ రంగయ్య, ఎంపీ ఓ రామ్మోహన్, గారె కష్ణమూర్తి, ఏఈఈలు, అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టిసికి భూమి ఇవ్వలేదు అక్రమంగా స్వాధీనం చేసుకున్నారు

భూపాల్ పల్లి ఫిబ్రవరి 22 మనం ప్రతినిధి : భూపాల్ పల్లి జిల్లాలోని కాటారం మండలంలోని గారే పెళ్లిలో ఆర్టీసీ బస్టాండ్కు తాము ఎలాంటి భూమి దానం చేయలేదని ఆర్టీసీ వారే తన భూమిని అన్యాక్రాంతంగా అక్రమంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని బొప్పారం గ్రామానికి చెందిన నందకిషోర్ నందగోపాల్ తరపున ఆ గ్రామం మాజీ ఎంపీటీసీ నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. 1965 సంవత్సరంలో గారి పెళ్లిలో ప్రభుత్వ ఆసుపత్రికి మూడు ఎకరాల భూమి విరాళంగా ఇచ్చినామని ప్రభుత్వ ఆసుపత్రిని రెండు ఎకరం నుంచి మిగతా భూమిని ఆర్టీసీ వారు వాడుకోవాల్సిందిగా చెప్పినామే తప్ప తాము 35 సర్వేనెంబర్ లో ఎలాంటి భూమి ఆర్టీసీ వారికి ఇవ్వలేదని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. తాము ఆర్టీసీ వారికి భూమి దానం చేస్తే తమకున్న 17 ఎకరాల భూమిలో ఎకరం భూమి తగ్గించి 16 భూమి మాత్రమే పట్ట ఉండేదని అలా కాకపోవడంతో 2019లో ప్రభుత్వం నిబంధన ప్రకారం డిటిసిపిలేఔట్ తో వెంచర్ నిర్మించామని ఆయన తెలిపారు. అదనంగా ఉన్న భూమిలో ప్రస్తుతం గ్రామపంచాయతీ నియమిస్తుందని అట్టి భూమి లో ఆర్టీసీ వాడుకోమని చెప్పినట్లు ఆయన తెలిపారు. తాము గారేపెళ్లిలో ఆసుపత్రితో పాటు హనుమాన్ దేవాలయాలకు సైతం లక్షల రూపాయల దానం చేశామని అంతేగాక ఎంతోమందికి భూదానం చేసిన ఘనత తమకుందని వారన్నారు. తమపై కొందరు కావాలని బురద చల్లుతున్నారు తప్ప తాము ఆర్టీసీకి భూమి ఇవ్వలేదని ఆర్టీసీ యాజమా న్యం ఆర్టీసీలో ఉన్న కార్మికులను ఇబ్బందుల గురిచేస్తూ తమపై రెచ్చగొట్టి ఇబ్బందుల పాలు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి తమపై వస్తున్న ఆరోపణ ఖండించాలనివారు కోరారు. కానీ ఆర్టీసీకి దానంగా ఎక్కడు వారి వద్ద ఎలాంటి పత్రాలు లేవని, ఇలాంటి ఆధారాలు లేకున్నానే తమపై ఆరోపణ చేస్తున్నారని వారన్నారు. ఆర్టీసీ వారికి దానం చేసే దాన పత్రాలు టైటిల్ దేడ్ వారి దగ్గర ఉన్నచో చూపెట్టాలని వార న్నారు. ఈ విషయంపై తమ కోట్లు తెచ్చుకుంటామని వారు ఈ సందర్భం గా పేర్కొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుకి వినతిపత్రం ఇచ్చిన రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ

ఎల్బీనగర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగానే రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ కూడా ప్రకటించాలని తెలంగాణా రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ హన్మకొండ లోని సర్క్యూట్ గెస్ట్ హౌస్ లో మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు మరియు రైతు సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మరియు శాసన మండలి సభ్యులు పళ్ల రాజేశ్వర్ రెడ్డిలకు తమ సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

ప్రతి పేద రెడ్డి విద్యార్థికి విదేశీ విద్య కింద 20 లక్షలు కేటాయించాలని,ఉపాధి హామీ పథకం,వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని అగ్రకుల గురుకులాలు, సంక్షేమ పాఠశాలలను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ,రెడ్డి సంఘాల ఐక్య



కార్యాచరణ కమిటీ చేసిన వినతులను ముఖ్యమంత్రి కేసిఆర్ వద్దకు తీసుకెళ్లి సమస్యలు పరిష్కరింప చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధి బృందం ప్రతినిధులు బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, అప్పమ్మ గారి రామిరెడ్డి, గోపు జయపాల్ రెడ్డి, పైల్ల హరినాథ్ రెడ్డి, పిట్ట శ్రీనివాస్ రెడ్డి, చందుపట్ల నర్సింహ రెడ్డి,రొంటాల కేశవ్ రెడ్డి,తుమ్మల మధుకర్ రెడ్డి, బుట్టెంగారి మాధవ రెడ్డి,కొట్టం మధుసూధన్ రెడ్డి,కామిడి సతీశ్ రెడ్డి, మాడుగుల పాపి రెడ్డి,నల్ల రాజిరెడ్డి,జైహింద్ రెడ్డి,రావుల నర్సింహ రెడ్డి,కంచర్ల రవీందర్ రెడ్డి,ఆలేటి రాంగోపాల్ రెడ్డి, ఓర్ల ఆనంద్ రెడ్డి, చిటుకుల నర్సింహ రెడ్డి,పెండ్యాల రాంరెడ్డి, జున్నుతుల రాజిరెడ్డి తదితర రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను జిల్లాలో జాగ్రత్తగా నిర్వహించాలి



వికారాబాద్, ఫిబ్రవరి 22 ,మనం ప్రతినిధి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను జిల్లాలో జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎన్నికల నోడల్ ఆఫీసర్లతో కలెక్టర్ టెలికాన్ఫిరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఓటరు ఐడి కార్డుల అనుసంధానం వెంటనే అప్డేట్ చేయాలని అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోలింగ్ బూత్ ల వారిగా ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుల ఓటర్ల వివరాలను వెంటనే తెలియజేయాలని ఆదేశించారు. తాసిల్దార్లను తమ తమ మండల పరిధిలో ఎం సి సి టీం లీడర్లుగా ఎంపిక చేయడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలకు విరుద్ధంగా ఉల్లంఘనాలు జరగకుండా చూసుకోవాలన్నారు. జిల్లాలో 17 మండలాలలో 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వికారాబాద్ లో రెండు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలియజేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యంగా విద్యుత్తు, త్రాగునీరు, మరుగుదొడ్లతో పాటు ర్యాంపులు, అవసరమైన ఫర్నిచర్, ఫ్యాన్లు అలాగే పోలింగ్ కేంద్రానికి సంబంధించిన తలుపులు కిటికీలు బాగుండేలా చూసుకోవాలన్నారు.

## ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్ పెరాలపై సమగ్ర విచారణ జరిపిస్తాం

వరంగల్, ఫిబ్రవరి 22, మనం ప్రతినిధి : ఉపాధిహామీ పనుల సోషల్ ఆడిట్ పెరాల పై సమగ్ర విచారణ జరిపించి ఏ పొరపాట్లు జరుగకుండా చూస్తామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి సోషల్ ఆడిట్ పెరాల సమగ్ర విచారణ పై పంచాయతిరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయ జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డిఆర్డిఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో సోషల్ ఆడిట్ ద్వారా చూపించిన అవకతవకలు, లోపాలకు సంబంధించిన ఆడిట్ పెరాలు డ్రాప్ అవుట్ చేసే అంశంలో సంబంధితులకు స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని, చర్యల అనంతరం మాత్రమే డ్రాప్ అవుట్ చేయాలని కలెక్టర్లకు సూచించారు. తీవ్రమైన ఆరోపణలకు సైతం చిన్న పెనాల్టీలు లేదా కొంత జరిమానా విధించి వదిలిపెట్టారాదని తెలియజేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన సోషల్ ఆడిట్ పెరా ల పైన సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు అలాగే ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జాబ్ కార్డ్ ఉన్న ప్రతీ ఒక్కరికి ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పిస్తామన్నారు. ఈ వీసీ లో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ, పీడీ డిఆర్డిఓ సంపత్ రావు పాల్గొన్నారు.

## పాలిగన్ మ్యాపులు తప్పులు లేకుండా కరెక్ట్‌గా అప్‌లోడ్ చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 22 (మనం ప్రతినిధి): పోడు పట్టాల పంపిణీ ప్రక్రియలో పాలిగన్ మ్యాపులు తప్పులు లేకుండా కరెక్ట్ గా అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ రెవిన్యూ, పంచాయతి రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో పోడు లబ్ధిదారుల ఫోటోలు కరెక్షన్, పాలిగన్ మ్యాపులు అప్లోడ్ చేయు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోడు ప్రక్రియ చివరిదశకు వచ్చామని, ఎలాంటి తప్పులకు తావు లేకుండా నిష్పక్షపాతంగా ఎంతో పకడ్బందీగా పోర్టల్ లో అప్లోడ్ చేయాలని చెప్పారు. లబ్ధిదారుల ఫోటోలతో పాటు విస్తీర్ణంలో సవరణలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఫోటోలు, విస్తీర్ణంలో వచ్చిన వ్యత్యాసాలను సరిచేయు అంశంపై తహసీల్దార్లు, ఎంపిడిఓల కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తయారు చేయబడిన జాభితాను తహసీల్దార్, ఎంపీడీఓ సంయుక్త ధ్రువీకరణ చేయాలని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డిఓలు స్వర్ణలత, రత్న కల్యాణి అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 24న మండల సదస్సును జయప్రదం చేయండి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 24న స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో ఏర్పాటుచేసిన రైతు, కార్మిక, కూలీల మండల స్థాయి సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కే.వి.రామిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రావెళ్ల భవనంలో ప్రజా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులు, కార్మికులు, కూలీల సమస్యల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర చేసిందని అన్నారు. కార్మికులకు భద్రతగా ఉన్న 29 చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో



పనులు లేక పట్టణాలకు వలస వెళుతున్న పేదలకు ఉపాధి కోసం చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గించడంతో కూలీల పరిస్థితి మరింత దయనీయంగా మారే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర చట్టం తేవాలని, 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ లో నిధులు పెంచాలని, కార్మిక చట్టాల రక్షణకు తక్షణమే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 6న చలో ఢిల్లీ కిసాన్ సంఘర్ష ర్యాలీ జయప్రదం చేయాలని ఈనెల 24 ఉదయం 10 గంటలకు స్థానిక రావెళ్ల భవనంలో ఏర్పాటు చేసిన మండల సదస్సుకు అన్ని వర్గాల ప్రజలు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, ఇంటూరి అశోక్, సిఐటియు జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటిఆర్ పర్యటనకు పటిష్ఠ బందోబస్తు

భూపాలపల్లి ఫిబ్రవరి 22 మనం ప్రతినిధి.జిల్లాలో మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో మంత్రుల పర్యటన నేపథ్యంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి తెలిపారు. రేపు రాష్ట్ర ఐటీ , పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో మంత్రులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని, ప్రతి కార్యక్రమం వద్ద కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, అయా ప్రాంతాల్లో నియమించిన పోలీసు అధికారులు, సిబ్బంది, నిర్దేశిత విధులు, పూర్తిస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్పి గారు ఆదేశించారు.. బుధవారం మంత్రులు పర్యటించే ఘనపురం, భూపాలపల్లిలోని ప్రతి ప్రాంతాన్ని ఎస్పి సురేందర్ రెడ్డి గారు పరిశీలించి, పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. కాన్వాయ్, హెలిపాడ్ బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్, బహిరంగ సభ బందోబస్తు ఏర్పాట్లపై ఎస్పి సురేందర్ రెడ్డి గారు పోలీసు అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అంతకు ముందు మంజుర్ నగర్ లోని ఇల్లందు క్లబ్ లో మంత్రుల బందోబస్తుకు సంబంధించిన సమావేశం నిర్వహించి, ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ప్రజల పార్కింగ్ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఘటనలు జరగకుండా విధులు నిర్వర్తించాలని ఎస్పి సురేందర్ రెడ్డి గారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట అదనపు ఎస్పి వి.శ్రీనివాసులు, భూపాలపల్లి, కాటారా డీఎస్పీలు రాములు, రామ్ మోహన్ రెడ్డి, భూపాలపల్లి సీఐ రాజిరెడ్డి, రిజర్వ్, సీఐ రంజిత్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సంతోష్, సతీష్ పాల్గొన్నారు

## అభివృద్ధిలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

కరకగూడెం, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లోని కల్వల నాగారం నుండి కన్నాయిగూడెం వరకు సుమారు 21 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ నిర్మాణ పనులకు శంకుస్థాపన, కొలూరు గ్రామం లో రాయనపేట నుండి ఎల్లాపురం వరకు ,2 కోట్ల 34 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, రేగుళ్ళ క్రాస్ రోడ్ నుంచి తుమ్మలగూడెం వరకు సుమారు 21 లక్ష రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో అనతి కాలంలోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది అని అన్నారు, తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత సీఎం కేసీఆర్ గారి సారథ్యంలో విద్య వైద్యం వ్యవసాయం మౌలిక వసతుల సంక్షేమ రంగాలలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్నారు, మరింత అభివృద్ధి జరగాలంటే మళ్ళీ బీ ఆర్ ఎస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన అన్నారు,



గ్రామాలలో ఒకప్పుడు మట్టి రోడ్డు లు ఉండేవి కానీ ఇప్పుడు ప్రతి గల్లీకి సిసి రోడ్లు బీటీ రోడ్ల నిర్మాణం వేయిస్తున్నట్లు ఆయన తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి పల్లెల స్వరూపాన్ని పూర్తిగా మార్చినందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని పల్లెల్లో ప్రగతికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు పల్లెలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ప్రజలు సంతోషంగా జీవనం సాగించాలనేదే తనా ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగ కాళిక, జడ్పిటిసి కొమరం కాంతారావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పాయం నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షుడు రావుల సోమయ్య, సర్పంచులు ఎంపీటీసీలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

## రాష్ట్రంలో నియంత్ర పాలనను గద్దె దించుదాం



ఎల్బీనగర్ ఫిబ్రవరి 22 (మనం న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న కల్వకుంట్ల నియంతృత్వ పాలనను గద్దె దించుదామని మహేశ్వరం బీజేపీ నాయకులు అన్నారు. సరూర్నగర్ లో బిజెపి చేపట్టిన ప్రజాగోష, బిజెపి భరోసా శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్స్ డివిజన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మాటలకు, చేతలకు ఎక్కడ పొంతనలేదన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనను అంత మొందించి, బిజెపి పాలనను తీసుకువద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్, బిజెపి సీనియర్ నేత కొలన్ శంకర్ రెడ్డి , సుదర్శన్ శర్మ , రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్ , శక్తి కేంద్రం ఇంచార్జ్ నర్సింహారెడ్డి , బూత్ అధ్యక్షులు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 82**



ఎల్బీనగర్ ఫిబ్రవరి 22 (మనం న్యూస్) విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సరూర్ నగర్ లోని కూడా కాంప్లెక్స్ లో గల విద్యుత్ కార్యాలయం ముందు తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 82 ఆధ్వర్యంలో ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికుల యొక్క 29 డిమాండ్లు వాటి పరిష్కారం, పిఆర్సీను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, శ్రీకాంత్ రెడ్డి, పెద్దులు, శివారెడ్డి, రాజు, ప్రవీణ్, హరీశ్వర్ రెడ్డి, మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలలో పెండింగ్‌గా ఉన్న సోషల్ ఆడిట్ పేరాలను వెంటనే క్లియర్ చేయాలి



వికారాబాద్, ఫిబ్రవరి 22 ,మనం ప్రతినిధి: జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ ( సామాజిక తనిఖీ ) నివేదికలలో పెండింగ్ లో ఉన్న ఆడిట్ పేరాలలో ఎలాంటి పొరపాట్లు జరగనట్లయితే, అట్టి పేరాలను వెంటనే క్లియర్ చేయాలని పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని తన కార్యాలయం నుండి డైరెక్టర్ హనుమంతరావు తో కలిసి జిల్లా కలెక్టర్లు, డి ఆర్ డి ఓ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ, జిల్లాల వారిగా అన్ని గ్రామ పంచాయతీలలో పెండింగ్ గా ఉన్న సోషల్ ఆడిట్ పేరాలను వెంటనే క్లియర్ చేయాలని, ఇందులో ఏమైనా తప్పులు, అవకతవకలు జరిగినట్లయితే సంబంధిత సిబ్బందిపై తీవ్ర చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఇట్టి విషయంలో కచ్చితంగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కృష్ణన్, అడిషనల్ పీడీలు నర్సింలు, సెవెన్ నీల్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా దత్తత ధ్రువపత్రాలు



వికారాబాద్ ,ఫిబ్రవరి 22 ,మనం ప్రతినిధి : జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని చిన్న పిల్లల ఆలనా పాలన కేంద్రం శిశు గృహ ద్వారా వివిధ జిల్లాలకు చెందిన దంపతులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారికి పిల్లలను దత్తత ఇవ్వడం జరిగింది. బుధవారం దత్తత ధ్రువపత్రాలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి చేతుల మీదుగా దంపతులకు అందించడం జరిగింది. ఇందులో ఇద్దరు బాబులు, ఆరుగురు పాపాలు ఉన్నారు. కొత్తగా మెదక్ జిల్లాకు చెందిన దంపతులకు పాపను కలెక్టర్ చేతుల మీదుగా దత్తత ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలను బాగా చూసుకోవాలని అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి దత్తత తీసుకున్న వారి ఇండ్లను సందర్శించి పిల్లల బాగోలను చూసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి , బాల రక్ష భవన్ సమన్వయకర్త శ్రీలక్ష్మి' శిశు గృహ అధికారి శ్రీకాంత్ మరియు దత్తత తీసుకున్న తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నల్గొండ
### సూర్యాపేట-యాదాద్రి

## రాబోవు ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం కుప్పకూలటం ఖాయం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు..



బీబీనగర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రజలు సరైన బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపడం ఖాయమని బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు అన్నారు. బుధవారం మండలం లోని నెమురగొముల గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాగోస – బీజేపీ భరోసా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని, పాలనలో విఫలమైందని విమర్శించారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామాల్లో, బస్తీల్లో ప్రజలతో మమేకమై సమావేశాలు నిర్వహించి స్థానిక సమస్యలపై ప్రజల తరపున పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జీ శ్రీకాంత్, బూత్ అధ్యక్షుడు బాలరాజు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్, మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, సహ ఇంచార్జీలు రాజేందర్, వెంపటీ సుదర్శన్, డీకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్‌లో అంతర్జాతీయ కవలల దినోత్సవం



నల్లగొండ, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : నల్లగొండ పట్టణంలోని యాటకన్నా రెడ్డి కాలనీలో గల న్యూస్ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ కవలల దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఉన్న కవలలతో పాఠశాల చైర్మన్ గంట్ల అనంత రెడ్డి కేక్ కట్ చేయించి కవల దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ కవలలు రెండు రకాలుగా ఉంటారు, ఒకరిని పోలి ఒకరు ఉండటం. వేరు వేరు ఉండటం... మరియు తల్లిదండ్రులు వారి పేర్ల విషయంలో ఒకే అక్షరంతో ప్రారంభమయ్యే విధంగా చూస్తారని తెలిపారు. కవలలని పోల్చుకోవడం కూడా కష్టమని తెలిపారు. పాఠశాలలోని కవలలు ఆద్వి–ఆన్వి, ప్రణీతి– ప్రణవ్, కృతిన్ రెడ్డి –కుందన్ రెడ్డి, సాయి భార్గవి–సాయి కీర్తన లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ, ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి, స్పందన, కవిత, ఫాతిమా, పర్వత రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## జీవాల వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్



బీబీనగర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : గ్రామాలలో మేకలు, గొర్రెల అనారోగ్య బారిన పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటు చేస్తున్న ఉచిత నట్టల నివారణ వైద్య శిబిరాలను జీవాల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎంపీపీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిణి ఉష, డాక్టర్ శిరీష, గొర్రెల పెంపకందారుల అధ్యక్షుడు సోము రమేష్ యాదవ్, పర్వతం శ్రీశైలం యాదవ్, వీఎల్వో బుచ్చయ్య, సాయి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున డెయిరీ ఆధ్వర్యంలో నూతన వధూవరులకు ఆర్థిక సహాయం అందజేత



బీబీనగర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : మండలంలోని జంపల్లి గ్రామ పరిధిలోని చింతలబోడు తండాకు చెందిన రాము నాయక్ కూతురు వివాహ వేడుకకు తమ వంతు సహాయంగా బుధవారం నాగార్జున పాల డెయిరీ భువనగిరి సీసీ ఆధ్వర్యంలో రూ. 5వేల విలువైన కల్యాణలక్ష్మీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డెయిరీ సూపర్వైజర్ పర్షమోని అశోక్ మాట్లాడుతూ.. తమ కస్టమర్ల ప్రతి ఒక్క ఆడపిల్లల వివాహాలకు డెయిరీ యాజమాన్య ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మీ పేరిట నగదును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాటా ఎంట్రీ ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పంజాల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా చింతల జన్మదిన వేడుకలు




బీబీనగర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం టైగర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పంజాల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డికి ఖడ్గాన్ని అందజేసి, 100 కిలోల కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెండ ప్రవీణ్, తాళ్ల వెంకటేష్ గౌడ్, సామ ఇంద్రసేనారెడ్డి, పంజాల సదానంద గౌడ్, నేదునూరి ముఖేష్, ఉపేందర్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కొనసాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

● వైభవంగా ధ్వజారోహణ, భేరిపూజ



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): తెలంగాణ ప్రస్తుత పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు రెండవరోజు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం ధ్వజారోహణ భేరిపూజ, దేవతా ఆహ్వాన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం ఉదయం 8గంటలకు అగ్ని ప్రతిష్ట , ధ్వజారోహణ కార్యక్రమాలు పంచరాత్ర ఆగమ శాస్త్రనుసారం యజ్ఞాచార్యులు, అర్చకులు, పారాయణికులు ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

ధ్వజారోహణ ప్రత్యేకతలు...

వేద స్వరూపమైన గరుగ్మంతుని యొక్క చిత్రమును తెల్లని వస్త్రంపై చిత్రీకరించి మంత్రపూర్వకంగా వేడుకొనుచు ధ్వజమండపంను అలంకరించి బ్రహ్మోత్సవాలకు సకల దేవత కోటిని, ప్రాణకోటిని వేంచేయమని ఆహ్వానిస్తూ చేయు వైదిక ప్రక్రియయే ధ్వజారోహణం. గరుడ అల్వారులకు నివేదించిన ముగ్గదనాన్ని సంతానం లేనివారు ప్రసాదంగా స్వీకరించినా కలుగుతుందని ప్రసిద్ధి ఉన్నది. సమాజ శ్రేయస్సును వంశాభివృద్ధిని మొదలగు విశిష్టమైన ఫలితములు కలుగునని అర్థం.

**సాయంత్రం భేరిపూజ...**

శ్రీ స్వామివారి ఆలయంలో సాయంత్రం నిత్యారాధనల అనంతరం భేరిపూజ, దేవతావహనము ప్రారంభించబడును. ఈ వేడుకలకు యజ్ఞాచార్యులు భేరి ధ్వనిచే ఆయా రాగ తాళములతో స్తోత్ర పాఠంతో దేవతలను



ఆహ్వానించు ప్రక్రియయే భేరిపూజ, దేవతా ఆహ్వానము మంత్రపూర్వకంగా 33కోట్ల దేవతలు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి ఉత్సవంతం వరకు భక్తకోటికి అనుగ్రహించమని ఈ వేడుక నిర్వహించెదరు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎన్ గీతరెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త బి నరసింహమూర్తి, ప్రధానార్చకులు నల్లిందిగల్ నరసింహచార్యులు, ఉపకార్య నిర్వహణ అధికారులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఊక లారీతో జర జాగ్రత్త

● మండల కేంద్రంలో తప్పిన పెను ప్రమాదం

● పట్టింపు లేని అధికారులు

మునుగోడు, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : రోడ్డు పై ప్రయాణిస్తున్న ప్రజలు ఊక లారీలతో జర జాగ్రత్తగా ఉండకపోతే ప్రాణాలకు పెను ప్రమాదం వాటిలనుంది.మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో వరి ఊకతో వెళుతున్న లారీ ట్రాలీ ఆటోని ఢీ కొట్టిన ఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ వైపు నుండి చౌటుప్పల్ రోడ్డుకు వెళ్తున్న ఊక లారీ అంబేద్కర్ విగ్రహం పక్కన నిలిపి ఉన్న ట్రాలీ ఆటోని ఊకలారి కొంత దూరం ఈడ్చుకెళ్ళింది. దీంతో చుట్టుపక్కల వారు కేకులు వేయడంతో డ్రైవర్ లారీని నిలిపివేశాడు. దీంతో ప్రమాదం తప్పినట్లు అయింది పక్కనే ఉన్న బిర్యానీ సెంటర్ దాకా ఆటోను ఈడ్చుకు రావడంతో అక్కడున్నవారు ఒక్కసారిగా భయంతో పరుగులు తీశారు. ఆటోలో జనాలు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా లారీకి రెండు ప్రక్కల ఊక బస్తాలు నింపుకొని అధికలోడుతో ప్రయాణించడం వల్ల రోడ్డు మార్జిన్ కనపడక



వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్న అధికలోడు ఊక రవాణా వాహనాలపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వ్యవసాయ బావుల స్టార్టర్‌ల తొలగింపును రైతులు అడ్డుకోవాలి



ఆత్మకూర్(ఎస్), ఫిబ్రవరి 22 (మనం న్యూస్): వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇస్తామని అసెంబ్లీలో చెప్పిన ప్రభుత్వం పది గంటలు కూడా ఇవ్వడం లేదని, రైతులు వాడుతున్న ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించి రైతులను కష్టాలపాలు చేయాలని చూస్తుందని స్టార్టర్లు తొలగించడానికి వచ్చే అధికారులను రైతులు అడ్డుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోనికి నెట్టడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. రెండు పంటలకు కాళేశ్వరం ద్వారా నీళ్లు ఇస్తామని చెప్పి చెప్పుడు వారాబంధి పెడుతున్నారని బోర్‌ల ద్వారా పంట పొలాలను కాపాడుకోవడానికి రైతులు ప్రయత్నిస్తుంటే కరెంటు సక్రమంగా ఇవ్వకపోవడంతో పాటు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగిస్తున్నారన్నారు. ఇప్పటికే కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక రైతులు అవస్థలు పడుతున్నారని ఆటోమెటిక్ స్టార్టలను తొలగిస్తే రైతులు పనులను వదులుకొని బావుల వద్దనే కూర్చోవాలని అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. ప్రభుత్వం ఫసల్ బీమాను అమలు చేయాలని వ్యవసాయానికి 24గంటల కరెంటు అందించాలని ఎస్సారెస్పీ నీళ్లను వారాబంది పద్దతిలో కాకుండా రెండు పంటలకు ఇచ్చి పొలాలను కాపాడాలని ఆటోమెటిక్ సాటర్ల తొలగింపు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పందిరి రామిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎండి అస్లాం, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, చందు, మల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## కంటి చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాధించిన దేశంలోనే గొప్ప నాయకుడు సీఎం

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): ప్రతి మనిషికి కంటి చూపు అతి ముఖ్యమని ఎంపీపీ నెమ్మది బిక్షం అన్నారు. బుధవారం మండల పరిధిలోని భక్తలపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మాకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు శిబిరం కార్యక్రమాని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఓంకారం, కార్యదర్శి మునిర్, నిలల సతీష్, బిచ్చ, రవీందర్, నగవెల్లి, రాజేందర్, వాడపల్లి రాంబాబు, నాగయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాన్పుల అయ్యే విధంగా చూడాలి



తిరుమలగిరి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు అయ్యే విధంగా చూడాలని జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి కిరణ్ చెప్పారు. బుధవారం ఆరోగ్య కేంద్రాన్ని సబ్ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కిట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల వివరాలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సీహెచ్‌వో బిచ్చు నాయక్, రేణుక, రమాదేవి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందు పంపిణి



తిరుమలగిరి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మండలంలోని తాటిపాముల గ్రామంలో పశువైద్యశాల ఆధ్వర్యంలో గొర్రెలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏడి రవిప్రసాద్, డాక్టర్ రజిత, వెటర్నరీ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## దూపాడులో ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి భూమిపూజ



పెన్‌పహాడ్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మండల పరిధిలోని దుపాడు గ్రామములో నూతనముగా నిర్మాణం జరుగుతున్న శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీదుర్గా మల్లేశ్వరి, శ్రీ శివాలయం దేవాలయముల ముందు భాగములో శ్రీ అభయాంజనేయ స్వామి 27 అడుగుల భారీ విగ్రహ నిర్మాణానికి బుధవారం సర్పంచ్ బిట్టు నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో వేద పండితులు వాసు దేవచార్యులు వారి విష్య బృందం వేదమంత్రాలతో నాబి శిలావేసి గ్రామ ప్రజలతో బంగారం పగడం ముత్యం నవధాన్యాలు వేసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో నిర్మాణము జరుగుతున్న దేవాలయాలు జూన్ 7న ప్రారంభించడానికి వేద పండితులచే ముహోర్తం ఖరారు చేయడం జరిగిందన్నారు. 27 అడుగుల భారీ అభయ ఆంజనేయస్వామి విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేశారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



గరిడేపల్లి, ఫిబ్రవరి 22, మనంన్యూస్: మండల పరిధిలోని కల్మలచెర్వు ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం జరిగింది. ఈ సంరద్భంగా హుజూర్‌నగర్‌కు చెందిన ఓపెన్ ఐస్ సొసైటి స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో 100 మధ్యాహ్న భోజన ప్లేట్లను విద్యార్థులకు అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, వివిధ శాఖల అధికారులుగా వ్యవహరించడం చాలా బాగుందని, విద్యార్థులంతా ఉన్నత స్థితిలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు సులువ శ్రీను, రేణుక, విజయలక్ష్మీ, ఓపెన్ ఐస్ సొసైటి సభ్యులు కృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ బచ్చలకూరి శ్రీను, విద్యార్థినివిద్యారులు పాల్గొన్నారు.

## నట్టల నివారణతోనే జీవాల్లో ఎదుగుదల

● అన్నంపట్ల సర్పంచ్ బొక్క వసుమతి జైపాల్ రెడ్డి



బీబీనగర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : నట్టల నివారణతోనే మూగ జీవాల్లో ఎదుగుదల ఉంటుందని అన్నంపట్ల సర్పంచ్ బొక్క వసుమతి జైపాల్ రెడ్డి అన్నారు. గ్రామంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. గొర్రెలు, మేకల పెంపకం దారులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిణి ఉష, క్లస్టర్ వైద్యాధికారి శిరీష, సిబ్బంది శ్రీశైలం, బుచ్చయ్య, సిద్దులు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన జిట్ట బాలకృష్ణారెడ్డి



బీబీనగర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రియల్టర్ కాసుల ఆంజనేయులు గౌడ్ మేనకోడలు వివాహ మహోత్సవ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, నాయకులు సురకంటి జంగారెడ్డి, కాసుల సత్యనారాయణ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, రామసాని నివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లి ఎఫ్‌సీఐ గోడౌన్లో అగ్ని ప్రమాదం



కేతేపల్లి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): కేతేపల్లి మండలం గుడివాడ గ్రామ శివారులో ఎఫ్‌సీఐ గోడౌన్లో అగ్ని ప్రమాదం.సుమారు మూడు కోట్ల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు అంచన.ఘటన స్థలికి చేరి, మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది.ప్రమాదం గురించి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా శ్రీ అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



బీబీనగర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : మండలంలోని రహీంఖాన్ గూడెం గ్రామంలో గల శ్రీ అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి పింగల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచల ఫోరం మండల అధ్యక్షుడు మంచాల రవికుమార్, ఎంపీటీసీ భార్గవ్, ఉపసర్పంచ్ జంగయ్య, ఆలయ చైర్మన్ దండేబోయిన స్వామి యాదవ్, ధర్మకర్తలు, నాయకులు గూడూరు నరోత్తంరెడ్డి, పంజాల బాలరాజు గౌడ్, సురకంటి జంగారెడ్డి, టంటం జహంగీర్, తాళ్ల జంగయ్య, ఎలిమినేటి సుమన్ రెడ్డి, గన్నెబోయిన సత్యనారాయణ, మంచాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చిరుమర్తి లింగయ్య



చిట్యాల, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి, రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన పలు సిసి రోడ్లను ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మండల ఎంపీపీ కొలను సునీత, బీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



హుజూర్‌నగర్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: కోదాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో గర్భిణీ మహిళకు ఓ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా బుధవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పార సాయికు తెలుపగా తక్షణమే స్పందిచి డోనర్, ట్రస్ట్ ఫౌండర్ పినపారాళ్ల వంశీని హస్పిటల్ వద్దకు వెళ్ళి ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున మహిళకి రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు పారా సాయి, పినపరళ్ళ వంశీను అభినందించారు. ఈ సందర్భంగా రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

## కస్తూర్బా విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం



వీణవంక-ఫిబ్రవరి22 (మనంన్యూస్) : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలను పాఠశాల ప్రత్యేక అధికారిణి ఎలిగేటి లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ విద్యార్థినీలకు తెలుగు భాష గొప్పతనం తెలిపే పాటలు, జానపద నృత్యాలు, పద్య పఠనం పోటీలు, ఉపన్యాసం, కవుల పరిచయాలు, ఏకపాత్రాభినయం, కవితలు ఛందస్సు, అలంకారాలు, మొదలగు కార్యక్రమాలు ఏర్పాటు చేయగా విద్యార్థినీలందరూ ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. వివిధ కార్యక్రమాలలో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ బృందం విద్యార్థినీలు పాల్గొన్నారు.

## శ్రీవారి శాశ్వత కళ్యాణానికి నగదు అందజేత



వీణవంక-ఫిబ్రవరి22 (మనంన్యూస్) : మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో గల శ్రీ పద్మావతి.. శ్రీ గోదాసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం పాకాల లక్ష్మారెడ్డిరమాదేవిల కుమారుడు పాపిరెడ్డి స్వాతి దంపతుల కుమార్తె వామికకుఅన్నప్రాసన కార్యక్రమాన్ని అర్చకులు సంతోష్‌చార్యుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా తాము కోరుకున్న కోర్కెలు స్వామివారు తీర్చారని, శ్రీ వేంకటేశ్వరస్వామి శాశ్వత కళ్యాణానికి 100116రూపాయలను ఆలయానికి సమర్పించారు. మీ కుటుంబసభ్యులకు స్వామివారు ఎల్లప్పుడు ఆ యురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తూ ఆలయ కమిటీ తరుపున చైర్మన్ గాదె రమణారెడ్డి ధన్యవాదాలు తెలిపి వారికి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి శాలువాతో సన్మానించారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి



వీణవంక-ఫిబ్రవరి22 (మనం న్యూస్) : మండలంలోని కొండపాక గ్రామం నుండి అక్రమ ఇసుక రవాణా సాగిస్తున్నారని దానిని వెంటనే అరికట్టాలని తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు అన్నారు. బుధవారం వారు మండల కేంద్రంలో మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాతో భూగర్భజా లాలు అండుగంటిపోతాయని, రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని, రైతులు వేసిన పంటలు దెబ్బతింటున్నాయని పలుమార్లు రైతులు ఆయా గ్రామాల ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పొంతన లేని సమాధానం చెప్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు ఈ రోజు గ్రామాన్ని సందర్శించడం జరిగిందని, ఈ అక్రమ ఇసుకరవాణా, డంపింగ్ లపై జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మందాడిపల్లి సర్పంచ్‌కు పరామర్శ



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : మండలంలోని మాందాడిపల్లి గ్రామ సర్పంచ్ ఆరెపల్లి ఎల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి కుటుంబాన్ని బుధవారం టీఆర్ఎస్ యువ నాయకులు వొడితెల ప్రణవ్ పరామర్శించారు. ఈయన వెంట సింగిల్ విండో చైర్మన్ కౌరు సుగుణాకర్‌రెడ్డి, రాజ్‌కుమార్, కరుణాకర్, రాకేష్, సాయిక్రిష్ణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అబుల్ కలాం వర్ధంతి



కరీంనగర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మౌలానా అబుల్ కలాం ఆజాద్ 65వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అఖిల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ కాంగ్రెస్ నాయకలు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా దేశంలో అనేక రకాల సంస్కరణలను తీసుకువచ్చిన మహానేత అబుల్ కలాం అన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాల మేరకు నేడు విద్యావ్యవస్థ ఎదిగి ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా అభివృద్ధి చెందిందన్నారు. అబుల్ కలాం ఆజాద్ ఆశయాల మేరకు, ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడుచుకోవాలని పొన్నం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నాయకులు వైద్యుల అంజన్ కుమార్, మేనేని రోహిత్ రావు, సయ్యద్ కమురుద్దీన్, నిహాల్ అహ్మద్,శ్రావణ్ నాయక్, పులి అంజనేయులు గౌడ్, షబానా మహమ్మద్, హైమద్, ఇర్ఫాన్, హనీఫ్, వసీం, ఫిరోజ్, కరీం, బాలబద్రి శంకర్, బొబ్బిలి విక్టర్, సలీముద్దీన్, ఇన్నారెడ్డి, మన్నె జీవన్, శకుంతల, ముల్కల కవిత, సరస్వతి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## షీటీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు



కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : జిల్లాలోని వాంకిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు షీటీం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జి సునిత మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలపై హింస, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్‌ల గురించి అవగాహన కల్పించారు. హింస, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైంలకు గురి అయినట్లయితే షీ టీమ్ ను సంప్రదించాలని సూచించారు. అత్యవసర సమయంలో 100కు కాల్ చేయాలని, షీ టీం నంబరు 87126 70564లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్, ఉపాధ్యాయులు నిర్మల, ఆసిఫాబాద్ షి టీం సభ్యులు స్వప్న, శ్రీలతతో పాటు పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశత్వానికి వారసులు ఎంఐఎం నాయకులు

- ఓవైసీకి దమ్ముంటే కరీంనగర్ నుంచి పోటీ చేయాలి
- బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అప్సర్ పాషా



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : నాటి నిజాం రజాకర్ల నిరంకుశత్వానికి వారసులుగా ఎంఐఎం నాయకులు వ్యవహరిస్తున్నారని, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కంటే సొంత ఎజెండా, రాజకీయ లక్ష్యాలతో రాజకీయాలకు పాల్పడుతున్నారని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అప్సర్ పాషా విమర్శించారు. ఇటీవల ఆ పార్టీ నాయకులు కరీంనగర్‌లో చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనమన్నారు. ఓవైసీ సోదరులకు దమ్ముంటే కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీలో నిలవాలని సవాలు విసిరారు. బుధవారం కరీంనగర్‌లోని ప్రెసభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంఐఎం స్వార్ధ రాజకీయాల కోసం పాకులాడుతుంది తప్ప మైనార్టీల సంక్షేమం కోసం ఏనాడు ఆలోచన చేయలేదని విమర్శించారు. ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులొత్తే వారికోసం పాకులాడుతుందని, ఆ పార్టీ వల్ల మైనార్టీలకు చేకూరిన ప్రయోజనం ఏమీ లేదన్నారు. ఎంఐఎం నాయకులు అధికార పార్టీ అండదండలతో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మైనార్టీ వర్గాల సంక్షేమం కంటే ఎంఐఎం పార్టీ సంక్షేమం కోసమే ఆ పార్టీ నేతలు ఎక్కువగా ఆలోచిస్తారని, మైనార్టీ ఓట్లతో పబ్బం గడుపుకోవడం రాజకీయ అవసరాలు తీర్చుకోవడం తప్ప ముస్లిం సమాజానికి ఇన్నేళ్లుగా ఒరగబెట్టింది ఏమీ లేదని అప్సర్ పాషా ఆరోపించారు. కరీంనగర్ ఎంఐఎం నేతలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే విధంగా పలు వ్యాఖ్యలు చేయడంపై ఆయన మండిపడ్డారు. ఎంఐఎం నేతలు చట్టాలు అతిక్రమించేలా వ్యవహరించినా కెసిఆర్ సర్కార్ చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో ఆ పార్టీ శ్రేణులు మరింత రెచ్చిపోతున్నారని తెలిపారు. కరీంనగర్‌లో కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఎంఐఎం తన స్థాయిని మరిచి మాట్లాడుతుందని , ఆ పార్టీ నాయకులకు దమ్ముంటే రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ నుండి పోటీ చేయాలని, కార్పొరేషన్ లో అన్ని స్థానాలకు నుండి పోటీ చేయాలని ఆయన సవాలు విసిరారు. ఎంఐఎం నేతల మాటల గారెడిని మైనార్టీ సమాజం నమ్మే పరిస్థితి లేదన్నారు. కరీంనగ ర్‌లో తమకు తాము అతిగా ఊహించుకుంటున్న ఎంఐఎం నేతలకు కర్రు కాల్చి వాతపెట్టే సమయం త్వరలోనే వస్తుందన్నారు. మైనార్టీలను సంఘటితపరిచి ఎంఐఎం చేస్తున్న మోసాలను వివరిస్తూ కరీంనగర్ నుండి ఎంఐఎం పార్టీని తరిమి కొట్టడానికి బిజెపి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మీర్ యాకూబ్ అలి, మొహమ్మద్ మజీబ్, బిజెపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ సమీ పర్వేజ్, నాయకులు బల్బీర్ సింగ్, ఈయనత్ అలీ, మొహమ్మద్ సమీ, హఫీజ్, సాబీర్, అహ్మద్, ఫయాజ్, అల్తాఫ్, షహజాద్, సైద్, అయ్యుబ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీతో పాటు ప్రజా సంఘాల బలోపేతమే లక్ష్యం

- సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : సిపిఐతో పాటు దాని అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల బలోపేతమే లక్ష్యంగా పనిచేయడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి తెలిపారు. బుధవారం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్యలను గాలికి వదిలేశాయని, ప్రజాస్వామ్య వ్యవస్థలో బూర్జువా పార్టీలు రాజకీయాలను కలుషితం చేస్తున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక మాయమాటలు చెప్పి, తీరా గెలిచాక ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారదత్తమ్ చేయడంతో పాటు ఉన్నత వర్గాలకు కొమ్ముకాస్తూ పేదలను విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజలను పట్టించుకోవడం లేదని, అనేక సమస్యలు పరిష్కరానికి నోచుకోవడం లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని వెంకటస్వామి ఆరోపించారు. గురువారం కరీంనగర్‌లోని రెవెన్యూ గార్డెన్‌లో జరగనున్న కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల ఉమ్మడి జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై మొట్ట మొదటి సారిగా కరీంనగర్‌కు వస్తున్న సాంబశివరావుకు ఘనంగా స్వాగతం పలికేందుకు 300 బైక్‌లతో అల్గునూర్ నుండి భారీ ర్యాలీ నిర్వహించన్నుట్లు, కమాన్ చౌరస్తా వద్ద మహిళలు ఘనంగా స్వాగతం పలకనున్నారని ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లా జనరల్ బాడీ సమావేశంలో పార్టీతో పాటు ప్రజా సంఘాల బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలకు కూనంనేని, చాడలు దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యాడ సృజన్ కుమార్, బోయిని అశోక్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కిన్నెర మల్లవ్వ, నాయకులు బోనగిరి మహేందర్, నలువాల సదానందం, మచ్చ రమేష్, కొట్టే అంజలి, ఉట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీమంతోత్సవాలు

తిమ్మాపూర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం గ్రామంలోని 25 మంది గర్భిణీలకు ఘనంగా శ్రీమంతోత్సవాన్ని ప్రియాంక స్వామి ఆర్థిక సహాయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొంత శ్రీనివాస్, మండల అధ్యక్షురాలు కేతిరెడ్డి వనిత-దేవేందర్ రెడ్డి, కరీంనగర్ డి.డబ్ల్యు.ఓ సబితా, గ్రామ సర్పంచ్ బొజ్జ తిరుపతిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు రమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ఐసిపిఎస్ రమేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రవీందర్ రెడ్డి, ఏఎన్ఎం తిరుమల, వార్డుసభ్యులు, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీలు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎం మార్ట్‌లో విద్యుత్ షాక్‌తో కార్మికుని మృతి



కరీంనగర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : నగరంలోని శ్రీశైల మల్లికార్జున మార్టులో విద్యుత్ షాక్‌కు గురై కార్మికుడు మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. మృతుని బంధువులు కథనం మేరకు.. నగరంలోని జ్యోతినగర్ ప్రాంతంలో ఉన్న శ్రీశైల మల్లికార్జున మార్టులో బీహార్ రాష్ట్రానికి చెందిన అర్జున్ అనే యువకుడు పని చేస్తున్నాడు. బుధవారం విధుల కు హాజరైన యువకుడు రోజువారీ పనుల్లో భాగంగా దుకాణం ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృత్యువాతపడ్డాడు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని తమకు న్యాయం చేయాలని దుకాణం ముందు ఆందోళనకు దిగారు.

## జాతీయస్థాయి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



కొత్తపల్లి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : జాతీయ స్థాయి భారత్ భాష భూషణ్ అవార్డు పొందిన ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్, కవి, సాహితీ వేత్త కల్వకుంట్ల రామకృష్ణను కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్ డాక్టర్ ఫాతిమారెడ్డి ఘనంగా సన్మానించారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ఆయనతో పాటు పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది రామకృష్ణను సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాళ్లు ఎ.భార్గవ్, వి.నిరంజన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

కొత్తపల్లి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : కరీంనగర్ రూరల్ మండలం ముగ్దుంపూర్ నుండి ఎల్లబోతారం మీదుగా నగునూరు రోడ్డు నిర్మాణం పనుల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోన్న కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టాలని కోరుతూ బండి మల్లన్న యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం కలెక్టర్ కర్ణన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మల్లన్న యాదవ్ మాట్లాడుతూ నక్షలోని డిజైన్ మార్చిన కాంట్రాక్టర్ పలు అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అవకతవకలపై ఆధారాలతో సహా వివరాలను కలెక్టర్‌కు అందించినట్లు తెలిపారు. గ్రామంలో హరితహారం కింద పోసిన ఎర్రమట్టిని కూడా కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం పనులకు వినియోగిస్తున్నాడని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ తీరుపై సమగ్ర విచారణ జరిపి బిల్లులు నిలిపివేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయితీ కార్మికులు, సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిలుకూరి వాసుదేవరెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు 13 వందల మంది గ్రామ పంచాయితీ కార్మికులు పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, వాటర్ సప్లయి, కారోబార్, బిల్ కలెక్టర్లు, ఆఫీస్ నిర్వహణ తదితర పనులు నిర్వహిస్తున్నారని, వీరిలో అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు చెందిన పేదలే ఉన్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి నేడు తెలంగాణ వచ్చిన తర్వాత కూడా వీరంతా నిరాదరణకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం సుదీర్ఘకాలంగా పోరాడుతున్నా ప్రభుత్వం పట్టింపులేని ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోతూ వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం సాగిస్తామని వాసుదేవరెడ్డి హెచ్చరించారు.

## ఎల్ ఓసిని అందించిన ఓరుగంటి ఆనంద్

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన దోనపాటి వరలక్ష్మీ అనే మహిళ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఆమె వైద్య ఖర్చుల కొరకు లక్షా యాభై వేల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ అందించారు. బుధవారం ఆస్పత్రికి వెళ్లిన ఆయన బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎల్ ఓసి అందజేసి, వరలక్ష్మి ఆరోగ్య పరిస్థితులను గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఓరుగంటి యువసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పెద్దపల్లి

## దళితబంధు రెండవ విడత వేగవంతం చేయాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాహెబ్‌హుస్సేన్



వీణవంక-ఫిబ్రవరి 22 (మనంన్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అందించే దళితబంధు రెండవ విడతను వేగవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి. సాహెబ్‌హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం దళితబంధు పథకాన్ని అమలు చేయడానికి పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఎంచుకుందని కానీ మినీడైయిరి, రిటైల్‌షాపులు యూనిట్స్ లబ్దిదారులకు మాత్రం ప్రభుత్వం 50శాతం నిధులు మాత్రమే మంజూరుచేయడం జరిగిందని గుర్తు చేశారు. పూర్తిస్థాయిలో దళితబంధు డబ్బులు రాక షాపులు నిర్వహించుకుంటున్న లబ్ధిదారులు అరకొర సరుకులతో వ్యాపారాలు నడపలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. క్లస్టర్ అధికారులు లబ్దిదారులను రెండవ విడతకు ఎంపిక చేయడానికి వారి మొదటి విడతకు సంబంధించిన పూర్తి వివరాలను దళితబంధు యాప్‌లో నమోదు చేసినప్పటికి నెలలు గడుస్తున్న అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిడిఓ కార్యాలయం చుట్టూ లబ్ధిదారులు చెప్పులరిగేలా తిరుగుతున్నా రెండవ విడతపై ఎలాంటి సమాచారం లేకపోవడంతో వారు వాపోతున్నారని, దళితబంధును క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి అధికారుల నుండి నిస్సహాయత స్పష్టమవుతుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం దళితబంధు పథకంపై దృష్టిసారించి వెంటనే రెండవ విడతను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- తెలంగాణ అకాడమి ఫోర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీకాంత్ సింహ



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి22 (మనం న్యూస్) : విద్యార్థులు నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ అకాడమి ఫోర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీకాంత్ సింహ అన్నారు. బుధవారం మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే పట్టుదల, కృషి ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి కంప్యూటర్ సైన్స్‌లో వస్తున్న మార్పులను తెలుసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విభాగాల్లో సాంకేతిక వృద్ధి సమాజ శ్రేయస్సుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు టాస్క్ ద్వారా మెరుగైన నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కెప్టెన్ కె.రవీంద్రబాబు, అధ్యాపక సమన్వయకర్త పవన్‌కుమార్, సంజీవరాజు, రిజిస్ట్రార్ పి.వెంకటయ్య, వివిధ విభాగాధిపతులు తదితరులు ఉన్నారు.

## దళితుడైనందుకే సాయన్నకు అధికారిక అంత్యక్రియలు నిర్వహించలేదు

- టిడిపి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి సత్యం

కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే సాయన్న దళితుడనే చిన్నచూపుతోనే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా అంత్యక్రియలు నిర్వహించలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక మాజీ కార్యదర్శి దామెర సత్యం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దళిత నేత సాయన్న మరణిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలను హింసించిన నిజామ్ రాజు వారసుడు ఎక్కడో చనిపోతే తెలంగాణకు రప్పించి అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించిన కెసిఆర్ ప్రభుత్వం, సాయన్న విషయంలో చిన్నచూపు చూడడం బాధాకరమని తెలిపారు. దళితుడు అయిన సాయన్న విషయంలో వివక్ష చూపడం సరికాదని, గత ఎనిమిది సంవత్సరాలుగా పేద బహుజన వర్గాలను బిఆర్ఎస్ ప్రభుత్వం అడుగడుగునా వంచిస్తుందని విమర్శించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సాయన్నకు అధికారికంగా అంతక్రియలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? టిఆర్ఎస్ ప్రభుత్వానికి దళితులు అంటే గౌరవం లేదా..?అని ఆయన ప్రశ్నించారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, దళిత బందు, దళితులకు ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చకుండా అడుగడుగునా దళితులను అణగదొక్కుతున్నారని సత్యం ఆరోపించారు. ఇది తెలంగాణ దళిత జాతికి జరిగిన అవమానమని, దళితుల పట్ల కెసిఆర్ మొదటి నుంచి అవమాన కర రీతిలో వ్యవహరిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లతో.. నిరుపేదల తల్లిదండ్రులకు అండగా కెసిఆర్

- ఎమ్మెల్యే ఆత్రం సక్కు



సిర్పూర్ యూ, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఎంతో మంది నిరుపేద తల్లిదండ్రులకు అండగా కెసిఆర్ నిలుస్తున్నారని ఆసిఫాబాద్ శాసనసభ్యులు ఆత్రం సక్కు పేర్కొన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యూ మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అనేక పథకాలను అమలుచేస్తోందన్నారు. ఫించన్లతో పాటు రైతు బంధు, దళిత బంధు అందించడంతో పాటు వ్యవసాయంతో పాటు ఇతర రంగాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వం అమలుచేస్తోన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గేడం భాగ్యలక్ష్మి, జిల్లా గ్రంథాలయం చైర్మన్ కనక యాదోరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవత్‌రావు, వైస్ ఎంపిపి ఆత్రం ప్రకాష్, ఎంపిడిఓ, తహసీల్దార్, మండలంలోని ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్
### నారాయణపేట-వనపర్తి

# డబ్బుల ఆశ చూపి మహిళల నగ్న ఫోటోలు



జడ్చర్ల, ఫిబ్రవరి 22, మనం న్యూస్: హైదరాబాద్‌లో బాబా ఉన్నాడని మీ జాతకంతో కోట్ల రూపాయలు సంపాదించ వచ్చునని ఇంటి దగ్గర ఒంటరిగా ఉన్న మహిళలకు ఆశ చూపి కొలతల పేరుతో నగ్నంగా ఫోటోలు తీసి వ్యభిచార రంగంలోకి దింపుతున్న ఒక గ్యాంగ్ జడ్చర్ల పట్టణంలో హల్చల్ చేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది... పోలీసులు స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 18వ తేదీ పాత బజార్ లోని ఓ మహిళ ఇంటి దగ్గర ఒక వ్యక్తి నీకు దేవుడు కరుణిస్తాడని నీ ఫోటోలు బాబాకు పంపిస్తే కోటి రూపాయలు వస్తాయని మాయమాటలు చెప్పి తలపై చేతిపెట్టగా ఆమె కళ్ళు తిరిగి కిందపడిపోయిందని ఆ వ్యక్తి ఆమె వంటిపై ఉన్న వస్త్రాలు తొలగించి నగ్న ఫోటోలు తీసి వేరే వాళ్లకు పంపినట్లు దింతో ఆ మహిళ గొడవ చేసి పోలీసులకు పిర్యాదు చేయడంతో తీగ లాగితే డొంక కదిలింది. పోలీసులు విచారణ చేపడితే ఒకగ్యాంగ్ మహిళలకు డబ్బుల వల వేసి నగ్న ఫోటోలు తీసి అశ్లీలతగా చేస్తున్నట్లు గుర్తించారు. ముందుగా ఈ గ్యాంగ్ గ్రామాలలో మహిళలకు మీకు హైదరాబాద్ లో ఒక గురువు (బాబా) ఉన్నారని ఆయన మీ వంటి కొలతలు ఫోటోలు తీసి పంపిస్తే జాతకం చూసి అన్ని బాగుంటే మీరు వెళ్లి బాబాను శరీరకంగా కలిస్తే కోటి రూపాయలు కురుస్తాయని నమ్మబలుకుతారు. దింతో మహిళలు కొందరు వీరి మాటలు నమ్మి తమ శరీర కొలతలు ఇవ్వడంతో పాటు నగ్నంగా ఫోటోలు దిగుతున్నట్లు తెలిసింది. ఇటీవల గ్యాంగ్ లో ఒకరు డీల్ చేసిన మహిళ మరో వ్యక్తికి ఫోటోలు ఇవ్వడంతో ఇదంతా బయటికి వచ్చినట్లు కొందరు పేర్కొంటున్నారు. పోలీసులు విచారణ వేగవంతం చేయడంతో న్యూడ్ గ్యాంగ్ లో సభ్యులు గా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# యాంటిహ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ మరియు సురక్ష పోలీసు కళాబృందం వారిచె సామాజిక అవగాహన కార్యక్రమం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: జిల్లా ఎస్.పి కె.నరసింహ ఆదేశాల మేరకు మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాల, సారికా టౌన్ షిప్, అమిస్తాపూర్ గ్రామము భూత్పూర్ మండలం, మహబుబ్ నగర్ జిల్లా నందు యాంటిహ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ మరియు సురక్ష పోలీసు కళాబృందం వారిచె సామాజిక అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. దాదాపు 250 మంది విద్యార్థినీలకు అక్రమ రవాణా, ఫోక్సొ యాక్ట్ 2012, కిడ్నప్, ఇల్లీగల్ అడాప్షన్, అవయవాలు అమ్మకం, బాల్యవివాహాలు, ఆర్గనైజ్డ్ బెగ్గింగ్, మైనర్ అమ్మాయిలు ప్రేమ అనే ఆకర్షణకు లోనై తమ జీవితాలను ఏ విధంగా నాశనం చేసుకుంటున్నారు అనే పలు విషయాలపై అవగాహన కల్పించి వాటికి సంబంధించిన హెల్ప్ లైన్ నెంబర్లు (చైల్ లైన్ -1098, డయల్-100 మరియు సైబర్ క్రిమ్ 1930) ను కూడా అందరికీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏహెచ్‌టీయు, డబ్ల్యూఎస్ఐ, శైలజ, భూత్పూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్కూలు అధ్యాపకులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో స్టిక్కర్లను తొలగించిడాం దారుణం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి భరోసా నింపేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం సందర్భంగా ఇంటి యజమానులతో చర్చించి వారి గోడలకు కార్యక్రమా స్టిక్కర్ అతికించడం జరుగుతుందని అధికారులు ఎమ్మెల్యే ఆదేశాలతో ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల కోడు ఉందని వాటిని తొలగించడం దారుణమని దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్దన్ రెడ్డి తెలిపారు బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ గుర్తు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉండదని ఎన్నికల కోడ్ కు సంబంధం లేకుండానే తమ కార్యక్రమం తమ స్టిక్కర్ ఉందని తెలిపారు. ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా పనిచేసిన తనకు ఎన్నికల నియమ నిబంధనలు తెలుసుకొని అధికారులు ఎవరి ఫిర్యాదు మేరకు తొలగించారు స్పష్టం చేయాలని ఎన్నికల కమిషన్ సంప్రదించి తొలగిస్తే బాగుండేదని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల ప్రజలలో ప్రభుత్వ ఉనికి కోల్పోయి ఇలాంటి చర్యలకు పూనుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ సహించదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పాఠశాలల నిర్మాణాలు రహదారుల ఏర్పాటు విద్యుత్ సబ్ స్టేషన్లు ఆరోగ్యశ్రీ 108 అంబులెన్సులు ఫీజు రియంబర్స్మెంట్ పెన్షన్ల మంజూరు పై ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. పార్టీ పేరు తెలంగాణ ద్రోహిగా మిగిలారని కృష్ణ గోదావరి నది జలాల వినియోగంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు ఈ సమావేశంలో అర్థం రవి నారాయణ గౌడ్ పాండు వెంకటేష్ అర్జునయ్య వాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాడెల్ స్పోర్ట్స్/ వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ప్రవేశంనకు ఎంపీక ప్రక్రియ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా 2023-24 విద్యా సంవత్సరంనకు మాడెల్ స్పోర్ట్స్ పాఠశాలలో/వాటర్ స్పోర్ట్స్ అకాడమీ (క్రీడా పాఠశాల) నందు 5వ తరగతిలో ప్రవేశంనకు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గిరిజన బాల బాలికల నుండి దరఖాస్తులు కోరడం జరిగిందని జిల్లా గిరిజన అధికారి తెలిపారు. అభ్యర్థులు 31.8.2023 నాటికి 9 నుండి 11 సంవత్సరాల లోపు ఉండాలి . వివిధ రకాల క్రీడల యందు బాల బాలికలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశంనకు గాను విద్యార్థిని, విద్యార్థులు ఎత్తు, బరువు, స్టాండింగ్, బాడ్ జంప్, సర్జికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 30 మీ ఫ్లయింగ్ స్టార్ట్, ఫ్లెక్సిబిలిటీ, 800 మీ పరుగు పందెం పోటీలు నిర్వహించబడును. ప్రతిభ ఆధారంగా 5వ తరగతిలో 20 బాలికలకు, 20 మంది బాలురకు ప్రవేశాలు కల్పించబడునని తెలిపారు. ఈ మాడల్ స్పోర్ట్స్ పాఠశాల నందు శిక్షణ పొందు బాల బాలికలకు విద్యతో పాటు ప్రత్యేకమైన ఆహారం, వసతి, స్పోర్ట్స్, దుస్తులు, షూస్, ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి ఎంపీకలను 28.2023 రోజున జిల్లా క్రీడా ప్రాంగణం, బస్టాండ్ దగ్గర మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం నందు జరుగునని తెలిపారు. దుది ఎంపికలు 17.3.2023వ రోజున హైదరాబాద్ నందు జరుగును. కావున ఆసక్తి కలిగిన అన్ని యజమాన్యాలలోని ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న గిరిజన బాల బాలికలు కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ ( గ్రామీణ ప్రాంతం వారికి 1,50,000, పట్టణ ప్రాంతం వారికి 2,00,000 రెండు పాస్ పోర్ట్ సైజ్ పోటోలు, బోనఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్ సర్టిఫికేట్ పత్రులతో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, రూమ్ నె.123 ఉమ్మడి జిల్లా కార్యాయముల సముదాయం, పాల్గొండ గ్రామం మహబూబ్‌నగర్ వారి కార్యాలయం నందు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

# దళితబంధు యూనిట్లు నూటికి నూరు శాతం గ్రౌండ్ కావాలి

- ఉపాధి హామీ క్రింద ఎక్కువ మంది కూలీలను నమోదు చేయాలి
- వైకుంఠదామాలు, వర్మి కంపోస్ట్ షెడ్లు పూర్తి ఉపయోగంలోకి తేవాలి
- జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఆదేశం



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 22,మనం న్యూస్: మంజూరైన దళిత బంధు యూనిట్లన్నీ నూటికి నూరు శాతం గ్రౌండ్ కావాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. బుధవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. దళిత బంధు కింద జిల్లాలో 316 యూనిట్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 308 గ్రాండ్ అయ్యాయని, తక్కిన యూనిట్లు సైతం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు వెంటనే గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. మంజూరైన దళిత బంధు యూనిట్లను ఎం పి డి ఓ లు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని చెప్పారు. విజయవంతంగా నడుస్తున్న దళిత బంధు బంధు యూనిట్లపై మండలానికి 2 చొప్పున విజయగాధలను వారంలోపు సమర్పించాలని తెలిపారు. దళిత బంధు క్రింద కొత్త రకమైన యూనిట్లు ఇచ్చే విషయమై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ మంది కూలీలు నమోదు అయ్యేలా చూడాలని ,ఇప్పుడు ఎలాంటి వ్యవసాయ సీజన్ లేనందున ప్రతి గ్రామంలో కనీసం 50 మంది కూలీలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ,సరాసరి కూలీల సంఖ్యను పెంపొందించాలని అన్నారు. గ్రామం వారీగా పని చేస్తున్న కూలీలు, వారి వివరాలను తెలుసుకోవడంతో పాటు కూలీలు వస్తున్న గ్రామాలపై ఎక్కువ దృష్టి సారించి వారంలో రెండు సార్లు సంబంధిత ఫీల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, సీసీలతో సమీక్షించాలని ఎంపిడిఓలను ఆదేశించారు. ముఖ్యంగా పెద్ద మండలాలలో కూలీల సంఖ్యను పెంచే విషయంపై ఎక్కువ దృష్టి సారించాలని చెప్పారు. తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలలో భాగంగా 665 కు గాను, ఇప్పటివరకు 335 ఏర్పాటు చేయటం జరిగిందని, తక్కిన వాటికి గ్రామంలో కామన్ ఏరియా, పబ్లిక్ హై స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం ఎక్కడైనా వీటిని ఏర్పాటు చేయాలని, దీనివల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని, ఇది గ్రామస్తులు ఉదయం ,సాయంత్రం ఆడుకునేందుకు అనువుగా ఉంటుందని అన్నారు. గ్రామాలలో వైకుంఠధామాలు పూర్తిగా వినియోగంలో ఉండేలా చూడాలని ,వాటికి సంబంధించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా సెగ్రిగేషన్ షెడ్లపై కలెక్టర్ సమీక్షిస్తూ వాటి వినియోగం, అదేవిధంగా ఇప్పటివరకు ఎంత ఎరువు తయారు చేసింది,ఎరువు అమ్మడం ద్వారా వచ్చిన ఆదాయం,తదితర వివరాలను సమర్పించాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు, బృహథ్ పల్లె ప్రకృతి వనాలలో నాటిన మొక్కలు, బతికిన మొక్కలు, రైతు సాధించాలని, రానున్న సంవత్సరం నాటనున్న మొక్కలకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, వేసవిలో మొక్కలు ఎండిపోకుండా సరైన విధంగా నీరు అందించడం, సంరక్షించడంపై దృష్టి పెట్టాలని అన్నారు.

# రాష్ట్ర కమిటీ ఏకపక్ష నియామకాన్ని ఆమోదించం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: టీయూడబ్ల్యూజేహెచ్-143 యూనియన్ నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీని ఏకపక్షంగా నియమించి ప్రకటించడాన్ని ఆమోదించేది లేదని నాగర్ కర్నూల్ జిల్లా టీయూడబ్ల్యూజే హెచ్-143 సీనియర్ నాయకులు వెల్లడించారు. జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు చందు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీలో తాను పని చేస్తున్నప్పటికీ తనకు ఎలాంటి సమాచారం లేకుండా నాగర్ కర్నూల్ జిల్లా కమిటీని ఏకపక్షంగా ప్రకటించారని విమర్శించారు. జిల్లాలోని ప్రధానమైన, సీనియర్ జర్నలిస్టులను కూడా సంప్రదించలేదన్నారు. అందరి ఏకాభిప్రాయంతో, అందరి సమక్షంలో ప్రకటిస్తే బాగుండేదన్నారు. ఎవరికీ చెప్పకుండా వాట్సాప్ గ్రూప్లో మాత్రమే కమిటీ ఎన్నికకు సంబంధించిన మెసేజ్లు ఎందుకు పెట్టారో రాష్ట్ర నాయకత్వాన్ని ప్రశ్నించనున్నట్లు వెల్లడించారు. వారు ఏం న్యాయం చేస్తారో పరిశీలించి ఆ మేరకు చర్చించనున్నట్లు వెల్లడించారు. అందరూ కలిసికట్టుగా ఉండి యూనియన్ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడి నిర్ణయం తీసుకుందామన్నారు.యూడబ్ల్యూజేహెచ్-143 కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు నాగ శేషయ్య మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో పని చేస్తు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానన్నారు. నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక ఏకాభిప్రాయం లేకుండా చేసి ప్రకటించారన్నారు. రాష్ట్ర నాయకుడుగా చెప్పుకునే వ్యక్తి తన ఇష్టానుసారంగా, వాళ్ల చెప్పు చేతల్లో ఉన్నవారిని జిల్లా కమిటీగా ఎంపిక చేసి జాబితా రూపొందించారన్నారు. రాష్ట్ర యూనియన్‌కు పంపించి ఆమోదింపచేశారన్నారు. దీంతో జిల్లాలోని మిగతా సీనియర్ జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఫిబ్రవరి 7న జిల్లా కేంద్రంలో జరిగిన మహాసభల్లో ఏకపక్ష కమిటీకి వ్యతిరేకత రావడంతో ఓటింగ్ నిర్వహిద్దామని చెప్పిన రాష్ట్ర నాయకత్వం నియోజకవర్గాల ఇన్చార్జిల అభిప్రాయం కూడా తీసుకోకుండా, దొడ్డి దారిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక చేశారని తెలిపారు. యూనియన్ రాష్ట్ర అధిష్టానం అధ్యక్ష, కార్యదర్శులు స్పందించి అందరి ఏకాభిప్రాయం తోటి కొత్త కమిటీ వేయాలని లేకుంటే భవిష్యత్తు ప్రణాళిక రూపొందించేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సీనియర్ జర్నలిస్టులతో సమావేశమై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. సంఘం అధిష్టానానికి తాము ఇచ్చే చివరి సంకేతం ఇదే అన్నారు. ఎన్నికలు నిర్వహిస్తే అందరికీ ఆమోదయోగ్యమైన కమిటీ ఏర్పాటు జరుగుతుందన్నారు. ఎన్నికలు నిర్వహిస్తే పాల్గొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు పుట్టపాగ వెంకటస్వామి, మొహమ్మద్ దర్వేష్, శ్రీనివాసరెడ్డి, దిలీప్, లాలయ్య, మల్లేష్, ప్రదీప్, గురు బ్రహ్మం, కరుణాకర్, సురేష్, రమణ, రవీందర్, శ్రీనివాసులు, రామకృష్ణ, జహంగీర్, గోపి, నరేష్, మురళి, రాంబాబు, జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుంచి వివిధ మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం సేకరణకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు

## - అదనపు కలెక్టర్ ఎస్. మోతిలాల్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లాలో రైతులు ఎండాకాలంలో పండించిన వరి ధాన్యాన్ని ఈ ఏడాది ఏప్రిల్ నెల నుండి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నాగర్ కర్నూల్ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో సహకార, మార్కెటింగ్, వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులు మిల్లర్లతో జిల్లా వరి కొనుగోలు కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు 1 లక్ష 33 వేల ఎకరాల్లో ఎండాకాలం వరి సాగు చేయడం జరిగిందని, వ్యవసాయ అధికారుల అంచనా ప్రకారం 3 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసే లక్ష్యంగా జిల్లాలో వరి కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇందుకు జిల్లా వ్యాప్తంగా 233 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనేలా ప్రణాళికలు సిద్ధం సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 215 కొనుగోలు కేంద్రాలు, ఐకెపి ద్వారా 15 కొనుగోలు కేంద్రాలు మెప్మా ద్వారా మూడు కొనుగోలు కేంద్రాలు అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయాలని సూచించారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే వారి ధాన్యంలో తేమశాతం 14 మించకుండా తీసుకురావాలన్నారు. రైతులు తమ కల్లాల్లోని వారిని మంచిగా ఆరబెట్టుకుని తీసుకురావాలన్నారు. ఏ గ్రేడు ధాన్యం రూ.2060, బీ గ్రేడ్ ధాన్యం రూ.2040గా ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందన్నారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన పరికరాలు, తూకం మిషన్లు, టార్పాలిన్ కవర్లు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇప్పటికే 53 లక్షల గన్ని బ్యాగులు జిల్లాలో 60% గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగిలిన 33 లక్షల గన్ని బ్యాగులను సమకూర్చుతామని తెలిపారు. జిల్లాలో నాలుగు గోదాములు 109 మిల్లులు ఉన్నాయని, ఎవరైతే మిల్లర్లు ఎఫ్ సి ఐ కి సీఎంఆర్ బియ్యాన్ని 100% అందజేశారో వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారిని అందించాలన్నారు. ఎవరైతే మిల్లర్లు సీఎంఆర్ అందించడంలో విఫ్లమయ్యారు వారికి వడ్లను అందించకూడదని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు లారీల ద్వారా తరలించేందుకు జిల్లాలో 4 ఏజెన్సీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఒక్కో ఏజెన్సీకి 25 లారీలు అందుబాటులో ఉన్నాయని ఎక్కడైనా సమస్యలు తలెత్తితే ఆర్టీవో ద్వారా వాహనాలు ఏర్పాటు ఎంపిక చేసిన మిల్లులకే వరి ధాన్యం తరలించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేలా జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మిల్లర్లు తమ సొంత వాహనాల్లో వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి వీలు లేదన్నారు. అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రాథమిక సహకార అధికారి పత్యా నాయక్, సివిల్ సప్లై డిఎం బాలాజ్, మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు, కార్యదర్శి రవి, ట్రెజరర్ నవీన్ కుమార్, ఎడి వ్యవసాయ కనకరాజు, మెప్మా మేనేజర్ రాజేష్, డి ఆర్ డి ఏ మార్కెటింగ్ సివిల్ సప్లై తదితర శాఖల అధికారులు మిల్లర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## నాగర్‌కర్నూల్
### గద్వాల-కల్వకుర్తి

# 25న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంను 25.2.2023 ఉదయం 10.30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ మహబూబ్‌నగర్ సమావేశ మందిరం నందు నిర్వహించుటకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి తెలియజేశారు. కావున గౌరవ సభ్యులు 25.2.2023 ఉదయం 10.30 గంటలకు సకాలంలో విచ్చేసి సమావేశం నందు పాల్గొనుటకు కోరనైనదని, జిల్లా అధికారులందరు వారి శాఖపరమైన తాజా నివేదికలతో సమావేశంకు హాజరు కావాలని కోరారు.

# పప్పుశనగను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి



అలంపూర్, ఫిబ్రవరి 22 (మనం. న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సాగు చేసిన పప్పుశనగను ప్రభుత్వమే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జోగుళాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు జి.కె. ఈదన్న డిమాండ్ చేశారు. అలంపూర్ నియోజకవర్గంలోని క్యాతూర్ గ్రామంలో ఆయన రైతులతో కలిసి బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. గద్వాల జిల్లాలో రైతులు పండించిన మొత్తం పప్పుశనగ పంటను మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎకరాకు కేవలం 5క్వింటాళ్లా 20 కేజీలు మాత్రమే కొనుగులో చేస్తామని చెప్పడంతో రైతులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది వాతావరణం అనుకూలించి ఎకరాకు 8 నుండి 11 క్వింటాళ్ల వర కు పప్పుశనగ దిగుబడి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం 5 క్వింటాళ్లా 20 కిలోలు మాత్రమే కొనుగోలు చేయకుండా వచ్చి పంట మొత్తాన్ని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఎని ఎడల రైతులను సమీకరించి ప్రతి గింజను కొనే వరకు ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. సమావేశంలో రైతులు సత్యంరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహ్మ, షేక్ హుస్సెన్, సుధాకర్, హరి తదితర రైతులు పాల్గొన్నారు.

# కనీస వేతనాలు అమలు చేయాలి

అలంపూర్, ఫిబ్రవరి 22 (మనం. న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి. నర్సింహ్మ, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి ఎమేలమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని సిఐటియు మండల కన్వీనింగ్ కమిటీ సమావేశాన్ని స్థానిక కెవిపిఎస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి. నర్సింహ్మ, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి ఎమేలమ్మలు మాట్లాడారు. ఐసిడిఎస్ సెంటర్లకు కేంద్ర ప్రభుత్వం 90శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహారం నిధుల్లో కోత పెట్టడం వల్ల మాతా శిశు మరణాలు సంభవిస్తాయన్నారు. గుజరాత్ రాష్ట్రంలో ఇస్తున్నట్లు గ్రాట్యుటీని తెలంగాణ రాష్ట్రంలోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు పారితోషికాలు గాకుండా కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, పక్క రాష్ట్రమైన ఆంధ్రలో ఇస్తున్నట్లు ఫిక్స్ వేతనం రూ. 10వేలు అమలు చేయాలని, కేంద్రదం ప్రకటించిన ఏరియర్స్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు అసెంబ్లీలో ప్రకటించిన విధంగా రూ. 3వేలు వెంటనే అమలు చేయాలన్నారు. రిటైర్డ్ బెనిఫిట్స్ రూ. 3 లక్షల నుండి రూ. 5లక్షలకు అమలు చేయాలన్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలన్నారు. సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు శాంతమ్మ, టి. లక్ష్మీ కాంతమ్మ, రూప ప్రియ, ఆశ వర్కర్లు పద్మావతి, నాగేశ్వరమ్మ, అంజనమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు మాసుంబీ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాలకు 25న తమ్మినేని వీరభద్రం రాక

అలంపూర్, ఫిబ్రవరి 22 (మనం. న్యూస్) : జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రానికి ఈ నెల 25న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ. వెంకటస్వామి తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎ. వెంకటస్వామి మాట్లాడుతూ.. చిన్నోనిపల్లి రిజర్వాయర్ వద్ద నిర్వాసితులు చేపడుతున్న సమ్మెకు మద్దతు తెలిపేందుకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వస్తున్నారని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అక్షయ బాంకెట్ హాల్‌లో జరిగే సిపిఎం జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతారని తెలిపారు. తమ్మినేని వీరభద్రంతోపాటు పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వి. రమణ వస్తారని తెలిపారు. సమావేశానికి జిల్లాలోని పార్టీ సభ్యులు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

# పోతులమడుగు టౌన్ షిప్‌లలోని ఓపెన్ ప్లాట్లకు మార్చ్16 నుండి 18 వరకు బహిరంగ వేలం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో ఉన్న సారిక టౌన్షిప్, పోతులమడుగు వద్ద ఉన్న పోతులమడుగు టౌన్ షిప్‌లలోని ఓపెన్ ప్లాట్లకు మార్చ్16 నుండి 18 వరకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అమిస్తాపూర్ లోని సారిక టౌన్ షిప్ లో ఉన్న 96 ప్లాట్ లకు మార్చి 17, 18 తేదీలలో మహబూబ్ నగర్ లోని బాదం సరోజిని ఆడిటోరియంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్లాట్లు 60 చదరపు గజాలు మొదలుకొని, 266 చదరపు గజాల వరకు ఉన్నాయని, వీటికి కనీస ధర 7 వేల రూపాయలు మరియు 8 వేల రూపాయలు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. పోతులమడుగులో ఉన్న 160 ఓపెన్ ప్లాట్ లకు మార్చి 16, 17, 18 తేదీలలో మహబూబ్ నగర్ లోని బాదం సరోజిని ఆడిటోరియంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోతులమడుగు టౌన్షిప్‌లో ఉన్న ప్లాట్లు 140 చదరపు గజాలు మొదలుకొని 400 చదరపు గజాలు వరకు ఉన్నాయని, వీటికి కనీస ధర 5500 మరియు 6000 రూపాయల వరకు నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. ఈ 2 సైట్లలోని ప్లాట్ లకు సంబంధించి మార్చి 7 న సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ప్రీ- బిడ్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్లాట్ లకు నిర్వహించే బహిరంగ వేలంలో పాల్గొనేవారు ధరావత్తు కింద 10000/- రూపాయలు చెల్లించాలని కలెక్టర్ తెలిపారు.ఈ లే -అవుట్లు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో రూపొందించి, అనుమతించిన లే-అవుట్లని ,ఎలాంటి చిక్కులు గాని, వివాదాలు కానీ లేవని, వెంటనే ఈ నిర్మాణాలను కూడా చేపట్టేందుకు నివాసము మరియు బహుళ ప్రయోజనాలు ఉన్న ప్లాట్ లని తెలిపారు. అదే విధంగా భూమికి సంబంధించి ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం కూడా లేదని, ముఖ్యమైన ప్రాంతాలలో ఈ ప్లాట్లు ఉన్నాయని, అన్ని వసతులతో ,అంతర్గత రహదారుల నిర్మాణం, వీధి దీపాలు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రణాళిక బద్దంగా ఈ లే-ఔట్లను ప్రభుత్వమే అభివృద్ధి చేసిందని ఆయన తెలిపారు. వివరాలకు 08542-241165, 7675075365 లేదా 7993455775కు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ప్రైవేట్ టీచర్స్‌కు ఇళ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలి

- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్రకు వినతి పత్రం అందజేత



సత్తుపల్లి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : ప్రైవేట్ టీచర్స్‌కు ఇళ్ల స్థలాలు ఇండ్లు, మంజూరు చేయాలని కోరుతూ బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యని సత్తుపల్లి క్యాంప్ ఆఫీసులో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్స్‌కు అండగా ఉండటంతో పాటు, ప్రైవేటు టీచర్స్ న్యాయమైన డిమాండ్ లైన ఇళ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు కచ్చితంగా చేస్తానని గట్టి హామీ ఇవ్వడం జరిగింది. తన గెలుపు కోసం ప్రైవేటు టీచర్స్ పడ్డ శ్రమ మరువలేనని వెంకట వీరయ్య అన్నారు. సాధ్యమైనంత త్వరలో అర్హులైన ప్రతి ప్రైవేటు టీచర్స్‌కు నూతన గృహాలను మంజూరు చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీ సండ్ర వెంకట వీరయ్యకి జిల్లా అధ్యక్షులు మరియు డివిజన్ మండల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు. రామారావు, డివిజన అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు కంచుపోగు గోపాలరావు, డివిజన్ ఉపాధ్యక్షుడు బూర్గు మురళి, డివిజన్ కార్యదర్శి చిలకల.అంజయ్య, వంశీ, జిల్లా సలహాదారు గజ్వేల్ ఏసుబాబు ఇంగ్లీష్ రవి, సతీష్ తదితర ప్రైవేట్ టీచర్స్ పాల్గొన్నారు.

## మేకలకు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం



కల్లూరు, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మండల పరిధిలో లింగాల గ్రామ పంచాయతీ నందు గ్రామ సర్పంచ్ దేవరపల్లి అరుణ సమక్షంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్ట అజయ్ బాబు పాల్గొని పశు వైద్యాధికారి మమత పర్యవేక్షణలో లింగాల, చంద్రుపట్ల, రఘునాథ బంజర గ్రామాలలోని మేకలకు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు త్రాగించడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పశువైద్యాధికారి మమత మాట్లాడుతూ మూడు గ్రామాలలో 2552 గొర్రెలకు, 420 మేకలకు కలిపి 2972 జీవాలకు నట్టల నివారణ మందు తాగించడం జరిగిందని తెలిపారు. ఎవరైతే గొర్రెలు, మేకల పెంపకందారులు ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నట్టల నివారణ మందులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నట్టల నివారణ మందు త్రాగించిన పది రోజులు తర్వాత లివర్‌కు సంబంధించిన, క్యాల్షియం సంబంధించినవి గొర్రెలకు, మేకలకు త్రాగించాలని అప్పుడే అవి ఆరోగ్యంగా, పుష్టిగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోని పశు వైద్య సిబ్బంది శ్రీనివాసరావు, రాధాకృష్ణ, రామకృష్ణ, శ్రీను, నయీమ్ పాషా, గోపాల మిత్రులు ఖమ్మంపాటి అప్పారావు, రవికుమార్ శివకృష్ణ, విజయ్ కుమార్, బి.వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, గోపి కోటేశ్వరరావు, రమేష్, భాస్కర్ కృష్ణ ప్రసాద్, మాధవి, హనుమంతరావు, వెంకటేశ్వర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందు పంపిణీ చేసిన ఎంపీపీ



దమ్మపేట, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో ఉచిత నట్టల మందు పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ సోయం ప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మండల వ్యాప్తంగా 22 తారీఖు నుండి 26వ తారీకు వరకు మూడు టీములుగా ఏర్పడి మండలంలో ప్రతి గ్రామంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల మందు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఈరోజు మల్కారం నాగుపల్లి రాచూరుపల్లి మరియు గండుగులపల్లి గ్రామంలో సుమారు 4600 జీవాలకు నట్టల మందు పంపిణీ కార్యక్రమం జరిగిందని అదేవిధంగా మండలంలోని గొర్రెల మేకల పెంపకం దారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మడకం సుశీల వైఎస్ సర్పంచ్ జూపల్లి ఉపేంద్ర బాబు గ్రామ పెద్దలు మడకం రాజేష్ కాసాని నాగప్రసాద్ పశు వైద్య సిబ్బంది నాగ వెంకటనారాయణ నరసింహ వి రవి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ట్యాలీ శిక్షణా తరగతులు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : నగరంలోని స్థానిక ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు టీఎస్‌కేసీ (తెలంగాణా స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్) (టీఎస్‌కేసీ) ఆధ్వర్యంలో బీకాం తృతీయ సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన ట్యాలీ శిక్షణా తరగతులు ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ జకీరుల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా టీఎఎస్ ట్రైనర్ రామకృష్ణ మాట్లాడుతూ మూడు రోజుల పాటు ట్యాలీకి సంబంధించిన కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల టీఎఎస్‌కే కోఆర్డినేటర్ ఎన్. శ్రీనివాసరావు, టీఎస్‌కేసీ మెంటర్ వేలాద్రి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు అందిస్తున్నాం

- పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ చౌహన్



పినపాక, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం నుండి వారం రోజుల వరకు మండలంలో ఉన్న మేకలు, గొర్రెలు అన్నింటికి ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ చేయబడుతుందని కావున గొర్రెలు, మేకల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పినపాక మండల పశువైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ చవాన్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిధిలోని బందగిరినగరం, బోటి గూడెం, మడతన కుంట గ్రామాలలో నట్టల నివారణ మందు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 218 గొర్రెలకు, 691 మేకలకు నట్టల నివారణ మందు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది శేఖర్, ప్రతాప్, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే రాములు నాయక్
- మండలంలో విస్తృత పర్యటన



ఏన్కూరు, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు సమృద్ధిగా అందుతున్నాయని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ అన్నారు. బుధవారం మండలంలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసి, పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని టిఎల్ పేట, బిఆర్ పురం, తిమ్మారావుపేట, ఎర్రబోడు తండా, రాయమాదారం గ్రామాల్లోని రూ. 10 లక్షల విలువగల చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టి కెసిఆర్‌నే మూడవసారి ముఖ్యమంత్రి చేయాలని లబ్ధిదారులను కోరారు. అనంతరం పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు, రైతుబంధు అధ్యక్షులు మేడ ధర్మారావు, పార్టీ ఉపాధ్యక్షుడు పూర్ణకంటి మైసారావు, సర్పంచులు బానోత్ వీరభద్రం, ఆరెం సుహాసిని, భూక్య జగ్యా, ముక్తి లక్ష్మీనారాయణ, సొసైటీ డైరెక్టర్లు వర్ధబోయిన శ్రీను, కొనకంచి వెంకటేశ్వర్లు, నాయకులు కట్ట సత్యనారాయణ, భూక్య చందులాల్, కడియాల సుధాకర్, ఈశ్వర్ నాయక్, ఇసనపల్లి నాగేశ్వరరావు, కోలా గోపినాథ్, ఎలమద్ది జనార్ధన్, మాచినేని నరసింహారావు, యూత్ ప్రెసిడెంట్ షేక్ బాజీ, విద్యార్థి సంఘ అధ్యక్షుడు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు



దమ్మపేట, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ దమ్మపేట మండలం పట్వారి గూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు ప్రజాగోష-బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కి జరిగింది ఈ కార్యక్రమం మడివి రవి అధ్యక్షతన జరిగింది మండల అధ్యక్షులు దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అశ్వారావుపేట నియోజకవర్గ బిజెపి పాలక్ అమర్ సింగ్ పవర్ మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియా మకాల కోసం పోరాడిన ప్రజలు తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ పాలనలో మోసపోయారన్నారు. ఆయన అసమర్థ పాలనలో రైతులు, నిరుద్యోగల ఆత్మహత్యలు, మహిళలపై దాడులు పెరిగాయన్నారు. స్టేట్‌లో బీజేపీ అధికారంలోకి రాగానే ఉచిత విద్య, వైద్యం కల్పిస్తామన్నారు. అలాగే అశ్వారావుపేట నియోజకవర్గ బిజెపి ఇంచార్జి డాక్టర్ భూక్యా ప్రసాద రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే ఎన్నిక ల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడడం ఖాయం అన్ని వర్గాల సంక్షేమమే ప్రధాని మోడీ లక్ష్యమన్నారు. ప్రపంచస్థాయిలో ప్రధాని మోడీ ఆదరణ చూసి కొందరు ఓర్వలేక తమపార్టీపై బురద జల్లుతున్నారన్నారు. పార్టీకి బూత్ స్థాయి కార్యకర్తలే బలమని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మోడీ ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులేస్తే కేసీఆర్ అవినీతిపై అడుగులు వేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ కన్వినర్ గొట్టిపుల దుర్గ శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి ఉడతానేని విశ్వేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసం పోలయ్య మండల కార్యదర్శి బాలాజీ మండల బీజేవైఎం అధ్యక్షులు పల్లపు వెంకటేష్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు నాగుల చందు గౌడ్ పూచి ప్రసాద్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



ఖమ్మం, ఫిబ్రవరి 22 (మనం బ్యూరో): జాతీయ కాంగ్రెస్‌లో ఉంటూ దేశ స్వాతంత్ర్యం కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు మరువలేనివని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన 65వ వర్ధంతి పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కార్యా లయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీకి మరియు సహాయ నిరాకరణ ఉద్యమానికి మద్దతునిస్తూ, మౌలానా ఆజాద్ జనవరి 1920లో భారత జాతీయ కాంగ్రెస్లో చేరారన్నారు. సెప్టెంబరు 1923లో కాంగ్రెస్ ప్రత్యేక సమావేశానికి అధ్యక్షత వహించారని, కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన అతి పిన్న వయస్కుడిగా చెప్పబడ్డారని కొనియాడారు. మౌలానా ఆజాద్ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమైన జాతీయ నాయకుడిగా ఎదిగారని అతను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యుసీ) సభ్యునిగా, ప్రధాన కార్యదర్శి మరియు అధ్యక్ష కార్యాలయాలలో అనేక సందర్భాలలో పనిచేశాడని గుర్తు చేశారు. 1928లో మోతీలాల్ నెహ్రూ రూపొందించిన నెహ్రూ నివేదికను మౌలానా ఆజాద్ ఆమోదించారని, ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, మోతీలాల్ నెహ్రూ నివేదికను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న అనేక మంది ముస్లిం వ్యక్తులు తీవ్రంగా విమర్శించారు. ముహమ్మద్ అలీ జిన్నాకు వ్యతిరేకంగా, ఆజాద్ కూడా మతం ఆధారంగా ప్రత్యేక ఓటర్లను ముగించాలని వాదించారని అన్నారు. లౌకికవాదానికి కట్టుబడి ఒకే దేశం కోసం పిలుపునిచ్చారన్నారు. 1930లో గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో భాగంగా ఉప్పు చట్టాలను ఉల్లంఘించినందుకు మౌలానా ఆజాద్ను అరెస్టు చేసి ఏడాదిన్నర పాటు మీరట్ జైలులో ఉంచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, మలీదు వెంకటేశ్వర్లు, నగర బీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర మైనారిటీ అధ్యక్షులు అబ్బాస్, భోజడ్ల సత్యనారాయణ, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, నగర కాంగ్రెస్ నాయకులు రజీ,బాలాజి, నాగేశ్వరరావు, రవి, గడ్డం వెంకటయ్య, రజి, నాగేశ్వరరావు, మహమూద్, రియాజ్, సురేష్, ఇబ్రహీం, జహీర్, నూకారపు వెంకటేశ్వర్లు, కొట్టే ప్రసాద్, క్రిష్ణయ్య, వెంకటనారాయణ, తలారి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల అభివృద్దే కందాళ ధ్యేయం

- దళిత ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి రూ.2 లక్షలు విరాళం
- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య



నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : కులమతాలకు రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ధ్యేయమని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అన్నారు. బుధవారం మండలంలోని గువ్వలగూడెం గ్రామంలో దళిత కాలనీలో ముత్యాలమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి విరాళంగా ఇచ్చిన రెండు లక్షల రూపాయలను నిర్వహణ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంతోపాటు ప్రతి కులానికి, మతానికి వారు అడిగిందే తడవుగా ఎమ్మెల్యే కందాల తన వంతు బాధ్యతగా విరాళాల రూపంలో తగిన ఆర్థిక సహకారాన్ని అందిస్తూ లక్షలాది రూపాయలు సొంతంగా ఖర్చు చేస్తున్నారన్నారు. ప్రజల కోసం అనునిత్యం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని రానున్న కాలంలో ప్రజలు మరింతగా ఆదరించి ఆశీస్సులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, వజ్జా శ్రీనివాసరావు, రావెళ్ల జానకి రామయ్య, అమరనేని శ్రీనివాసరావు, తుళ్లూరి వెంకటేశ్వర్లు, ఆళ్ళ శ్రీనివాసరావు, షేక్ నిజాంఆలీ, కమిటీ సభ్యులు వంగూరి వెంకటేశ్వర్లు, నరసయ్య, నాగేశ్వరరావు, బొల్లికొండ వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో పొంగులేటి పర్యటన

ఖమ్మం, ఫిబ్రవరి 22 (మనం బ్యూరో) : ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వినోద మహల్ రోడ్లోని 7డేస్ అకాడమీ స్టడీ హాల్ ను ప్రారంభించారు. ఎస్.ఆర్ కన్వెన్షన్ లో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. అదేవిధంగా రెడ్డి సంఘం నాయకులు దగ్గుల మాధవ రెడ్డి భార్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైయ్యారు. ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళ్లర్పించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ మలీదు జగన్, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, చింతమళ్ల గురుమూర్తి, మియాభాయ్, చల్లా రామకృష్ణారెడ్డి, బోడా శ్రావణ్, అజ్మీరా అశోక్ నాయక్, మొగిలిచర్ల సైదులు, తోట ప్రసాద్, రాయల పుల్లయ్య, అప్పన పిచ్చన్న, గుండ్ల కోటేశ్వరరావు, జాన్ పాషా (గన్), యువనేత గోపి, కుర్రా సతీష్ కుమార్, ఆటో రాంప్రసాద్, గునగంటి రమేష్ తదితరులు ఉన్నారు.

## మనం వార్తకు స్పందించిన ఎలక్ట్రికల్ టౌన్ ఏఈ



మధిర, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): గత కొంతకాలంగా విరిగిపోయిన కరెంటు స్తంభం స్థానంలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసిన మధిర టౌన్ ఏఈ అనిల్ కుమార్ ఆత్కూర్ గ్రామంలో గత కొంతకాలం క్రితం ఆంజనేయ స్వామి టెంపుల్ సర్కిల్ దగ్గర ప్రాంతంలో 11 కె వి స్తంభం విరిగింది అని మనం న్యూస్ ద్వారా తెలుసుకున్న కరెంట్ ఏఈ ఆ స్తంభం స్థానంలో కొత్త కరెంట్ స్తంభం వేయించారు.మీడియా ద్వారా తెలుసుకొని వెంటనే కొత్త స్తంభాన్ని ఏర్పాటుచేసిన ఏఈ అనిల్ కుమార్, మీడియాకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఖమ్మం కొత్తగూడెం



## హార్వెస్ట్ విద్యాసంస్థల్లో కవలల దినోత్సవ వేడుకలు

ఖమ్మం, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : అంతర్జాతీయ కవలల దినోత్సవాన్ని పురస్కరించుకొని హార్వెస్ట్ విద్యాసంస్థల యాజమాన్యం కవలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ వేడుకల్లో హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో సుమారు 40 మంది కవలలు ఉన్నారని, వారంతా ప్రత్యేకమైన గుర్తింపు కలిగిన వారుగా ఉంటారని, తాము పరిశీలించినప్పుడు ఒకే విధమైన ముఖ కవలికలు కలిగి, అభిరుచులు అలవాట్లు ఒకే రకంగా ఉంటాయని, వీరు ఎక్కువగా ఒకరికొకరు సహకరించుకోవడం, కొంత తెలివిగల వారుగా రాణించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కవలల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. పార్వతీరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైరాలో తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

వైరా టౌన్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని బీజేవైఎం ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఆధ్వర్యంలో ఈ నెల 25 నుండి వైరా పాత తండా నందు క్రికెట్ పోటీలు నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోహన్ నాయక్ బీజేవైఎం ఖమ్మం జిల్లా ఇన్చార్జి, భాను ప్రకాష్ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు,గల్లా సత్యనారాయణ బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ పోటీలకు ప్రతిమ బహుమతి రూ. 30.016. ద్వితీయ బహుమతి రూ. 20'016 తృతీయ బహుమతి రూ. 10'016 ఇవ్వబడును. మ్యాచ్ నిబంధనలను మ్యాన్ఆ ఫ్ ది మ్యాచ్ సిరీస్ బహుమతు కలదు మ్యాచ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించబడును. ఎవరి కిట్ వారిదే టెన్నిస్ బాల్ మాత్రమే టైముకు రాని వాడాలా క్రాస్ చేయబడును.తుధి నిర్ణయం కమిటీ వారిదే, ఎంట్రీలు పంపించవలసిన ఆఖరుతేదీ ఈ నెల వరకు పంపవలెను ఎంట్రీలు పంపవలసిన చిరునామా బి నరేష్ 9989534860, నాగరాజు 9100836436.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

- బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ రేగా



పినపాక, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : పినపాక మండలంలోని సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని బీటీపీఎస్ నుండి పెంటన్నగూడెం వరకు సుమారు కోటి 98 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. పల్లెల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, స్థానిక సర్పంచ్ మహేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సొసైటీ చైర్మన్ కొండేరు రాము, సర్పంచుల సంఘం అధ్యక్షులు నరసింహారావు, ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు నాగభూషణం, రైతు సమన్వయ సంఘం అధ్యక్షులు దొడ్డ శ్రీనువాస రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసు బాబు, ముక్కు వెంకట నరసారెడ్డి, ఎంపీటీసీలు శేఖర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్విన్స్ డే సందర్భంగా వీధి బాలలకు విందు భోజనం



వైరా టౌన్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : అంతర్జాతీయ కవలలు దినోత్సవం (ట్విన్స్ డే) నాడు జన్మించిన మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గుడిమెట్ల వెంకట రోహన్, గుడిమెట్ల వెంకట రోషన్ పుట్టినరోజు సందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ వద్ద గుడారాలు వేసుకుని బిక్షాటన చేస్తూ జీవిస్తున్న కుటుంబాలకు చెందిన బాలలకు స్థానిక శబరి రెస్టారెంట్ నందు విందు భోజనం పెట్టించారు. బుధవారం మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత తన ట్విన్ కుమారుల పుట్టిన రోజున వినూత్నంగా ఆలోచించి బిక్షాటన చేసి జీవించే కుటుంబాల వద్దకు వెళ్ళి వారి పిల్లలను తన వేంట రెస్టారెంట్ కు తీసుకెళ్లి చికెన్ బిర్యానీతో విందు భోజనం పెట్టించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ అన్ని బాధల కంటే ఆకలి బాధ చాలా భయంకరమైనదని, పౌష్టికాహార లోపాలతో బాధపడుతున్న పిల్లలకు ఒక్కపూటైనా కడుపునిండా మంచి భోజనం పెట్టించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బిక్షాటన చేసుకుంటూ జీవించే పిల్లలకు రెస్టారెంట్లకు వెళ్లి తినే స్థోమత, అవకాశం ఉండదని, వారిని రెస్టారెంటుకు తీసుకెళ్లి తినిపించడం వలన పిల్లలు చాలా ఆనందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, సభ్యులు కంభంపాటి సత్యనారాయణ, ఈలప్రోలు ప్రశాంత్, నల్లబోతుల వెంకటేష్, ఆవుల జోసఫ్, ఆవుల ఆరాధ్య, నల్లబోతుల జాషువ, ఆవుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ అడిట్‌లో తప్పులు గుర్తింపు అయితే చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్**



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: ఉపాధిహామీ పనుల సోషల్ ఆడిట్ పెరాల పై సమగ్ర విచారణ జరిపించి తప్పులు జరిగినట్లు తెలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం సోషల్ ఆడిట్ పెరాల పంచాయతిరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయ జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డి.ఏ.డి.ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో సోషల్ ఆడిట్ ద్వారా ఎత్తిచూపిన అవకతవకలు లోపాలకు సంబంధించిన ఆడిట్ పెరా లు డ్రాప్ అవుట్ చేసే అంశంలో సంబంధితులకు స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చి తగు చర్యల అనంతరం మాత్రమే డ్రాప్ అవుట్ చేయాలని కలెక్టర్లను సూచించారు. తీవ్రమైన ఆరోపణలకు సైతం చిన్న పెనాల్టీలు లేదా కొంత జరిమానా విధించి వదిలిపెట్టారాదని తెలియజేసారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఇప్పటి వరకు జరిగిన సోషల్ ఆడిట్ పెరాల డ్రాపవుట్ పై పునఃసమీక్షించి అవసరమైన వాటికి స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వడం, రికవరీ చేయడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదనవు కలెక్టర్ మను చౌదరి,డి.ఆర్.డి.ఓనర్సింగ్‌రావుఇతరసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీల ఆడిట్ పేరాలకు సంబంధించి తగు చర్యలు

**- జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్**



మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 22, మనం న్యూస్: సామాజిక తనిఖీల ఆడిట్ పేరాలకు సంబంధించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానీయాకు తెలియజేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 373 సోషల్ ఆడిట్ ప్యారాలకు గాను 77 క్లోజ్ చేయడం జరిగిందని, తక్కినవి వివిధ దశలలో ఉన్నాయని, వాటిపై చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. బుధవారం సామాజిక తనిఖీల ఆడిట్ పేరాలు, స్త్రీ నిధి రుణాల రికవరీ పై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా హైదరాబాద్



నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓ లతో సామాజిక తనిఖీ, అదేవిధంగా స్త్రీనిధి రుణాల రికవరీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా జిల్లాలలో సామాజిక తనిఖీల సందర్భంగా సమర్పించిన ఆడిట్ పారాలకు సంబంధించి పూర్తి ఆధారాలు సమర్పించాలని కోరారు. స్త్రీనిధి కింద రికవరీ చేసే రుణాల శాతాన్ని పెంచాలని చెప్పారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ హనుమంతరావు రాష్ట్రస్థాయి నుండి ఈ వి సి లో పాల్గొనగా, జిల్లా నుండి రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు, డిఆర్డిఓ యాదయ్య, అడిషనల్ పీడీ శారద, స్త్రీనిధి మేనేజర్ సాయిప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

### ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరిగినట్లయితే చర్యలు



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, తుది ఓటరు జాబితా, బ్యాలెట్ పేపర్ల వెరిఫికేషన్ నివేదికలు సకాలంలో పంపించడంపై జిల్లా ఎన్నికల అధికారులు ఎప్పకప్పుడు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఆయన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికలలో ఓటరుగా నమోదైన ఉపాధ్యాయులు వివరాలు ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్ల వివరాలను ఇంకా ఇవ్వవలసిన జిల్లాలలో తక్షణమే అప్లోడ్ చేయాలని చెప్పారు. ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరిగినట్లయితే సంబంధిత బృందాలు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా బ్యాలెట్ పత్రాలకు సంబంధించి వెరిఫికేషన్ రిపోర్ట్ పంపించాలని ,బ్యాలెట్




బాక్స్ లను నేరుగా కౌంటింగ్ కేంద్రానికి పంపించే విషయమై తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి జి. రవి నాయక్ ఓటర్లుగా నమోదైన ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుల వివరాలను తక్షణమే అప్లోడ్ చేస్తామని, అదేవిధంగా ఎపిక్ అనుసంధానం, ఇతర ఆదేశాలను పాటించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు ,ఆర్డిఓ అనిల్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షణాధికారి అఖిల ప్రసన్న, డిటి జాఫర్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ హాజరయ్యారు.

# పచ్చని సంసారాల్లో బెల్ట్ షాపుల చిచ్చు

- విచ్చలవిడిగా సిండికేట్ అమ్మకాలు
- గల్లీ కో బెల్ట్ దుకాణం
- గ్రామాలలో బార్లను తలపిస్తున్న బెల్టుషాపులు..
- ఆదాయమే లక్ష్యంగా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం
- గుల్ల అవుతున్న మద్యం ప్రియులు జేబులు
- వైన్ షాపుల్లో లేని బ్రాండ్లు బెల్ట్ షాప్‌లో ఉండడం గమనార్హం
- ఛిద్రమై పోతున్న రోజువారి కూలీల కుటుంబాలు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖా అధికారులు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : పల్లెల్లో విస్తృతంగా పెరిగిన బెల్టు షాపులు మీద నిఘా పెట్టి వాటిని కట్టడి చేయాల్సిన పోలీస్ ఆబ్కారీ శాఖ అధికారులు బెల్టు షాపుల వైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.కాయ కష్టం చేసుకుని రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాల్లో మద్యం చిచ్చు పెడుతుందని అని మంచి నీరు అయిన దొరకడం కష్టం కావచ్చు కానీ మద్యం మాత్రం దొరకని ఊరు లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. తిరుమలాయపాలెం మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంత గ్రామాల్లో గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు సాగిస్తున్నారు అయినా కూడా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు మాకు ఏమీ సంబంధం లేనట్టుగా, చూసీచూడనట్లుగా వ్యవహరిస్తు న్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలో ఐదు వైన్ షాపులు




కేటాయించగా అందులో ఐదు కౌంటర్లు రిటైల్ కౌంటర్లుగా ఉండాల్సి ఉండగా మూడు షాపులు మాత్రమే రిటైల్ కౌంటర్లుగా నిర్వహిస్తున్నారు మిగతా రెండు షాపులు హోల్ సేల్ కౌంటర్లుగా దర్శనమిస్తున్నాయి.బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల రిటైల్ మద్యం షాపుల వ్యాపారాలకు అడ్డగోలుగా లాభాలు వస్తున్నాయి.

**పల్లెల్లో బెల్టుషాపులు దందా జోరుగా సాగుతోంది.**

పల్లెలు, మారుమూల గ్రామాలు రాత్రింబవళ్లు మత్తులో తూగుతున్నాయి . గ్రామాలు, తండాలలో పుట్టగొడుగుల్లా బెల్టుషాపులు పుట్టుకొస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్టు షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు.అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధి పాలు అవుతున్నాయి తిరుమలాయపాలెం పరిధిలోని వైన్ షాప్‌లకు నిత్యం వచ్చే మద్యం ప్రియులకు ఎమ్మార్పీ ధరలకు అమ్మకాలు చేస్తున్నారు. కానీ సిండికేట్ కారణంతో విచ్చలవిడిగా పెరిగిపోతున్న బెల్ట్ షాప్ నిర్వాహకులు ప్రతి మద్యం బాటిల్ పై అదనంగా 30 నుంచి 60 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. వైన్ షాపుల్లో లేని బ్రాండ్లు బెల్ట్ షాప్ లో ఉండడం గమనార్హం. ప్రతి ఒక గ్రామంలో వీధి వీధికి బెల్ట్ షాప్ వెలవటంతో ఆంతర్యమేమిటో అర్థంకాని పరిస్థితి. ఒక్కమాటలో చెప్పాలంటే సంబంధిత అధికారులు, కేవలం గుడుంబా స్థావరాల పై దృష్టి పెట్టడంతో పరోక్షంగా బెల్టుషాపులు నిర్వాహకులను పెంచి పోషించినట్లౌదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలం మొత్తం 40 గ్రామ పంచాయతీలు ఉండగా మొత్తం గ్రామ పంచాయతీల్లో సుమారు 600 పైగా బెల్టుషాపులు నిర్వాహకులు బెల్టుషాపులు నడుపుతున్నారు.పట్టణ ప్రాంతాల్లో, మండల కేంద్రాల్లో రాత్రి సమయంలో మద్యం దొరకదు కానీ గ్రామాలలో ఏ మధ్య రాత్రి అయిన బెల్టు షాపు తలుపు తట్టిన చాలు (ఏ టీ ఎం) లాగ కావలసిన మద్యం ప్రత్యక్షం అవుతుంది. ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లుగా మద్యం ప్రియులు వ్యవహారం ఉంది.

**పెడదారి పడుతున్న యువత :**

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు నిర్వహణతో ప్రధానంగా యువత పెడదారిలో ప్రయాణిస్తుంది. ఎంతో విలువైన తమ భవిష్యత్తును అబాసుపాలు చేసుకుంటున్నారు. గ్రామాల్లో రాత్రి మద్యం అమ్మకాలు చేయడం వల్ల యువత మద్యం మత్తులో ఏం చేస్తున్నారో అర్థం కాకుండా అయిపోయింది. కొన్ని సందర్భాల్లో తమ విలువైన ప్రాణాలను కూడా యువత పోగొట్టుకున్న సంఘటనలు ఉన్నాయి.

**పేరుకు కిరాణం.. అమ్మేది మద్యం**

మండలంలోని పలు గ్రామాల్లో ఎక్కువమంది పేరు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్ పెట్టుకుని మరీ మద్యం విక్రయిస్తున్నారు. కిరాణం దుకాణం దగ్గర మద్యం సేవించి ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్టుషాపులు కారణంగా మద్యం ఏరులై పారుతుంది.

**పచ్చని సంసారంలో మద్యం చిచ్చు**

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారంలో చిచ్చు పెడుతోంది. దీంతో పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో భార్య భర్తలు గొడవలు పడి మద్యం మత్తులో




క్షణికావేశం లో ఏమి జరిగింది అనే తెలుసుకునే లోపు కుటుంబంలో ఉన్న వ్యక్తులు అనాధలుగా మారిపోతున్నారు.పట్టించుకోని అధికారులు గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్ గా మారడం తో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. హోటల్ లు కిరాణా షాపులు, బెల్టు షాపు గా తయారవుతున్నాయి. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జన ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు. మద్యం షాపులు రహదారుల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికి గ్రామాల్లో రోడ్డు పక్కన దర్జాగా మద్యం విక్రయిన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇకనైనా ఎక్సైజ్ శాఖ తో పాటు పోలీస్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి గ్రామాలలో తండాలలో పట్టణాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను సీజ్ చేయాలని, తండాలలో, గ్రామాలలో, ప్రజలు, యువత మద్యానికి బానిస కాకుండా కఠినమైన ఆంక్షలు విధించాలని సామాన్య ప్రజలు వేడుకుంటున్నారు.ఎక్సైజ్ శాఖ అనుమతి తీసుకుంటే కానీ అధిక మద్యం బాటిళ్లు విక్రయించారాదనే నిబంధనలు కఠినంగా ఉన్నా వైన్ షాప్ నిర్వాహకులు బెల్ట్ షాపులకు మాత్రం యధేచ్ఛగా మద్యం వి నూ అమ్ముతున్నారు. మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు చూస్తూ చూడనట్టు వ్యవహరించడంతో బెల్ట్ షాపులకు కాసుల వర్షం కురిపిస్తుంది. 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో యువత పెడదారి పడుతుంది. గ్రామాలలో క్రైమ్ రేట్ కూడా పెరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్ట్ షాపుల పై దాడులు నిర్వహించి వాటిని మూసివేసి కుటుంబాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజల మన్ననలను పొందాలి

**- కలెక్టర్ శశాంక**

మహబూబాబాద్, ఫిబ్రవరి 22 (మనం ప్రతినిధి): ప్రభుత్వం అభివృద్ధి పనుల కొరకు కోట్లల్లో నిధులు మంజూరు చేస్తున్నదని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు.బుధవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం లోని సమావేశ మందిరంలో మహబూబాబాద్ నియోజకవర్గస్థాయిలో2014 సంవత్సరము నుండి వివిధ శాఖలైన నీటిపారుదల రోడ్లు భవనాలు పంచాయతీరాజ్ విద్య వైద్యం గిరిజన సంక్షేమం వంటి ప్రధాన శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతి పై శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...యాసంగి పంటకు నీరు అందే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో డివిఎం 48 ద్వారా ఎస్ ఆర్ ఎస్ పి కాలువల నుండి వచ్చే నీటితో 60 వేల ఎకరాలు సాగవుతున్నట్లు తెలిపారు.ఇప్పటివరకు 95% ఆయకట్టుకు నీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు నియోజకవర్గంలో 346 చెరువులు ఉన్నాయని 9 చెక్ డ్యామ్ లు ఉన్నాయన్నారు. నీరందని ప్రాంతాలలో ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తగు కారణాల పై నివేదిక ఇవ్వాలన్నారు. సాగునీరు సరఫరా కాకుండా కాలువలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను



ఆదేశించారు సాగునీరు చివరి రైతుల భూములకు అందే విధంగా రైతులందరూ సమన్వయంతో సహకరించుకోవాలన్నారు.గూడూరు ,కేసముద్రం, నెల్లికుదురు మహబూబాబాద్ తదితర మండలాల పరిధిలో నిర్మిస్తున్న రహదారులు బ్రిడ్జిల నిర్మాణ పనులు మార్చి నెలాఖరులోగా పూర్తి చేసి నివేదిక అందించాలన్నారు. సమస్యలుంటే పరిష్కరించుకోవాలి గాని జాప్యం చేయడం తగదన్నారు. రోడ్లు భవనాల శాఖ పనితీరుపై సమీక్షిస్తూ మార్చినెలాఖరులోగా రహదారుల పనులు పూర్తిచేసి నివేదికలను అందించాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జిల పునర్ నిర్మాణానికి ప్రతి పాదనలు రూపొందించాలన్నారు. శాఖ పరిధిలో నిర్మాణం తలపెట్టిన సబ్ సెంటర్ల ను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు పూర్తయిన సబ్ సెంటర్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలన్నారు.మన ఊరు మనబడి మన బస్తి కార్యక్రమం కింద పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని నిధులు ఉన్నందున పనులను త్వరితగతిన పూర్తి చేసి బిల్లుల చెల్లింపులకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు భాగస్వామ్యంతో పనులు చేపట్టి విద్య అభివృద్ధికి కృషి చేయాలన్నారు.దేశంలోనే అక్షరాస్యత తక్కువ అని అందులో మన తెలంగాణ రాష్ట్రంలోనీ మహబూబాబాద్ జిల్లాలో విద్యలో అత్యంత వెనకబడి ఉన్నామన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో 60 సబ్ సెంటర్లు నిర్మించడం జరిగిందని కొత్తగా 74 మంజూరు కాగా అందులో 26 మహబూబాబాద్ నియోజకవర్గంలోనే నిర్మించినట్లు తెలిపారు ఒక్కొక్క సబ్ సెంటర్ ను 16 లక్షలతో నిర్మిస్తున్నట్లు తెలియజేశారు ఆసుపత్రులలో రేడియాలజీ డయాగ్నస్టిక్ హబ్ వంటి ఆధునిక సాంకేతిక పరికరాలతో వైద్య సేవలను ఉచితంగా నిరుపేదలకు అందుబాటులోకి తెచ్చామన్నారు.ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 50948 మందికి స్క్రీనింగ్ చేసి 7 735 మందికి రీడింగ్ గ్లాసులు 36 79 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసులు అందజేసినట్లు తెలియజేశారు.మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని ప్రతి గ్రామా నికి 5 లక్షల నిధులు అభివృద్ధి కొరకు వెచ్చించినట్లు తెలిపారు.సీసీ రోడ్డు కమ్యూనిటీ హాల్ వంటి శాశ్వత పనులు చేపడితేనే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు తన నియోజకవర్గంలో 33 గ్రామపంచాయతీ భవనాలు మంజూరు కాగా ఒక్కొక్క భవనాన్ని 20 లక్షలతో నిర్మిస్తున్నట్లు తెలియజేశారు.ఇంటికన్నె పెనుగొండ అర్బన్ పల్లి గ్రామాల ప్రజలు వట్టేరు వాగు నీరు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ నియోజకవర్గ స్థాయి సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్ డేవిడ్ ఇంజనీరింగ్ అధికారులు వెంకటేశ్వరరావు నారాయణ తానేశ్వర్ సురేష్ జిల్లా అధికారులు జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులందరూ వంద శాంతం హాజరును యాప్ ద్వారా నమోదు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



వికారాబాద్, ఫిబ్రవరి 22, మనం ప్రతినిధి: జియో అటెండెన్స్ యాప్ ను ప్రభుత్వ ఉద్యోగులందరూ డౌన్ లోడ్ చేసుకుని రేపటి నుండి వంద శాంతం హాజరును యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. బుధవారం జిల్లా అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, అటెండెన్స్ యాప్ ను రేపటి నుండి పకడ్బందీగా అమలు చేయాలని దీని ఆధారంగానే సిబ్బందికి వచ్చే నెల నుండి జీత భత్యములు అందించడం అందించడం జరుగుతుందన్నారు. అటెండెన్స్ యాప్ షీట్ ఆధారంగానే సిబ్బంది జీతాలు క్లెయిమ్ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. అలా కాకుండా జీతాలు క్లెయిమ్ చేసినట్లయితే సంబంధిత అధికారుల జీతాల నుండి సిబ్బందికి చెల్లించిన జీతాలను రికవరీ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ తదితర శాఖలలో ఇంకా చాలా మంది సిబ్బంది అటెండెన్స్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోలేదని, వారందరినీ వెంటనే యాప్ డౌన్ లోడ్ చేసుకునే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయాన్ని ప్రారంబించిన కలెక్టర్ కార్యాలయాలను దేవాలయాలుగా భావించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో గల జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయాన్ని డిపిఓ తరుణ్ కుమార్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ప్రతిరోజు ఇంట్లో కంటే ఎక్కువ సమయం కార్యాలయాల్లో కేటాయించడం జరుగుతుందని, కార్యాలయాలను మన ఇంటి లాగా భావించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ పరిసరాలలో, మరుగుదొడ్లలో చేపడుతున్న పరిశుభ్రతను పరిశీలించారు.

## అద్భుత క్షేత్రంగా రేకుర్తి లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని తీర్చిదిద్దుతాం

- నెల రోజుల్లో నిర్మాణం పూర్తి చేసి భక్తులకు అందుబాటులో ఉంచుతాం
- మంత్రి గంగుల కమలాకర్

కొత్తపల్లి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా రేకుర్తిలోని శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయాన్ని అద్భుత క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. నెల రోజుల్లో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి, భక్తులు దర్శనం చేసుకునే విధంగా అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. బుధవారం ఆలయ పునరుద్ధరణ పనులను పరిశీలించి ఆయన పనుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ సమైక్య పాలనలో నిరాదరణకు గురైన ఆలయాల పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ఈ నెల 24న ఆలయ గోపురం, గడప కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ప్రాచీన ఆలయాలకు పూర్వవైభవానికి తీసుకువస్తామన్నారు. ఇందుకోసం ఎన్ని కోట్లైనా ఖర్చు పెట్టేందుకు వెనుకాడబోమన్నారు. రేకుర్తిలోని లక్ష్మి నరసింహ స్వామి వారి



ఆలయాన్ని యాదాద్రికి ధీటుగా గొప్పక్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. వెయ్యి సంవత్సరాల క్రితమే ఇక్కడ స్వామి వారు శంఖు చక్రాలతో... సుదర్శన చక్రం కూడా స్వయంభువుగా వెలిసిన మహిమాన్వితమైన ఆలయమన్నారు. గతంలో ఇక్కడి స్వామి వారిని దర్శించుకునేందుకు కనీసం మెట్ల మార్గం లేక భక్తులు ఇబ్బందులు పడే పరిస్థితులుండేవన్నారు. తాను తొలిసారిగ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత... అలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టిని సారించానన్నారు. సిఎం కెసిఆర్ సహకారంతో సాంకేతిక సమస్యలను పరిష్కరించి ముందుకు సాగి అలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు 20 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్డు నిర్మాణంతో పాటు ఆలయాన్ని నిర్మించామన్నారు. ఆందుబాటులో ఉన్న నిధులన్నింటితో ఆలయాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్లు ఎదుల్ల రాజశేఖర్, సుదగోని మాధవి కృష్ణ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కార్పొరేటర్లు వి. రాజేందర్ రావు, తోట రాములు, గుగ్గిళ్ల జయశ్రీ. ఏఈ రమణ రెడ్డి , మాజీ సర్పంచ్ నందెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చీటికీ మాటికీ పగులుతున్న భగీరథ పైప్ లైన్

- ఇళ్లలోకి చేరుతున్న నీటితో ప్రజల ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు



గార్ల, ఫిబ్రవరి 22 (మనం ప్రతినిధి): భూమికి జానెడు లోతులో పైప్ లైన్ వేయడంతో చిన్నపాటి వాహనం తొక్కినా చీటికీ మాటికి పగులుతన్న మిషన్ భగీరథ పైపుల నుండి వృధాగా పోతున్న నీరు వర్షా కాలాన్ని తలపిస్తుంది. గార్ల మండల కేంద్రం లోని స్థానికి మజ్జీద్ సెంటర్ లో కంచర్ల సుధాకర్ ఇంటి సమీపంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ భునికి జానెడు లోతులో వేయడం వలన చిన్న పాటి వాహనం తపక్కినా నెలలో రెండు, మూడు సార్లు పైపు పగిలి ఇళ్లలోకి నీరు చేరడంతో చుట్టుప్రక్కల ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. పలు మార్లు సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులతో కలిసి కంచర్ల సుధాకర్ సంబంధిత అధికారులకు పిర్యాదు చేసినా అధికారాలు పట్టించుకోవడం లేదని తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.ఇదే విషయమై మిషన్ భగీరథ అధికారులను వివరణ అడగగా పైపులైన్ మరమత్తులు చేయించి పైన కాంక్రీటు చేయిస్తానని అన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ అభివృద్ధి

తొర్రూరు, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): ప్రజా గోస-బీజేపి భరోసా యాత్ర లో బాగంగా తొర్రూర్ లో చింతలపల్లి రోడ్ వద్ద శక్తి కేంద్రం ఇంఛార్జి పూసాల శ్రీమాన్,, శివాజీ నగర్ లో కొలుపుల శంకర్,మరియు హరిపిరాల గ్రామంలో పులుగుజ్జ సాయి ఆధ్వర్యంలోఈరోజు స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ ప్రజాకంఠక పాలనకు చరమగీతం పాడి రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని జోస్యం చెప్పారు.కేసిఆర్ అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో లిక్కర్ మాఫియా ,డ్రగ్స్ మాఫియా, సాండ్ మాఫియా రాజ్యమేలుతోంది అని తెలిపారు.నిజాం కంటే దారుణంగా ప్రజలపై పన్నుల భారం మోపి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు అని తెలిపారు.విద్యా,వైద్య రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని తెలిపారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని డబుల్ ఇంజన్ సర్కారు తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని తెలిపారు.పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుంది అని తెలిపారు.కేంద్రం ఇస్తున్న నిధులను కేసిఆర్ సర్కారు దారి మళ్లించి వాటి పేర్లు మార్చి తామే ఇస్తున్నట్ల గొప్పలు చెప్పుకొంటూ ప్రజలను మోసం చేస్తోన్న కేసీఆర్ కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధం గా ఉన్నారని ఆయన తెలిపారు.




రాబోయే రోజుల లో రాష్ట్రంలో కమలం జెండా ఎగురడం ఖాయం అని రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, పాకనాటి ధామోధర్ రెడ్డి, తొర్రూరు అర్బన్ మరియు రూరల్ మండలం అధ్యక్షుడు పల్లె కుమార్, బొచ్చు సురేష్, జిల్లా నాయకులు రంగు రాములు, రాం మోహన్ రెడ్డి, రచ్చ కుమార్,పూసాల శ్రీమాన్, అలిసేరి రవిబాబు, కస్తూరి పులేందర్,పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్,వినయ్ శర్మ, నూకల నవీన్, శివ,సాయి, సంతోష్, రాజేందర్,రాజు, ఉదయ్,లతో పాటుగా పెద్ద ఎత్తున ఆయా కాలనీ వాసులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్

డోర్నకల్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మండలంలోని ములకలపల్లి గ్రామంలో సర్పంచ్ జవ్వాజి రాంప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన రెడ్యానాయక్ గ్రంథాలయాన్ని పరిశీలించి బుక్స్ చదివారు. యువతకు గ్రంథాలయము ఎంతో ఉపయోగపడుతుందని జ్ఞానాన్ని పెంచుకోవడానికి ఇది ఒక దేవాలయం అని అన్నారు. యువతకు మానసిక ఉల్లాసం ఆటలపై ఆసక్తి కలుగుటకు క్రీడా ప్రాంగణం అవసరమని పేర్కొన్నారు. అందుకే ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఉండాలని సూచిస్తున్నారని ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వీరన్న, జడ్పిటిసి కమల రామనాథం, ఎంపీపీ బాలు నాయక్, ఎంపీటీసీ నాగమణి మధుసూదన్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బోయినపల్లి వెంకన్న, మండల మహిళా అధ్యక్షురాలు హైమావతి, డిఎస్ కృష్ణ, అధికారులు బిఆర్ఎస్ నాయకులు, అంబేద్కర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంగ్లా ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు

మరిపెడ, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహిస్తున్న మూడు జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ బంగ్లా ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం టోర్నీ నిర్వాహకులు బి.కుమార్, బి.నరేష్, బి.కిషన్ లను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలు మానసిక ప్రశాంతతతో పాటు,శారీరక దారుఢ్యం కలిగిస్తాయని,పోటీ తత్వం పెంపొందిస్తాయని,క్రీడాకారులు గెలిచిన,ఓడిన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. అదేవిధంగా నాణ్యత ప్రమాణాలతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి, ఆదర్శంగా నిలవాలని నిర్వాహకులు సూచించారు. అభివృద్ధి పదంలో దూసుకొని పోతున్న మరిపెడ మండలానికి క్రీడల పరంగా కూడా పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ లీడర్స్ మహేందర్ రెడ్డి,రాంబాబు, రవీందర్,వెంకన్న,కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కంటివెలుగు విజయవంతం

మరిపెడ, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): కంటి మసకతో బాధపడుతున్న వేలమందికి సిఎం కెసిఆర్ వెలుగు ఇచ్చారని, కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం గ్రామ గ్రామాన విజయవంతంగా కొనసాగుతుందని ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబునాయక్, జడ్పిటిసి తేజావత్ శారదా రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం వారు మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ జనక మణి ఇద్దయ్యతో కలిసి ప్రారంభించార ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యమే సిఎం కెసిఆర్ లక్ష్యమని, అందులో భాగంగానే రెండో విడత కంటి తెలుగు కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. వైద్య పరీక్షలకు వచ్చే నాలికి వారి వారి అవసరాలను బట్టి కంటి అద్దాలు కూడా ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఖరీదైన కంటి వైద్య పరీక్షలను శిబిరాలలో ఉచితంగా చేయించుకుని ప్రభుత్వం ఇస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం లబ్ధిదారులకు కళ్ల అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జినక మణి ఇద్దయ్యా, ఎంపిటిసి బానోతు బుజ్జి భద్యానాయక్, డాక్టర్స్, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ కుటుంబానికి ఆర్థిక చేయూత

మరిపెడ, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఆర్ఎంపీగా వైద్య సేవలు అందిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆర్ఎంపీ రామాచారి కుటుంబానికి మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మాకుల తండావాసులు అండగా నిలిచారు. బుధవారం కౌన్సిలర్ హతీరాం ఆధ్వర్యంలో రమాచారి కుటుంబానికి రూ.20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. వైద్యాన్ని దైవంగా భావించే రామాచారి లాభాపేక్షతో చూడకుండా సేవే ప్రధానంగా గ్రామీణ మారుమూల తండాలలో వైద్య సేవలు చేశారని తమ తండావాసులకు కూడా చాలా సంవత్సరాలుగా ఆయన వైద్య సేవలు చేసి మా మనసులలో స్థానం సంపాదించుకున్నారని గుర్తు చేసుకున్నారు. భౌతికంగా ఆయన లేకున్నా ఆయన కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.శంకర్, ఈ.సెటురామ్, వీరన్న, సేవ్య, పంతుల్య, బాలు, సుందర్, సీతారాం, హుస్సేన్, జామ్లా, బద్రు, బాబు, కాస్య, రాములు, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీ షర్ట్‌లు, లోయర్లు పంపిణీ



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మహబూబాబాద్‌లో నిర్వహిస్తున్న మున్సిపల్ కప్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు ప్రముఖ న్యాయవాది, తెలంగాణ జాగృతి యూత్ పట్టణ అధ్యక్షులు సింగారపు శ్రీకర్ క్రీడాకారులకు టీ షర్టులు, లోయర్లను అందజేశారు.

# క్రీడలతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి



మిరుదొడ్డి, ఫిబ్రవరి 22, మనం న్యూస్ః యువత క్రీడలతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కేసీఆర్ కప్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసింది. ఫైనల్ మ్యాచ్ ఎంసిఏ మిరుదొడ్డి వర్సెస్ అంజని 11 సిద్దిపేట జట్లు తలపడ్డాయి. నిర్ణీత 14 ఓవర్లలో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎంసిఏ మిరుదొడ్డి జట్టు 85 పరుగులు చేయగా అంజని 11 సిద్దిపేట జట్టు 12.2 ఓవర్లలో లక్ష్యాన్ని చేదించి విజేతగా నిలిచింది. గెలుపొందిన జట్టుకు రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి రూ. 20 వేల నగదుతోపాటు విన్నర్ ట్రోఫీ అందజేశారు. రన్నరప్‌గా మిగిలిన మిరుదొడ్డి జట్టుకు రూ.10 వేల నగదుతోపాటు బహుమతి అందజేశారు. ఈ టోర్నమెంట్‌తో గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని గుర్తించడం జరిగిందన్నరు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామగ్రామాన క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలుపే లక్ష్యంగా క్రీడాకారులు ముందుకు సాగాలన్నారు. కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన కేసీఆర్ కప్ టోర్నమెంట్‌ను ముందుండి నిర్వహించిన మిరుదొడ్డి క్రికెట్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, జిల్లా నాయకులు లింగం, యువజన విభాగం నాయకులు కొండాపూర్ నరేష్, శ్రీకాంత్‌గౌడ్‌తోపాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): కంటి వెలుగులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జంగాల బజార్ కమిటీ హాల్ కు కంటి వెలుగు షిఫ్ట్ అయినందున ఏడో వార్డ్ ఎనిమిదో వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి వెలుగు



అనూహ్యస్పందన ఉందన్నారు. కంటి వెలుగు పరీక్ష నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కార్యక్రమాన్ని విజయంతో చేస్తామన్నారు.కంటికి వెలుగుకు ఇప్పటివరకు మంచి అనుయాస్పందన ఉందన్నారు అన్ని వార్డుల యందు ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. కంటి చూపును నిర్లక్ష్యం చేస్తున్న వారికి చైతన్య పరచాలని బాధితులకు పరీక్షల అనంతరం అక్కడే కళ్ళజోడును అందించామన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ ఎనమనేని శ్రీనివాసరావు. వార్డ్ కౌన్సిలర్ గజానంద్. నాయకులు పూలమ్మ. కంటి వెలుగు సంబంధించిన సిబ్బంది ఆశలు. ఆర్పీలు. అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభకు అధికారుల గైర్హాజరు

మిరుదొడ్డి, ఫిబ్రవరి 22, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలో గ్రామ సభకు అధికారులు రావాల్సి ఉండగా అధికారులు గైర్హాజరు కావడంపై స్థానిక సర్పంచ్ రాములు, ఎంపిటిసి - 1 నర్సింలుతోపాటు పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు మండిపడ్డారు. ప్రజల సమస్యలను విన్నవించుకుందామని ప్రజలు గ్రామసభకు వస్తే ఏ ఒక్క శాఖకు సంబంధించిన అధికారి రాకపోవడంతో గ్రామసభను బహిష్కరించారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని సర్పంచ్ రాములు, ఎంపిటిసి - 1 నర్సింలు తెలిపారు. ఎప్పుడు గ్రామ సభ నిర్వహించినా అధికారులు పూర్తి స్థాయిలో రాకపోవడంతో



గ్రామాభివృద్ధి కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఉంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికి ఎన్నిసార్లు గ్రామసభ నిర్వహించినా అధికారులు రాకపోవడంతో ఎక్కడిపనులు ఎక్కడే నిలిచిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు స్పందించి గ్రామసభకు రాని అధికారులపై చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఇదేవిధంగా అధికారులు వ్యవహరిస్తే మాత్రం ప్రజలు తమ రీతిలో సరైన సమాధానం చెప్తారన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని పంచాయతీ కార్యదర్శి ఫయీమ్, సర్పంచ్ రాములు, ఎంపిటిసి నర్సింలుకు సూచించారు.

# సామాజిక సేవలో యువత ముందుండాలి

తొర్రూర్, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని మహబూబాద్ జిల్లా రైతు సమన్వయ కమిటీ నెంబర్ రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు.ఉపసర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు, మడిపల్లి ఉప సర్పంచ్ నల్లూరి రామలింగం జన్మదిన వేడుకల సందర్భంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలో మహబూబాద్ జిల్లా రైతు సమన్వయ కమిటీ నెంబర్ రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథులుగా పిఎసిఎస్ చైర్మన్ వరంగల్ డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్, తొర్రూర్ ఎస్సై గండ్రాతి సతీష్ చేతులమీదగా బుధవారం 300మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అన్నదానం





చేయడం వల్ల పది మంది ఆకలి తీర్చినవారిమవుతామని అన్నారు.ఆకలితో ఉన్న పేదల కడుపు నింపడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ తూర్పాటి సంగీత రవి, పేర్ల జమున జంప,నర్కుటి గజానందు, చెకిలేల మనీరాజ్, తూనం శ్రవణ్, గ్రామ సర్పంచులు నరేండ్ల శ్రీపాల్ రెడ్డి, వల్లపు శోభ, యాకయ్య, వెల్పుల అంజలి, ఐలయ్య, ఉపసర్పంచులు ఫొరం సుగర్ నేని పినకపానీ, మడిపల్లి గ్రామస్తులు రావుల అనిల్ రెడ్డి, గడిల పుల్లయ్య, నాయకులు తెగల వెంకట్ రెడ్డి, బల్నే రామ్మూర్తి, మంకాల ప్రభాకర్, దేవేందర్, బుడిది యాకన్న, మంకాల శ్రీనివాస్, పాలెపు శ్రీకాంత్,గోల్లిపల్లి వెంకటేష్, సందేల రాజు, బేకరీ అన్వర్, మొటం సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట

## బాధిత కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

మిరుదొడ్డి, ఫిబ్రవరి 22, మనం న్యూస్ః బాధిత కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని మోతె సర్పంచ్ వంజరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జంగం ఎల్లయ్య, తలారి బిక్షపతి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ 50 కిలోల చొప్పున బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయంగా బియ్యం అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారి కుటుంబానికిఅ ందేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, యాదయ్య, రవి, రంజిత్, చంద్రం, నరేష్‌టెడ్డి, చంద్రం, భాస్కర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు



మిరుదొడ్డి, ఫిబ్రవరి 22, మనం న్యూస్ః నిరుపేద కుటుంబాలకు అండగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషి చేస్తున్నారని బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు అన్నారు. బుధవారం మిరుదొడ్డి గ్రామంలో కానుగంటి మల్లేశం కూతురు వివాహానికి క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు మాటాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాల మేరకు నిరుపేద కుటుంబానికి చెందిన కానుగంటి మల్లేశం కూతురు వివాహానికి క్వింటాల్ బియ్యం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు మల్లేశం, శ్రీనివాస్, స్వామి, సదానందం, రాములు, సంజీవ్, రాజు, కుమార్, మహేష్, యాదగిరితోపాటు తదితరులు ఉన్నారు.

## నట్టల నివారణ మందు పంపిణీ

దౌల్తాబాద్, ఫిబ్రవరి 22, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక సంస్థ ఆధ్వర్యంలో జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని సర్పంచ్ గడ్డమీది భాగ్య ఎల్లం, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు బండారు దేవేందర్ అన్నారు. బుధవారం రోజున మండల పరిధిలోని తిరుమలాపూర్‌లో ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు గొర్రెలు, మేకల నిట్టల నివారణకు మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుసంపద వృద్ధికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవాలకు నట్టల నివారణ మందు వేయించి వాటిని ఆరోగ్యంగా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డా. రాజిరెడ్డి, నర్సింలు, గొల్లకాపర్లు బీరయ్య, రాజు, శ్రీను, సాయిలు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌తో అంగన్‌వాడీ ఆయా శాంతి మృతి

గార్ల, ఫిబ్రవరి 22 (మనం ప్రతినిధి): బ్రెయిన్ స్ట్రోక్ తో అంగన్వాడీ ఆయా శాంతి మృతిచెందిన సంఘటన బుధవారం గార్ల మండలం సర్వాన్ తండాలో చోటుచేసుకుంది.గార్ల మండలం చిన్నకిష్టపురం పంచాయతీ పరధిలోని సర్వాన్ తండా లో అంగన్ వాడి ఆయాగా పనిచేస్తున్న బోడ శాంతి (54) బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించారు.పేద గిరిజన కుటుంబానికి చెందిన శాంతి దశాబ్దాల కాలం గా చాలి చాలని వేతనాలతో అంగన్ వాడీ అయా గ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది.శాంతి మృతదేహం పై సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, అంగన్ వాడీ జిల్లా నాయకులు నీలా దేవి, నాయకులు సిహెచ్ మౌనిక లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతి చెందిన అయా కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని, కుటుంబం లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. శాంతి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు నివాళులు అర్పించిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ కందు నూరి శ్రీనివాస్ జిల్లా మండల నాయకులు నీలా మౌనిక అంగన్వాడి ఆయాలు తదితరులు ఉన్నారు.

## పేద, చిరు వ్యాపారస్తులకు కుట్టుమిషన్‌లు పంపిణి చేసిన చేతనా ఫౌండేషన్




బయ్యారం, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మండలంలోని కొత్తపేట రైతువేదిక నందు బయ్యారం మండలం భరాస పార్టీ అధ్యక్షులు వైస్ ఎంపీపీ తాత గణేష్ ఆధ్వర్యంలోచేతన ఫౌండేషన్ వారి సహకారంతో అర్హులైన గార్ల,బయ్యారం మండలంలోని నిరుపేదలకు ఆరు కుట్టుమిషన్లు, ఇరవై తోపుడు బండ్లు,ఒక గ్రైండర్ఇల్లందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ చేతులమీదుగా బుధవారం అందించడం జరిగిందిఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.... చేతన ఫౌండేషన్ ఇంతకుముందు ఇలాంటి వారికి కావలసిన సామాగ్రిని అందించడమే కాకుండ కరోనా కాలంలో ఎన్నో కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందించి ఆడుకున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దవ్మాలపాటి వెంకటేశ్వరరావు సర్పంచ్ ఇర్పా మమత గ్రామ భరాస అధ్యక్షులు రావూరి శరత్ బాబు , పరుచూరి వెంకటేశ్వరరావు, చేతన ఫౌండర్ వెనిగళ్ళ రవికుమార్-రేణుక, అధ్యక్షులు వెనిగళ్ళ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, సెక్రటరీ రంగారావు, సభ్యులు దొండా సీతారామయ్య, నవీన్, రషర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆండర్సన్ ప్రపంచ రికార్డు!

## ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నెంబర్ 1 బౌలర్‌గా అవతరణ



లండన్: ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 బౌలర్‌గా అవతరించాడు. న్యూజిలాండ్‌లో మౌంట్ మాంగనీయ్‌లో జరిగిన తొలి టెస్టులో ఏడు వికెట్లతో సత్తా చాటి.. అగ్రస్థానానికి ఎగబాకాడు. దాదాపు ఐదున్నరేళ్ల తర్వాత టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో మొదటి ర్యాంకుకు చేరుకున్నాడు. ఆండర్సన్ ఈ ఫీట్ నమోదు చేయడం ఇది ఆరోసారి.ఆస్ట్రేలియా కెప్టెన్, ఫాస్ట్ బౌలర్ ప్యాట్ కమిన్స్, టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను వెనక్కి నెట్టి మొదటి స్థానం ఆక్రమించాడు. ఈ క్రమంలో ఆండర్సన్ 87 ఏళ్ల నాటి రికార్డు బద్దలుకొట్టాడు.

### 87 ఏళ్ల రికార్డు బద్దలు

అత్యధిక వయసులో టెస్టు నంబర్ 1 బౌలర్‌గా అవతరించిన క్రికెటర్‌గా నిలిచాడు. 40 ఏళ్ల 207 రోజుల వయసులో ఈ ఫీట్ నమోదు చేశాడు. గతంలో ఈ రికార్డు ఆస్ట్రేలియా దిగ్గజం క్లారీ గ్రిమెట్ పేరిట ఉండేది. 1936లో 44 ఏళ్ల 2 నెలల వయసులో ఆయన ఈ ఘనత సాధించాడు. ఇక ప్రస్తుతం యువ ఆటగాళ్ల నుంచి తీవ్ర పోటీ నెలకొన్న తరుణంలో 40 ఏళ్ల దాకా జట్టులో కొనసాగడం కాస్త కష్టమే. కాబట్టి ఇప్పటికైతే ఆండర్సన్ రికార్డుకు ఎసరు పెట్టేవాళ్లు లేరని చెప్పవచ్చు.

### అశ్విన్‌తో పొంచి ఉన్న ప్రమాదం

ఇక కివీస్‌తో సిరీస్‌లో సత్తా చాటిన ఆండర్సన్ ఇప్పటికే పలు రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు అగ్రస్థానానికి ఎగబాకి మరో ఘనత తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే, టీమిండియా స్పిన్నర్ అశ్విన్‌తో ఆండర్సన్ మొదటి ర్యాంకుకు ప్రమాదం పొంచి ఉంది. ఇంగ్లండ్‌కు కివీస్‌తో ప్రస్తుతం మిగిలి ఉన్నది ఒకే ఒక టెస్టు. దీంతో ఆండర్సన్ న్యూజిలాండ్‌తో మిగిలిన మ్యాచ్‌లో ఎలా రాణిస్తాడో వేచిచూడాల్సి ఉంది. అదే సమయంలో బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఇప్పటికే ఆస్ట్రేలియాతో తొలి రెండు టెస్టుల్లో 14 వికెట్లు పడగొట్టాడు అశ్విన్.

### అశూకు నల్లేరు మీద నడకే

ఆసీస్‌తో ఇంకా రెండు టెస్టులు మిగిలి ఉన్నాయి. స్వదేశంలో అదీ తనకు అచ్చొచ్చిన పిచ్‌లపై ఈ స్పిన్ బౌలర్ చెలరేగడం ఖాయం. కాబట్టి స్వల్పకాలంలోనే అశ్విన్,.. కేవలం తనకంటే రెండు పాయింట్లు మాత్రమే ఎక్కువగా కలిగి ఉన్న ఆండర్సన్‌ను వెనక్కినెట్టడం సులువే.ఆసీస్ కెప్టెన్ కమిన్స్‌తో పోటీ ఉందని భావించినా.. అతడు అత్యవసరంగా స్వదేశానికి తిరిగి వెళ్లడం.. మళ్లీ వస్తాడో లేదో తెలియకపోవడం ర్యాంకింగ్‌పై ప్రభావం చూపుతుంది. కాబట్టి అశ్విన్‌కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అగ్రస్థానానికి చేరుకోవడం 36 ఏళ్ల అశూకు నల్లేరు మీద నడకే!

తాజా ర్యాంకింగ్స్ టాప్-5లో ఉన్నది వీళ్లే

1. జేమ్స్ ఆండర్సన్- ఇంగ్లండ్- 866 పాయింట్లు
2. రవిచంద్రన్ అశ్విన్- ఇండియా- 864 పాయింట్లు
3. ప్యాట్ కమిన్స్- ఆస్ట్రేలియా- 858 పాయింట్లు
4. ఓలీ రాబిన్సన్- ఇంగ్లండ్- 820 పాయింట్లు

## స్పిన్‌ను ఎదుర్కోవడం ఓ ఆర్ట్..

### ఆసీస్ బ్యాటింగ్‌లో అదే లోపించింది: వెంగ్‌సర్కార్



న్యూఢిల్లీ: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో వరుసగా రెండు టెస్టుల్లోనూ టీమ్‌ఇండియా చేతిలో ఆసీస్ ఓటమిపాలైంది. దీంతో నాలుగు టెస్టుల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఢిల్లీ వేదికగా జరిగిన రెండో టెస్టులో మరీ దారుణంగా ఆస్ట్రేలియా ఓడిపోవడంపై భారత మాజీ కెప్టెన్ దిలీప్ వెంగ్‌సర్కార్ కీలక వ్యాఖ్యలు చేశాడు. టీమ్‌ఇండియాతో పోలిస్తే ఆసీస్ బ్యాటర్ల నైపుణ్యం సరిపోలేదని పేర్కొన్నాడు. స్పిన్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌లపై బ్యాటింగ్ చేయడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపాడు. స్వీప్ షాట్లను కొట్టి పరుగులు రాబడదామని ప్రయత్నించి విఫలమయ్యారని.. అందుకే స్పిన్‌ను ఆడేంత నైపుణ్యం వారి వద్ద లేదని వ్యాఖ్యానించాడు. ''స్పిన్ బౌలింగ్‌లో బ్యాటింగ్ చేయడం ఓ ఆర్ట్. దురదృష్టవశాత్తూ ఆసీస్ బ్యాటర్లలో అదే లోపించింది. నాణ్యమైన స్పిన్‌ను ఎదుర్కోవడానికి సరైన విధానం అవలంబించలేదు. స్వీప్ చేయాలనే మీ ప్లానింగ్ బాగానే ఉన్నప్పటికీ.. కొద్దిపాటి పొరపాటు జరిగినా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఆఫ్ స్పిన్ బౌలింగ్లో హుక్ షాట్ కొట్టడం ఎంత కష్టమో.. స్పిన్‌ల్లో ప్రతిసారి స్వీప్ చేయాలని అనుకోవడం కూడా ఇబ్బందే. ఫుట్‌వర్క్ చాలా దారుణంగా ఉంది. ఉత్తమ స్థాయి ఆటతీరు కనిపించలేదు. క్రీజ్లో నుంచి ముందుకొచ్చి.. ఆడిన బ్యాటర్ను చూడలేక పోయా. రివర్స్ స్వీప్ ద్వారా పరుగులు రాబట్టవచ్చని కొన్నిసార్లు అనుకోవచ్చు. బంతి మిస్ అయితే ఎల్బీగా వెనుదిరగక తప్పదు. డీఆర్ఎస్లు కూడా రక్షించలేవు. అందుకే, బాల్ టైమింగ్ను అర్థం చేసుకొని ఆడాలి'' అని వెంగ్సర్కార్ తెలిపాడు. భారత్ – ఆసీస్ జట్ల మధ్య మార్చి 1 నుంచి మూడో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది.

## భారత్‌లో వరల్డ్ కప్ ట్రోఫీ గెలవడమే లక్ష్యం

### పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజం



ఇస్లామాబాద్: వన్డే వరల్డ్ కప్-2023 ట్రోఫీ గెలవడమే తన ప్రధాన లక్ష్యమని పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజం అన్నాడు. కెరీర్‌లో తాను సాధించాల్సింది ఇంకెంతో ఉం దని.. అయితే, అన్నిటికంటే భారత్‌లో జరుగనున్న మెగా టోర్నీలో జట్టును విజేతగా నిలపడమే ముఖ్యమని పేర్కొన్నాడు. గతేడాది అద్భుత ప్రదర్శనతో ఐసీసీ మెన్స్ వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా బాబర్ నిలిచిన సంగతి తెలిసిందే.

**పెషావర్ కెప్టెన్‌గా..**

అదే విధంగా.. సర్ గ్యారీఫీల్ సోబర్స్ ట్రోఫీ కూడా గెలుచుకున్నాడు. ప్రస్తుతం అతడు స్వదేశంలో జరుగుతున్న పాకిస్తాన్ ప్రీమియర్ లీగ్‌తో బిజీగా ఉన్నాడు. పెషావర్ జల్మీ జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. ఇక తాజా ఎడిషన్‌లో ఇప్పటి వరకు మూడింట రెండు మ్యాచ్‌లు గెలిచిన బాబర్ బృందం.. పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో క్రికెట్ పాకిస్తాన్‌తో మాట్లాడిన బాబర్ ఆజం తన తదుపరి లక్ష్యాల గురించి చెప్పుకొచ్చాడు. **భారత్‌లో జరిగే ఐసీసీ టోర్నీ నెగ్గాలి**

''నేను కెరీర్‌లో సాధించాల్సింది చాలా ఉంది. అయితే, ఇప్పుడు నా ప్రధాన లక్ష్యం పీఎస్ఎల్లో తొలి సెంచరీ నమోదు చేయడం. అది కూడా ఈ ఏడాదే జరగాలి. అంతేకాకుండా ఇండియాలో జరుగనున్న ఐసీసీ వన్డే వరల్డ్ కప్-2023 టైటిల్ గెలవాలి. ప్రపంచకప్ ట్రోఫీ గెలిచిన జట్టుగా నా దేశానికి పేరు తీసుకురావాలి'' అని బాబర్ ఆజం పేర్కొన్నాడు. కాగా ఆసియా వన్డే కప్-2023 నిర్వహణకు సంబంధించి బీసీసీఐ- పీసీబీ మధ్య విభేదాలు తారస్థాయికి చేరిన విషయం తెలిసిందే.

**అంతసీన్ లేదంటున్న టీమిండియా ఫ్యాన్స్**

ఈ నేపథ్యంలో పాక్ నుంచి వేదికను తరలించే అంశంపై ఆసియా క్రికెట్ కౌన్సిల్ చర్చలు జరుపుతోంది. కాగా తమ దేశంలో ఆసియా కప్ ఆడేందుకు టీమిండియా రాకపోతే.. తాము కూడా భారత్‌లో వరల్డ్ కప్ ఆడమంటూ గతంలో పీసీబీ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బాబర్ ఈ మేరకు వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇక బాబర్ వ్యాఖ్యలపై టీమిండియా ఫ్యాన్స్ తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ''భారత్‌లో టీమిండియా ఫేవరెట్. మా వాళ్లను దాటుకుని మీరు ట్రోఫీ సాధిస్తారా? అంత సీన్ లేదు. ఈసారి కప్ భారత్‌దే. నువ్వు ఇంకో మాట చెప్పు'' అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## ఉచితంగానే ఐపీఎల్ ప్రసారాలు..

### 4కే రెజల్యూషన్‌తో సిద్ధం

న్యూఢిల్లీ: భారత్‌లో ఐపీఎల్‌కు ఉన్న క్రేజే వేరు. క్రికెట్ అభిమానులు ప్రత్యేకంగా దీనికోసమే ఓటీటీ సబ్‌స్క్రిప్షన్ తీసుకుంటుంటారు. కానీ ఈసారి ఆ అవసరం ఉండకపోవచ్చు. ఐపీఎల్ డిజిటల్ ప్రసార హక్కులను పొందిన ముకేశ్ అంబానీ నేతృత్వంలోని వయాకామ్ 18 మీడియా లిమిటెడ్ ఉచితంగానే ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రసారం చేయనుందని సమాచారం. ఈ విషయాన్ని కంపెనీలోని ఇద్దరు ఉన్నతోద్యోగులు ధ్రువీకరించినట్లు బ్లూమ్‌బెర్గ్ తెలిపింది. అలాగే వయాకామ్ ప్రతినిధులు దీన్ని ధ్రువీకరించినట్లు పలు జాతీయ మీడియా సంస్థలు సైతం కథనాలు ప్రచురించాయి. వయాకామ్ 18 నుంచి మాత్రం ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాలేదు.

**12 భాషల్లో..**

ఇప్పటి వరకు ఐపీఎల్ మ్యాచ్‌లను చూడడం కోసం అభిమానులు డిస్నీ+ హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉండేది. కానీ, ఈసారి డిజిటల్ ప్రసార హక్కులను వయాకామ్ 18 మీడియా 2.7 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకుంది. జియో సినిమా యాప్ ద్వారా మ్యాచ్‌లను ఉచితంగా ప్రసారం చేయనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ముగిసిన ఫిఫా ఫుట్‌బాల్ వరల్డ్ కప్ తరహాలోనే అభిమానులు ఐపీఎల్ మ్యాచ్‌లను సైతం వీక్షించొచ్చు. పైగా తెలుగు, హిందీ, ఇంగ్లిష్,




మరాఠీ, గుజరాతీ, బెంగాళీ, భోజ్‌పురీ సహా మొత్తం 12 భారతీయ భాషల్లో కామెంటరీ ఉండనున్నట్లు తెలుస్తోంది. మ్యాచ్, ఆటగాళ్ల గణాంకాలతో పాటు హీట్ మ్యాప్, పిచ్‌పై విశ్లేషణ వంటి వివరాలను సైతం మ్యాచ్ మధ్యలో తెరపై మనం ఎంచుకున్న భాషలో కనిపిస్తాయని సమాచారం.

**4కే రెజల్యూషన్‌తో..**

ఫిఫా వరల్డ్ కప్ సమయంలో అభిమానులు జియో సినిమా స్ట్రీమింగ్ క్వాలిటీపై విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈసారి ఆ సమస్యను అధిగమించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. మ్యాచ్‌లన్నింటినీ 4కే రెజల్యూషన్ (అల్ట్రా హెచ్‌డీ)లో ప్రసారం చేయనున్నట్లు తెలుస్తోంది. పైగా ఫిఫా మ్యాచ్‌ల తరహాలోనే మల్టీక్యామ్ టెక్నాలజీతో వివిధ కోణాల్లో మ్యాచ్‌లను వీక్షించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు సమాచారం.

**అందుకే ఉచితం!**

వాణిజ్య ప్రకటనల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా వయాకామ్ మ్యాచ్‌లను ఉచితంగా ప్రసారం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. భారత్‌లో గూగుల్, ఫేస్‌బుక్ వంటి వేదికలు ఉచితంగానే సేవలందిస్తూ ప్రకటనల ద్వారా భారీ ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయి. సబ్‌స్క్రిప్షన్ ద్వారా సేవలను ఆఫర్ చేస్తున్న ఓటీటీ వేదికలతో పోలిస్తే అవి మంచి సక్సెస్‌ను సాధించాయి. ఈ నేపథ్యంలోనే వయాకామ్ సైతం ఆ మార్గాన్ని అనుసరించే యోచనలో ఉన్నట్లు కనిపిస్తోంది. పైగా అత్యధిక మందిని ఇంటర్నెట్ సేవల వినియోగ పరిధిలోకి తీసుకురావాలనే జియో లక్ష్యం సైతం నెరవేరే అవకాశం ఉంది. దాదాపు 50 కోట్ల మంది ఐపీఎల్‌ను వీక్షించే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. మరోవైపు 5జీ సేవల్ని ఇటీవలే ప్రారంభించిన జియో.. కస్టమర్లను వేగంగా దాని పరిధిలోకి తీసుకురావాలన్న లక్ష్యానికి కూడా ఇది దోహదం చేయనుంది. ఐపీఎల్ 2023 సీజన్ మార్చి 31 నుంచి ప్రారంభం కానుంది. దాదాపు ఎనిమిది వారాల పాటు ఈ టోర్నీ కొనసాగ నుంది. మొత్తం 74 మ్యాచ్‌లు జరగనున్నాయి.

## ధోనీ ఐపీఎల్ కెరీర్ చివరి దశకు చేరుకున్నట్లే : మ్యాథ్యూ హేడెన్



న్యూఢిల్లీ: మార్చి 31వ తేదీ నుంచి ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానుంది. దాదాపు మూడేళ్ల తర్వాత హోమ్ గ్రౌండ్‌లో మ్యాచ్‌లను చూసే అవకాశం అభిమానులకు లభించనుంది. సొంత మైదానాల్లో ఏడు, ప్రత్యర్థికి చెందిన స్టేడియాల్లో మరో ఏడు మ్యాచ్‌లను ప్రతి జట్టూ ఆడాల్సి ఉంటుంది. గతేడాది ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ – చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్‌తో మెగా టోర్నీ మొదలు కానుంది. ఎంఎస్ ధోనీ మళ్లీ చెపాక్ స్టేడియంలో అడుగు పెట్టడంపై అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ధోనీకిదే చివరి సీజన్‌గా భావిస్తున్న తరుణంలో సొంత మైదానంలో ఎలా ఆడతాడనేది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో ధోనీ చెపాక్‌లో ఆడబోతుండటంపై ఆసీస్ మాజీ ఓపెనర్ మ్యాథ్యూ హేడెన్ ఆనందం వ్యక్తం చేశాడు. గతంలో హేడెన్ సీఎస్‌కే తరపున తొలి మూడు సీజన్లు ఆడాడు.''మరోసారి చెపాక్ వేదికగా ఆడనుండటం అద్భుతంగా ఉండబోతోంది. గత సీజన్ చివరిలోనే తాను మళ్లీ తిరిగి వస్తానని ధోనీ చెప్పాడు. ఇప్పటి వరకు అధినాయకుడి చుట్టూ యెల్లో ఆర్మీ తిరుగుతూ ఉంది. చాలాఏళ్ల నుంచి చెన్నైను నడిపిస్తున్నాడు. కచ్చితంగా ధోనీ ఐపీఎల్ కెరీర్ ముగింపు దశకు వచ్చిందని భావిస్తున్నా. అందుకే, కొన్ని మ్యాచ్‌లు అభిమానులతో పాటు చెన్నైకి కీలకంగా మారుతాయి. ఈ సీజన్‌లో ధోనీ ఆటే సీఎస్కేకు కీలకం అవుతుంది'' అని మ్యాథ్యూ హేడెన్ తెలిపాడు. ఐపీఎల్ 2023 సీజన్‌లో 18 డబుల్ హెడర్స్ (ఒకే రోజు రెండు మ్యాచ్‌లు) ఉన్నాయి. మ్యాచ్‌లు మధ్యాహ్నం 3.30 గంటలకు, రాత్రి 7.30 గంటలకు ప్రారంభమవుతాయి.

---

## అన్నా.. మరీ నువ్వలా భయపెట్టకే..

### 'నేను' సినిమా గుర్తొస్తుంది



అల్లరి నరేష్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. విలన్ అవ్వాలని ఇండస్ట్రీలో అడుగుపెట్టి కామెడీ హీరోగా మారాడు. ఇక మధ్య మధ్యలో ఆయన తనలోని విలనిజాన్ని కూడా చూపించాడు. అల్లరి నరేష్.. హీరోగా, విలన్ గా నటించిన చిత్రం నేను. అందులో నరేష్ పాత్రను చూస్తే భయపడకుండా ఉండలేం. ఒక సైకో లవర్‌గా అల్లరి నరేష్ పాత్ర ఆ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. ఇక అదే సినిమాను గుర్తుచేస్తోంది ప్రస్తుతం అల్లరోడు నటిస్తున్న ఉగ్రం. విజయ్ కనకమేడల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ ఈరోజు రిలీజ్ చేశారు. టీజర్‌లో నరేష్ పోలీసాఫీసర్‌గా కనిపించాడు. నిజాయితీగా డ్యూటీ చేయడం వలన కుటుంబాన్ని పోగోట్టుకున్న ఒక పోలీసాఫీసర్.. విలన్స్ పై రివెంజ్ ఎలా తీర్చుకున్నాడు అనేది కథగా తెలుస్తోంది.ఇక ఇక్కడవరకు బాగానే ఉన్నా.. సినిమాలో నరేష్ రెండు విభిన్నమైన లుక్స్ తో కనిపించాడు. పోలీసాఫీసర్ లుక్‌లో మీసకట్టు, హెయిర్‌తో కనిపించిన నరేష్.. పగ తీర్చుకున్నప్పుడు మాత్రం ఫుల్ హెయిర్ కట్ తో కనిపించాడు. టీజర్ ఈవెంట్ లో కూడా నరేష్ ఆ లుక్ తోనే కనిపించాడు. అదే లుక్ నేను సినిమాలో కనిపిస్తుంది. దీంతో నేను లో లానే నరేష్ భయపెడతాడా..? అని అభిమానులు చర్చించుకుంటున్నారు. అప్పటి ఫోటోలను ఇప్పటి ఫోటోలను పక్క పక్కన పెట్టి అన్నా.. మరీ నువ్వలా భయపెట్టకే.. 'నేను' సినిమా గుర్తొస్తుంది అంటూ కామెంట్స్ పెడుతున్నారు. నాంది సినిమాతో మంచి హిట్ ను అందుకున్న నరేష్.. ఈ సినిమాతో ఎలాంటి హిట్ ను అందుకుంటాడో చూడాలి.

## బుట్టబొమ్మ 'మహానటి' అయ్యుంటే..



ఇవాళ నెటిజన్లు చాలా షార్ప్‌గా ఉన్నారు. వాళ్ళ ఐక్యూ అంతా సోషల్ మీడియాలో ప్రదర్శించేస్తున్నారు. ఒక హీరో ఓ సినిమా చేసి సూపర్ హిట్ కొట్టిన తర్వాత, ఆ క్యారెక్టర్ మా హీరోకి పడి ఉంటేనా అంటూ గొప్పలు చెప్పుకునే ఫ్యాన్స్ మనకు చాలా మందే సోషల్ మీడియాలో కనిపిస్తుంటారు.అలానే 'ఫలానా సినిమాలో ఫలానా క్యారెక్టర్ ఫలానా నటి చేసింది కానీ ఆమె బదులు ఈమె చేసి ఉంటే ఎక్కడికో వెళ్ళిపోయి ఉండేద'ని గప్పాలు కొట్టే వారికీ కొదవలేదు. 'మహానటి' మూవీ విడుదలైన తర్వాత అందులో కీర్తి సురేశ్ నటనను మెచ్చుకోని వారు లేరంటే అతిశయోక్తి కాదు. సావిత్రి అంత లావుగా కీర్తీ లేకపోయినా తన హావభావాలతో ప్రేక్షకులను కట్టిపడేసిందనే ప్రతి ఒక్కరూ అన్నారు. అంతేకాదు 'మహానటి'లో సావిత్రి పాత్రకు జీవం పోసి ఏకంగా జాతీయ అవార్డునే కైవసం చేసుకుంది కీర్తి సురేశ్. అయితే ఆమె తోటి హీరోయిన్ల అభిమానులు మాత్రం కీర్తికి అంత పేరు రావడాన్ని సహించలేకపోయారు. ఇప్పటికీ ఏదో రూపంలో తమ మనసులోని అక్కసును బయట పెట్టేస్తున్నారు. ఈ మధ్య కాలంలో టాలీవుడ్‌లో పూజా హెగ్డే హవా బాగానే సాగింది. ఆమె ఖాతాలో వరుస చిత్రాలు పడటమే కాదు అందులో కొన్ని మంచి విజయాన్ని కూడా సాధించాయి. ముఖ్యంగా 'అల వైకుంఠపురములో' సినిమా తర్వాత పూజను బుట్టబొమ్మ అని ముద్దుగా పిలుచుకోవడం కూడా మొదలైంది. ఇదిలా ఉంటే తాజాగా ఓ నెటిజన్ 'మహానటి' మా పూజకు పడుంటే!?' అంటూ ఓ ప్రశ్నను సోషల్ మీడియాలో సంధించాడు. అంతే వేల సంఖ్యలో దానికి కామెంట్స్ వచ్చేశాయి. చిత్రం ఏమంటే ఒక్కటంటే ఒక్కటి కూడా పాజిటివ్ కామెంట్ అందులో లేదు. 'కీర్తి సురేశ్ కూడా ఏమంత గొప్పగా ఆ పాత్ర చేయలేదు' అంటూ ఒకరో ఇద్దరూ వ్యాఖ్యానించారు అంతే!! మిగిలిన వాళ్ళ కామెంట్స్ చదివితే పాపం పూజా హెగ్డే 'నేను మరీ ఇంత బ్యాడ్ యాక్ట్రస్ నా!?' అని సందేహపడాల్సి వచ్చేది. కొందరైతే రకరకాల ఎమోజీస్ పెట్టి యాక్ అనేశారు. మరికొందరు బ్రహ్మానందం ఫేషియల్ ఎక్స్ ప్రెషన్స్ ను ఉపయోగిస్తూ తమ ఫీలింగ్స్ తెలిపారు. 'చూడలేక చచ్చుండేవాళ్ళమ'ని కొందరు, 'ఆ సినిమా పూజకు పనికి రాని పువ్వు అయ్యుండేద'ని మరి కొందరు, 'జెమినీ గణేశన్ క్యారెక్టర్ గురూజీ చేసేవారేమో' అని ఇంకొకరు వ్యాఖ్యానించారు. కొందరైతే మరో అడుగు ముందుకేసి, 'ఒక కంటి నుండి నీరు రావాలి అంటే నవరంధ్రాల నుండి తెప్పించేది' అని తేల్చేశారు. అంతేకాదు 'ప్రాజెక్ట్ కె' ఉండేది కాద'ని కూడా ఇంకొందరు కామెంట్ చేయడం విశేషం. ఏదేమైనా ఒకే ఒక్క ప్రశ్న వేలాది మందిలోని క్రియేటివిటీని భలే బయటపెట్టింది.

మనం సినిమా

## పెళ్లిపై క్లారిటీ ఇచ్చిన హీరోయిన్



హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ నిర్మాత జాకీ భగ్నానీతో పీకల్లోతు ప్రేమలో మునిగి తేలుతున్న సంగతి తెలిసిందే! ఇద్దరూ చెట్టాపట్టాలేసుకుని తిరుగుతూ అప్పుడప్పుడూ మీడియాకు సైతం చిక్కుతుంటారు. అయితే రకుల్ ప్రియుడితో పెళ్లికి రెడీ అయిందంటూ తరచూ ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్గా మారడం సర్వసాధారణమైపోయింది. రకుల్ సోదరుడు అమన్ సైతం వారి పెళ్లి వార్తలను ధృవీకరించాడని లేటెస్ట్గా ఓ రూమర్ మొదలైంది. తాజాగా దీనిపై స్పందించిందీ బ్యూటీ. 'నా పెళ్లి గురించి ప్రతివారం ఏదో ఒక వార్త వస్తూనే ఉంది. దాని ప్రకారం నేను గతేడాది నవంబర్‌లోనే పెళ్లి చేసుకున్నాను. ఇంతకీ మా పెళ్లి ఎలా జరిగిందో చెప్పనేలేదు? ప్రస్తుతానికి మా బిజీలో మేమున్నాం. పని గురించి తప్ప మాకు వేరే ధ్యాస లేదు' అని క్లారిటీ ఇచ్చింది. ఇంకా మాట్లాడుతూ.. 'సాధారణంగా నేను గూగుల్‌లో ఫుడ్ గురించి సెర్చ్ చేస్తుంటా.. దేంట్లో ఎంత క్యాలరీస్ ఉంటాయనేది తెలుసుకుంటా. కేవలం ఫుడ్, క్యాలరీస్, ఆరోగ్యం గురించే శోధిస్తుంటాను.నాకు వంటమాత్రం రాదు. పరమ దరిద్రంగా ఎలా వండాలో మీక్కావాలంటే నేను నేర్పిస్తాను. అది అందరికీ రాదు' అని పేర్కొంది రకుల్.

## ప్రముఖ యాంకర్, నటి మృతి



చిత్ర పరిశ్రమలో వరుస విషాదాలు ప్రేక్షకులను బెంబేలెత్తిస్తున్నాయి గత నాలుగు నెలలుగా వరుసగా సినీ ప్రముఖులు మరణ వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. ఈ నెలలోనే నలుగురు ప్రముఖులు మృతి చెందారు. ఇక తాజాగా ప్రముఖ మలయాళ నటి సుభి సురేష్ కన్నుమూసింది. మలయాళంలో యాంకర్ కమ్ నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న సుభి గత కొంత కాలంగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. ఇక ఈ వ్యాధి ఎక్కువ అవ్వడంతో ఇటీవలే కేరళలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చేరింది. అయితే ఆమె శరీరం.. చికిత్సకు స్పందించకపోవడంతో వ్యాధి ఎక్కువ అయ్యి బుధవారం హాస్పిటల్ లోనే మృతి చెందింది. సుభి సురేష్ వయస్సు 34. అతి చిన్న వయస్సులోనే ఆమె మృతి చెందడంతో మలయాళ ఇండస్ట్రీ మొత్తం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తుంది. ఇక సుభి సురేష్ మలయాళంలో మంచి యాంకర్.. అంటే కాకుండా మంచి సీరియల్ నటి. గృహనాథన్, తస్కర లహల సీరియల్స్‌తో మంచి పేరు తెచ్చుకుంది. పలు సినిమాల్లో కూడా ఆమె నటించింది. ఇక సుభి మరణవార్త విన్న పలువురు సినీ ప్రముఖులు ట్విట్టర్ ద్వారా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే ఈ మధ్యకాలంలో హీరోయిన్లు అరుదైన వ్యాధుల బారిన పడుతున్నారు. ఆ వ్యాధుల వలన ఇలా మరణిస్తున్నారు. ఆహార అలవాట్లు, వర్క్ అవుట్స్, అందం కోసం సర్జరీల వలన ఇలాంటి వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారని నెటిజన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చరణ్, నేను మా పిల్లలను అలానే పెంచుతాం..



'నేను డైమాండ్ స్పూన్‌తో పుట్టడానికి నా పేరెంట్స్ చాలా కష్టపడ్డారు. ఆ కష్టం విలువ నాకు తెలుసు. చరణ్, నేను కలిసి మా పిల్లలను కష్టం విలువ తెలిసేలా పెంచుతాం' అని మెగా కోడలు, రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల అన్నారు. తనపై వస్తున్న నెగెటివ్ వార్తలపై సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. ఆమె ఓ వీడియోని విడుదల చేశారు.ప్రతి ఒక్కరూ నన్ను చూసి డైమండ్ సిల్వర్ స్పూన్‌లో పుట్టానని అనుకుంటారు. అయితే అవన్నీ కావాలని నేను కోరుకోలేదు. నిజానికి నేను ఇంటి దగ్గరే రిలాక్స్‌గా కూర్చోవచ్చు. కానీ నాకంటూ ఏదో ఒక వైవిధ్యం పొందాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే నా పుట్టుకకు ఓ కారణముందని నమ్ముతాను. గొప్ప ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ కలిగి ఉండి కూడా చుట్టూ ఉన్న ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఏం చేయకపోతే నా జీవితానికి అర్థం లేదు. దయచేసి నా గురించి నెగెటివ్ గా రాసి నెగెటివిటీని స్ప్రెడ్ చెయ్యొద్దు' అని ఉపాసన కోరారు. రామ్ చరణ్ భార్యగా, బిజినెస్ ఉమన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు ఉపాసన. ప్రస్తుతం తాను గర్భవతి. త్వరలోనే ఆమె ఓ బిడ్డకు జన్మనివ్వబోతున్నారు.

## నా సినిమా లక్షమంది చూస్తే..

### రామ్ చరణ్ సినిమా కోటి మంది చూశారు: నాని



నెపోటిజం అనేది సినీ పరిశ్రమలో ఎప్పుడూ చర్చనీయాంశమే. పలువురు హీరోలు దీనిపై ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. తాజాగా ఈ అంశంపై టాలీవుడ్ యంగ్ హీరోలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రముఖ గాయని స్మిత వ్యాఖ్యాతగా అలరిస్తోన్న సెలబ్రెటీ టాక్ షో 'నిజం'. తాజాగా ఈ షోకు నాని, రానా దగ్గుబాటి గెస్టులుగా వెళ్లారు. వారికి నెపోటిజంపై ప్రశ్న ఎదురైంది.దీనిపై నాని మాట్లాడుతూ.. ''నా మొదటి సినిమాను లక్షమంది చూశారు. రామ్ చరణ్ మొదటి సినిమా కోటి మంది చూశారు. అలా చూసిన వాళ్లు కదా నెపోటిజాన్ని ప్రోత్సహిస్తోంది..!'' అని అన్నారు. ఇక దీనిపై రానా ''తల్లిదండ్రుల వారసత్వాన్ని నిలబెట్టే బాధ్యత పిల్లలపై ఉంటుంది. వారిని మరో గొప్ప స్థాయికి తీసుకెళ్లాలి. అప్పుడే పిల్లలు విజయం సాధించినట్లు. అలా చేయకపోతే వాళ్లు అన్ని వైపుల నుంచి రకరకాల మాటలు పడాల్సి ఉంటుంది'' అని తన అభిప్రాయాన్ని తెలిపాడు. దీనిపై వాళ్లిద్దరూ ఏం మాట్లాడారో పూర్తిగా తెలియాలంటే ఎపిసోడ్ వచ్చే వరకు వేచిచూడాల్సిందే.ఇక ప్రస్తుతం నాని 'దసరా' సినిమా పనుల్లో మునిగిపోయారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా తెరకెక్కుతోంది. నాని సరసన కీర్తి సురేష్ నటిస్తోన్న ఈ సినిమా పాటలు, పోస్టర్లు ఇప్పటికే అభిమానుల్లో అంచనాలు పెంచేశాయి. ఈ చిత్రం మార్చి 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'దసరా'లో నాని పూర్తి మాస్ అవతారంతో అలరించనున్నాడు.

## మొదలైన మెగా మల్టీస్టారర్.. అభిమానులకు పండగే



మెగా హీరోల్లో పవన్‌క ల్యాణ్‌కు, సాయి ధరమ్ తేజ్‌కు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఈ విషయాన్ని పలు సందర్భాల్లో వాళ్లిద్దరూ తెలిపారు. ఇక వీళ్లిద్దరి కాంబినేషన్‌లో ఓ రీమేక్ సినిమా సిద్ధమవుతోన్న విషయం తెలి సిందే. ఈ రీమేక్ ప్రకటించిన దగ్గరి నుంచి అభిమానులు అప్డేట్స్ కోసం ఎదరుచూ స్తున్నారు. ఎదురుచూపులకు బ్రేక్ వేస్తూ ఈ సినిమా షూ టింగ్ స్టార్ట్ చేస్తున్నామని ప్రకటించింది చిత్రబృం దం.తమిళంలో సూపర్ హిట్ అయిన 'వినోదాయ సిద్ధం' సినిమాను తెలుగులో రీమేక్ చేస్తున్నారు. నాకు కల నిజమైంది. ఆయనతో కలిసి పనిచేస్తూ ఎన్నో విషయాలు నేర్చుకుంటాను. ఆ జ్ఞాపకా లను ఎప్పటికీ గుర్తుంచుకు ంటాను'' అని ట్వీట్ చేశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోన్న ఈ రీమేక్‌లో పవన్ కల్యాణ్ మోడ్రన్ దేవుడిగా కనిపించనున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. ఇక వీటితో పాటు పవన్ మరో మూడు సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఓవైపు 'హరి హర వీర మల్లు'ను పూర్తి చేస్తూనే.. మరోవైపు దర్శకులు హరీష్ శంకర్, సుజీత్‌లతో చేయనున్న చిత్రాలపైనా దృష్టి సారించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.